



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE,GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 248, పేజీలు : 10+4 వెల : 6.50



త్వరలోనే డిజిటల్ కరెన్సీ : ఆర్‌బిఐ 2లో

తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు 5లో




### బెలారస్ పౌరహక్కుల నేత, రష్యా, ఉక్రెయిన్ సంస్థలకు

## నోబెల్ 'శాంతి'



**ఓస్లో :** ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతికి పౌరహక్కుల కోసం కృషి చేస్తోన్న ఓ వ్యక్తితోపాటు రెండు సంస్థలను ఎంపిక చేశారు. బెలారస్‌కు చెందిన మానవ హక్కుల న్యాయవాది అలెస్ బియాలియాత్స్కీతోపాటు రష్యా, ఉక్రెయిన్లకు చెందిన మానవ హక్కుల సంస్థలు 'మెమోరియల్', 'సెంటర్ ఫర్ సివిల్ లిబర్టీస్'ను సంయుక్తంగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నోబెల్ కమిటీ ప్రకటించింది. 'ఈ బహుమతికి ఎంపికైనవారు వారివారి దేశాల్లో పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అధికారపక్షాన్ని విమర్శించే హక్కుతోపాటు పౌరుల ప్రాథమిక హక్కుల కోసం ఏళ్లుగా పోరాడుతున్నారు. హక్కుల ఉల్లంఘనలు, అధి

≫2



### 'సుప్రీం' తదుపరి సిజె

## జస్టిస్ చంద్రచూడ్?

### నవంబర్ 8న లలిత్ పదవీ విరమణ

**న్యూఢిల్లీ:** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డివై చంద్రచూడ్ బాధ్యతలు చేపట్టే అవకాశమున్నది. ప్రస్తుతం సిజెఐగా ఉన్న జస్టిస్ యుయు లలిత్ నవంబర్ 8న పదవీ విరమణ చేయనున్నారు. సీనియార్టీ ప్రాతిపదికన తదుపరి సిజెఐని ప్రస్తుత సిజెఐ సిఫారసు చేయడం ఆనవాయితీగా వస్తోంది. సుప్రీం కోర్టులో జస్టిస్ లలిత్ తర్వాత సీనియార్టీ ఉన్న న్యాయ

≫2



శుక్రవారం కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కలుసుకున్న దృశ్యం

### కూసుకుంట్లకే మునుగోడు

## గులాబీ టిక్కెట్

### ప్రభాకర్‌రెడ్డికి బిఫారం అందజేసిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 7:** మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్‌ఎస్ అభ్యర్థిత్వంపై సందిగ్ధత వీడింది. టిఆర్‌ఎస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేరును టిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఖరారు చేశారు. ఉద్యమకారుడిగా పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతూ,క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డినే కోరుకుంటూ స్థానిక నాయకులు,కార్యకర్తలు,జిల్లా పార్టీ నాయకత్వం,నియోజకవర్గ

≫2

# గురి 2024 పైనే



●లక్ష్య సాధన దిశగా కదులుతున్నాం ●మహారాష్ట్ర, కర్ణాటకలో సానుకూల పవనాలు ●సాగు దండగకాదు, పండగలా మార్చిన కెసిఆర్ ●మోడీ జన్ కీ బాత్ వినరు, మన్ కి బాత్ చెప్తారు ●కిషన్ రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేస్తున్న ప్రధాని ●మీడియాతో మంత్రి కెటిఆర్ చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 7:** 2024 పార్లమెంట్ ఎన్నికలే తమ లక్ష్యమని టిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. ప్రగతి భవన్‌లో మంత్రి కెటిఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. మహారాష్ట్ర, కర్ణాటకలో తమకు సానుకూలఅవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కర్ణాటకలో కుమారస్వామితో కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు.శుక్రవారం ప్రగతి భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కెసిఆర్‌ను అవహేళన చేసిన వాళ్లంతా చీకట్లో కలిసిపోయారని, అధికారం,పదవుల కోసం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లట్లేదని తెలిపారు. మోడీ అండ్ కో వ్యూహాలన్నీ మాకు తెలుసునని, వ్యూహాలను ఎదుర్కొని వారి బాగోతాలు బయటపెడుతామన్నారు. బిజెపి విలువలు లేని రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. మోడీ అన్ని వ్యవస్థలను ఉపయోగించుకుంటారని, వేట కుక్కల్లాగా ఈడీ, ఐటీ, సిబిఐని ఉపయోగించుకుంటారని తెలిపారు. ఒక్క బిజెపి నేతపైనైనా ఐటీ,ఈడీ దాడులు జరిగాయా? అని ప్రశ్నించారు. తెలంగాణలో చేసిన పనిని దేశానికి చెబుతామన్నారు. ఏడాదిన్నరలో 28 రాష్ట్రాల్లో పోటీచేస్తామని చెప్పట్లేదని కెటిఆర్ స్పష్టంచేశారు. మాకు సమయం

≫7



### తెలంగాణలో కాంగ్రెస్ ఎంపీలు

## ఆ పార్టీని వీడొచ్చు...

బిజెపి సొంతంగా అధికారంలోకి రావటానికి 40 ఏళ్లు పట్టిందని,కేంద్రంలో అధికారంలోకి రావడానికి మాకుఇంతసమయం పట్టకపోవచ్చునని అధికారమే పరమావధి కాదని, ప్రజలకు ఏం కావాలో అదే మా అజెండా అని కెటిఆర్ చెప్పారు. కెసిఆర్ తెలంగాణకు ప్రత్యామ్నాయ పదమని, మా పార్టీలో కంటెంట్, కటౌట్ ఉందని, మాకు విజయం దక్కుతుందని చెప్పారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో కాకుండా కాంగ్రెస్ జోడో యాత్ర చేయాలని చెప్పారు. కాంగ్రెస్ అస్తిత్వ పోరాటాలు చేస్తోందని, రాహుల్ ఇక్కడఉన్నప్పుడే కాంగ్రెస్ ఒకరిద్దరు ఎంపీలు ఆపార్టీనివదిలే సూచనలు కనిపిస్తున్నాయని, తెలంగాణలో ఒకరిద్దరు ఎంపీలు కాంగ్రెస్‌ను వీడొచ్చని వింటున్నానని చెప్పారు.

## ఇంజినీరింగ్ కనీస ఫీజు రూ. 45,000

### గరిష్టంగా రూ. 1.60 లక్షలు

### ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన టిఎఎఫ్ఆర్‌సి

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2022-23 నుంచి 2024-25 బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ. 10,000 పెరగనుంది. గత బ్లాక్ పిరియడ్‌లో ఉన్న మినిమమ్ ఫీజు రూ. 35,000 కాస్త రూ. 45,000గా నిర్ణయించారు. అత్యధికంగా రూ. 1.60లక్షలుగా తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజురెగ్యులేటరీ కమిటీ(టిఎఎఫ్ఆర్‌సి) నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను టిఎఎఫ్ఆర్‌సి శుక్రవారం ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలిసింది. టిఎఎఫ్ఆర్‌సి పలు దఫాలుగా కాలేజీలతో ముఖాముఖిచర్చలు నిర్వహించి ఫీజులను నిర్ణయించింది. ఈ ఫీజులు

≫2

## పోలవరం బ్యాక్ వాటర్‌పై ఉమ్మడి సర్వే

### తెలంగాణ డిమాండ్‌కు అంగీకరించిన ఎపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ఓ కీలక నిర్ణయానికి వచ్చింది. ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి సర్వే నిర్వహణతో పాటుగా పొరుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ ప్రభావిత రాష్ట్రాల్లో నియంత్రణ చర్యలకు ఎపి సర్కారు అంగీకరించింది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ కీలక అంశాలకు అంగీకరిస్తూ ఎపి ప్రభుత్వం ప్రకటన చేసింది. కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలోజరిగిన సమావేశానికి పోలవరం ప్రాజెక్టు

≫2




SHOWROOMS: TELANGANA: NALGONDA: RENAULT Nalgonda Mob: +91 7428439437. KHAMMAM: RENAULT Khammam Mob: +91 8527234093, RENAULT Sathupally Mob: +91 8130499615. MAHABUBABAD: RENAULT Mahabubabad Mob: +91 9311341235. MIRYALGUDA: RENAULT Miryalguda Mob: +91 7428439406. SURYAPET: RENAULT Suryapet Mob: +91 8130311149.
SAATCHI & SAATCHI



శుక్రవారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్‌లో యుపి డిప్యూటీ సిఎం బ్రిజేష్ పాఠక్, సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీని ఘనంగా సన్మానించిన దృశ్యం

# వైశ్ సమాజం ఒకే బాటలో నడవాలి

## అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డా. గిరీష్ కుమార్ సంఘీ

### సమ్మేళన్ నిర్ణయాలను ప్రభుత్వం అమలు చేస్తుంది: యుపి ఉపముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్

**ప్రయాగ్‌రాజ్, అక్టోబరు 7,ప్రభాతవార్త:** వైశ్ సమాజం వివిధ ఉపకులాలుగా చెల్లాచెదురుగా ఉన్నందున తమ వర్గాన్ని ఒకే మార్గంలో నడిపించేందుకు అఖిలభారత వైశ్ మహా సమ్మేళన్ సంస్థ ఆవిర్భవించిందని సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో "అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్ " జాతీయ, రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైశ్ వర్గాన్ని ఏకం చేసేందుకు సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్ మాట్లాడుతూ వైశ్ సామాజిక వర్గానికి తమ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో వైశ్ వర్గానికి వ్యతిరేకంగా కొన్ని సంఘటనలు జరిగాయని, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశం, రాష్ట్రం పురోగతిలో వైశ్ సామాజికవర్గం పాత్ర కీలకమన్నారు. ఈసామాజిక వర్గం సామాజిక సేవల్లో అవిశ్రాంతంగా సేవలందిస్తుందని కొనియాడారు. డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీని తన సోదరుడిగా అభివర్ణించిన ఉపముఖ్యమంత్రి పాఠక్..తాను రాజ్యసభ సభ్యుడిగా ఉన్నప్పుడు గిరీష్‌కుమార్ సంఘీ మార్గ దర్శకత్వంలో నడుచుకున్నట్లు గుర్తుచేశారు. రెండురోజుల పాటు జరిగే ఈసమావేశంలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ, రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ హల్వాసియా నుంచి ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా రాష్ట్రంలో అమలు చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

ఈసభకు అధ్యక్షత వహించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ హల్వాసియా మాట్లాడుతూ వైశ్ సమాజం రాజకీయంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాలకంటే వైశ్ సమాజం ప్రభుత్వానికి ఎక్కువ పన్నులు చెల్లిస్తుందని అన్నారు. సమాజంలో వైశ్‌లకు రాజకీయ భాగస్వామ్యం గరిష్టంగా ఉండాలన్నారు.

అఖిలభారత వైశ్ సమ్మేళన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, హర్యానా మాజీ ఎమ్మెల్యే ఉమేష్ అగర్వాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రంగాల్లో ఉన్న వైశ్ సమాజాన్ని ఏకం చేయాలని ఉద్ఘాటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంజయ్‌గుప్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలేంద్ర అగ్రహారి మాట్లాడుతూ ఈనెల 9న ఉదయం 10గంటలకు ఎర్త్ గార్డెన్ సివిల్‌లైన్‌కు అత్యధిక సంఖ్యలో చేరుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు శ్రీరామ్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు లాలూ మిట్టల్, వికాస్ గుప్త, డివిజనల్ ఇంచార్జ్ రాజేష్‌కుమార్, కేసర్వాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గుప్త, అంకిత్ వైశ్, బిబిఎల్ జారి, నగర ప్రధాన కార్యదర్శి ప్రమీల్ కేసర్వాణి, అన్ను కేశర్వాణి, అమన్ కేశ్వర్‌వాణి, రామచంద్ర గుప్త, కౌన్సిలర్ కిరణ్ జైస్వాల్, ఆరతి గుప్త, ప్రమోద్ కేశర్వాణి గుప్త, వికాస్ గుప్త, సుదాన్ష్ జైస్వాల్ , అమిత్ గుప్త, రోష్ని అగర్వాల్, సోని గుప్త, రాహుల్ అగర్వాల్, ఇ.సంజయ్‌గుప్త, గోవింద్ అగ్ర హారి, వినయ్ అగ్రహారిలతో పాటు వందలాదిమంది హాజర య్యారు. ఈసందర్భంగా కార్యక్రమ సనమ్వయ కర్త విదుప్ అగ్ర హారి అతిధులకు పూలమాల వేసి జ్ఞాపికలను అందజేశారు.

# కనీస ఫీజు రూ. 45,000

≫ 2022-25 బ్లాక్ పిరియడ్‌కు కొనసాగనున్నాయి. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలకు మినిమమ్ ఫీజును రూ. 35,000 నుంచి రూ. 45,000 పెంచారు. అత్యధికంగా ఒక కాలేజీకి రూ. 1.60 లక్షలుగా నిర్ణయించారు. టిఎఎఫ్ఆర్‌సి నిర్ణయించిన బ్లాక్ పిరియడ్ ఫీజుల్లో 25 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు రూ. లక్షకుపైగా ఫీజు ఉంది. టీఏఎఫ్ఆర్‌సీ జులైలో నిర్ణయించిన ఫీజుల్లో చాలా కాలేజీలకు ఫీజులను తగ్గించగా.. కొన్ని కాలేజీల ఫీజులను యథతథంగా ఉంచారు. అయితే గత బ్లాక్ పిరియడ్ 2019-21 కంటే కొన్ని కాలేజీలకు ఫీజులు పెరగగా..సీబీఐటీకి గత బ్లాక్ పిరియడ్ కంటే ఫీజు తగ్గింది. దీంతో కాలేజీలు తమ అసంతృప్తిని వ్యక్తం చేశాయి. ఫలితంగా మూడోసారి కాలేజీ యాజమాన్యాలతో టిఎఎఫ్ఆర్‌సి ముఖాముఖి చర్చలు జరిపింది. గతంలో సీబీఐటీకి రూ. 1.34 లక్షలుగా ఉండగా.. ఈ బ్లాక్ పిరియడ్‌లో రూ. 1,12,000గా నిర్ణయించారు. సుమారు రూ. 22,000 తగ్గించారు. మూడోసారి చర్చల అనంతరం మరో రూ. 13,000 పెంచి మొత్తంగా రూ. 1,25,000గా సీబీఐటీ ఫీజును నిర్ణయించినట్లు తెలిసింది. 2022-25 బ్లాక్ పిరియడ్‌కు సంబంధించి మినిమమ్ ఫీజును రూ. 45,000గా ర్ణయించగా.. అత్యధికంగా ఎంజీఐటీకి రూ. 1.60 లక్షలుగా నిర్ణయించారు. గత బ్లాక్ పిరియడ్‌లో అత్యధికంగా రూ.1.34 లక్షలు ఫీజు ఉన్నది. కొత్తగా ఖరారు చేసిన ఫీజుల వివరాల ప్రతిపాదనలను టీఏఎఫ్ఆర్‌సీ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించినట్లు సమాచారం. టీఏఎఫ్ఆర్‌సీ సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన ఫీజులపై ఈ నెల 10 ఉత్తర్వులను వెలువరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బ్లాక్ పిరియడ్ 2022-25కు సంబంధించిన ఫీజులపై కాలేజీ యాజమాన్యాలతో ముఖాముఖి చర్చించిన టిఎఎఫ్ఆర్‌సి.. కాలేజీలు సమర్పించిన ఆదాయాలు, వ్యయాల ఆధారంగా కాలేజీలకు 2022-23 విద్యా సంవత్సరం నుంచి 2024-25 వరకు ఉండే బ్లాక్ పిరియడ్ కోసం ఫీజులను ప్రతిపాదించారు. వాటిలో 2019-21 బ్లాక్ పిరియడ్ కంటే కొన్ని కాలేజీలకు 15 శాతం నుంచి 40 శాతం వరకు పెంచారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన గ్లోబల్ అవార్డ్స్ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి పియూష్ గోయెల్ తదితరులు

# త్వరలోనే డిజిటల్ కరెన్సీ!

## మొదట పరిమితస్థాయిలో ప్రయోగాత్మకంగా : ఆర్‌బిఐ


**న్యూఢిల్లీ :** త్వరలోనే డిజిటల్ కరెన్సీని ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం ప్రకటించింది. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ(సిబిడిసి)ని మొదట పరిమిత వినియోగానికి తేనున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను విస్తరించేకొద్దీ.. సిబిడిసి ప్రయోజనాలు అర్థమవుతాయని పేర్కొంది. ఈ సందర్భంగా ఓ కాన్సెప్ట్ నోట్‌ను ఆర్‌బిఐ విడుదల చేసింది. సిబిడిసి వెన కున్న సాంకేతికత, జారీ విధానం, డిజైన్‌వంటి వివరాలను తెలియజేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టబద్ధమైన కరెన్సీకి డిజిటల్ కరెన్సీ అదనపుసౌకర్యంగా మాత్రమేచూడాలని ఆర్‌బిఐ తన కాన్సెప్ట్ నోట్‌లో పేర్కొన్నది. ప్రస్తుతం బ్యాంకులద్వారా సరఫరాఅవుతున్న నోట్లతో పోలిస్తే ఇది ఏమాత్రం భిన్నమైందిగా ఉండదని తెలిపింది.

# బ్యాక్ వాటర్‌పై ఉమ్మడి సర్వే

≫ అథారిటీ (పిపిఎ)తో పాటు ఎపి, తెలంగాణ, ఒడిశా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ఇంజనీరింగ్ దఅధికారులు హాజరయ్యారు. గోదావరి ప్రవాహానికి అనుకూలంగా స్పిల్‌వే డిజైన్‌తో పాటు 3 రాష్ట్రాలపై బ్యాక్ వాటర్ ప్రభావం, గోదావరి జల వివాదం ట్రిబ్యునల్ అవార్డు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో భాగంగా పోలవరం బ్యాక్ వాటర్‌పై తెలంగాణ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాజెక్టుపై సర్వే,బ్యాక్ వాటర్ ప్రభావంపై నివేదికలపై ఒడిశా అనుమానం వ్యక్తం చేసింది. ఏపీకి ప్రయోజనం కలిగేలా ఈ రెండు అంశాల్లో కేంద్రం నిర్ణయం తీసుకుందని, ఈ నిర్ణయం వల్ల పొరుగు రాష్ట్రాలకు కలిగే ఇబ్బందిని కేంద్రం పరిగణలోకి తీసుకోలేదని వాదించింది. గరిష్ట వరద కారణంగా వచ్చే బ్యాక్ వాటర్ వల్ల ముంపు సమస్య ఏర్పడుతుందని 3 రాష్ట్రాలు చేసిన వాదనలు వినిపించగా, కేంద్ర జల సంఘం వాటిని తిరిస్కరించింది 68లక్షల క్యూసెక్కుల గరిష్ట వరద వచ్చే అవకాశం ఉందని స్పిల్‌వే డిజైన్ల పైనా చత్తీస్‌గఢ్,ఒడిశా రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. కేంద్ర జలశక్తి శాఖ, ఏపీ సంయుక్తంగా నిర్వహించిన బ్యాక్ వాటర్ సర్వే ఏపీకి మాత్రమే అనుకూలంగా ఉందని ఒడిశా ఆరోపించింది. బ్యాక్‌వాటర్ అంచనాపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని, ఉమ్మడి సర్వే తమకు సమ్మతం కాదని ఒడిశా ఇంజనీర్లు పేర్కొన్నారు. తెలంగాణ కూడా బ్యాక్ వాటర్‌పై అధ్యయనం కోసం కొత్తగా సర్వే చేపట్టాలని కోరింది. పాత గణాంకాల ఆధారంగా మాత్రమే కేంద్ర జల సంఘం నివేదిక రూపొందించిందని తెలంగాణ ఇంజనీర్లు ఆక్షేపించారు. 2022లో వచ్చిన గోదావరి వరద కారణంగా 28వేల ఆవాసాలు మునిగిపోయినట్లు తెలంగాణ పేర్కొంది. వరద నీరు నిలిచిపోవడంతోనే తెలంగాణలోఉన్న 7మండలాలు,50వేల ఎకరాలు,150 గ్రామాలుకూడా ముంపునకు గురయ్యాయనిగుర్తు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర జలశక్తి శాఖ కూడా గుర్తించిందని పేర్కొంది.గోదావరి అనుబంధ నీటి వనరులపైనా ఉమ్మడి సర్వేకు సిద్ధమని తెలంగాణ తెలిపింది. దీంతో ఉమ్మడిసర్వే బ్యాక్‌వాటర్ ప్రభావితరాష్ట్రాల్లో నియంత్రణ చర్యలకు ఏపీఅంగీకరించింది. తెలంగాణ,ఒడిశా అభ్యంతరాలపై స్పందించిన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుపై ఉమ్మడి సర్వేకు సిద్ధమేనని తెలిపింది. అంతేకాకుండా బ్యాక్ వాటర్ కారణంగా పొరుగు రాష్ట్రాల్లో జరిగే నష్టాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టేందుకు కూడా సిద్ధమేనని తెలిపింది

# రాష్ట్రంలో తాజా కేసులు 76

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 7:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు 76 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,38,376పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతిచెందినట్లుగా నమోదు కాలేదు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 62.51 కోట్లు

మరణాలు-65.9 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1994

మరణాలు - 6

**తెలంగాణలో**

తాజా కేసులు- 76

మృతులు -0

# జస్టిస్ చంద్రచూడ్?

≫మూర్తి చంద్రచూడే. దాంతో, ఆయన పేరునే కేంద్ర ప్రభుత్వానికి జస్టిస్ లలిత్ సూచిస్తారని భావిస్తున్నారు. కొత్త సిజెఐ ఎంపిక కోసం కేంద్రం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్(ఎంఒపి) కింద కేంద్ర న్యాయశాఖ తదుపరి సిజెఐని ప్రతిపాదించాలంటూ జస్టిస్ లలిత్‌కు లేఖ రాసింది. ఇంతకు ముందు సిజెఐగా ఉన్న జస్టిస్ ఎన్‌వి రమణ కూడా సీనియార్టీ సంప్రదాయానికి అనుగుణంగా జస్టిస్ లలిత్ పేరును కేంద్రానికి సిఫారసు చేయడం గమనార్హం. పదవీలో ఉన్న సిజెఐ తాను రిటైర్ కాకముందే తదుపరి సిజెఐని సిఫారస్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. సీనియార్టీ ప్రకారం డివై చంద్రచూడ్ భారత 50వ సిజెఐ అయ్యే అవకాశాలున్నాయి.

# నోబెల్ 'శాంతి'

≫ కార దుర్వినియోగం, యుద్ధ నేరాల నమోదులో అద్భుత పనితీరు కనబర్చారు. శాంతి, ప్రజాస్వామ్యాలతో కూడిన పౌర సమాజ ప్రాధాన్యాన్ని వారు చాటుతున్నారు' అని నోబెల్ కమిటీ పేర్కొన్నది. బెలారస్‌కు చెందిన అలెస్ బియాలియాత్‌స్కీ 1980ల్లో తన దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ప్రారంభించినవారిలో ఒకరు. ప్రజాస్వామ్యం,శాంతియుత అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారు. 2021 జులై నుంచి జైల్లో ఉన్నారు. మానవ హక్కుల సంస్థ 'మెమోరియల్'..రష్యాలో రాజకీయ అణచివేత,మానవ హక్కుల ఉల్లంఘనలపై సమాచారాన్ని నమోదు చేస్తోంది. కీవ్‌లోని సివిల్ లిబర్టీస్ సెంటర్..ఉక్రెయిన్‌లో మానవ హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేస్తోంది.

ఉక్రెయిన్‌ను పూర్తిస్థాయి ప్రజాస్వామ్య దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. ఓవైపు ఈ రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుండగా, అవే దేశాల్లో మానవ హక్కులు, పౌర, ప్రజాస్వామిక హక్కుల కోసం పని చేస్తున్న సంస్థలను నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయడం గమనార్హం. గతేడాది ఈ పురస్కారం.. భావ వ్యక్తీకరణ, స్వేచ్ఛ కోసం కృషి చేసిన జర్నలిస్టులు మరియారెసా(ఫిలిప్పీన్స్), దిమిత్రీ మురాతోవ్(రష్యా)లకు దక్కింది. వరుసగా ప్రకటిస్తూ వస్తున్న నోబెల్ పురస్కారాల్లో చివరిది ఆర్థికశాస్త్రం. ఈ విభాగంలో నోబెల్ గ్రహీతల పేర్లు ఈ నెల 10న వెల్లడి కానున్నాయి. ఒక్కో విభాగంలో ఎంపికైన నోబెల్ విజేతలకు 10 లక్షల స్వీడిష్ క్రోనర్లు(దాదాపు 9 లక్షల డాలర్లు.. సుమారు 7 కోట్ల రూపాయలు) బహుమతిగా ఇవ్వనున్నారు. అయితే, ఓ విభాగంలో ఒకరికన్నా ఎక్కువమంది ఎంపికైనపుడు ఆ మొత్తాన్ని వారికి పంచి ఇస్తారన్నది గమనార్హం. ఎంపికైన విజేతలందరికీ ఈ ఏడాది డిసెంబర్ 10న బహుమతి మొత్తాలను అందజేస్తారు.

# గులాబీ టిక్కెట్

≫ప్రజల అభిప్రాయాలను, సర్వే రిపోర్టులను పరిశీలించిన తర్వాత సిఎం కెసిఆర్ ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను శుక్రవారం సాయంత్రం ప్రభాకర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డికి కెసిఆర్ బీ ఫామ్‌ను అందజేశారు. ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ ఫండ్ నుంచి రూ.40 లక్షల చెక్కును కెసిఆర్ అందజేశారు. మునుగోడు అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చినందుకు కెసిఆర్‌కు ప్రభాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, గువ్వల బాలరాజు,ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇదిలా ఉండగా, మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ విజయానికి అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపునిచ్చారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయానికి కృషి చేయాలని టిక్కెట్ ఆశించిన టిఆర్ఎస్ మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌కు కెసిఆర్ సూచించారు. భవిష్యత్‌లో జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో నేతలందరికీ అవకాశాలు ఉంటగాయని సిఎం హామీ ఇచ్చారు. సిఎం వారికి సర్దిచెప్పారు.. సిఎం కెసిఆర్ సూచన మేరకు కూసుకుంట్ల గెలుపుకోసం కృషి చేస్తానని నర్సయ్యగౌడ్,ప్రబాకర్ తెలిపారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 2003 నుంచి టిఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. తెలంగాణలో జరిగిన పలు ఉప ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2018 జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. అప్పటి నుంచి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు. కాగా, టిఆర్ఎస్ అభ్యర్థిత్వంపై స్పష్టత రావడంతో ప్రచారంలో జోరును పెంచేందుకు గులాబీ దళం సిద్ధమైంది. గత ఎదురు దెబ్బలను విశ్లేషించుకుని ప్రత్యర్థులకు ఎక్కడా అవకాశం ఇవ్వకుండా వ్యూహాలు పన్నుతోంది.

**మునుగోడులో ఎగిరేది గులాబీ జెండానే: ప్రభాక్‌రెడ్డి**

మునుగోడులో గెలిచేది గులాబీ జెండానేని... బిజెపి డిపాజిట్ కోల్పోయి మూడో స్థానంలో నిలుస్తుందని టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తనపై నమ్మకంతో మరోసారి టికెట్ ఇచ్చినందుకు కెసిఆర్‌కు రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. కోమిటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనను నమ్మిన మునుగోడు ప్రజలన అమ్ముకొని బిజెపిలో చేరారని ఆయన ధ్వజమెత్తారు.

తన ఎమ్మెల్యే సీటును రాజగోపాల్‌రెడ్డి రూ. 22వేల కోట్ల కాంట్రాక్టు కోసం అమ్ముకున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నందున మునుగోడును ప్రభుత్వం పట్టించుకోలేదని అభివృద్ధి కోసమే రాజీనామా చేశానని రాజగోపాల్‌రెడ్డి చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. మరి ఇప్పుడు కూడా పోటీ చేస్తున్నది ప్రతిపక్ష పార్టీ తరఫునే కదా అని ప్రశ్నించారు.

## వారం - వర్జ్యం

8-10-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త
చతుర్దశి రా.12-57; పూర్వాభాద్ర సా.05-25
వర్జ్యం రా.2-46 ల 04-19
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి, సమన్వయం పాటించండి.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కర్కాటకం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. చర్చలు వాయిదా.

**సింహం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. వాహన ప్రాప్తి.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి.

**తుల:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. విలువైన ఆభరణాలు కొనుగోలు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**ధనుస్సు:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మకరం:** గృహ రుణాలు తీరుస్తారు. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** ఎదురు చూస్తున్న శుభ వర్తమానం అందుకుంటారు.వాహన యోగం.

**మీనం:** ప్రారంభించిన పనులు పూర్తి. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:07/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 764934
2nd Prize Rs.7000/- 74779
3rd Prize Rs.3500/-
05845 11147 32232 36759 50316
65918 76316 76387 86013 94451
4th Prize Rs.200/-
0703 0937 2301 2598 2979 3584 5493
5881 6608 6862
5th Prize Rs.100/-
0818 2268 4522 4809 5984 6018 6545
7640 7686 8728
6th Prize Rs.50/-
0149 1221 2345 4221 5741 7440 9187
0311 1319 2488 4392 5991 7544 9199
0327 1548 2615 4510 6208 7716 9417
0415 1692 2663 4597 6283 7882 9487
0507 1741 2723 4631 6349 7999 9569
0713 1781 3003 4769 6425 8116 9578
0715 1801 3356 4783 6502 8200 9648
0747 1818 3419 4791 6621 8360 9789
0753 1925 3445 4860 6661 8487 9806
0756 1949 3581 5146 6740 8605 9984
0786 1963 3583 5306 6753 8878
0809 2006 3586 5389 6990 8912
0901 2116 3922 5519 7066 9002
0931 2118 4134 5677 7128 9039
1170 2162 4151 5708 7160 9068

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 638821
2nd Prize Rs.7000/- 62574
3rd Prize Rs.3500/-
04619 10319 12106 16718 24884
37995 42683 55406 65416 71239
4th Prize Rs.200/-
0000 0549 1468 2414 2576 6273 6950
7159 8442 9678
5th Prize Rs.100/-
1159 2609 2645 3282 3457 4216 4737
5637 7038 8721
6th Prize Rs.50/-
0031 1683 3919 5420 6861 8366 9323
0046 1719 4039 5495 6886 8472 9374
0282 1886 4078 5548 7014 8498 9415
0322 1981 4095 5588 7112 8586 9488
0368 2325 4173 5777 7166 8632 9621
0409 2627 4465 5817 7178 8704 9719
0554 2633 4583 5848 7240 8720 9780
0557 3021 4612 5884 7338 8778 9848
0669 3201 4622 5939 7369 8814 9856
0821 3230 4629 5949 7386 8937 9968
0829 3344 4724 6046 7704 8956
0976 3554 4762 6555 7871 8988
1318 3714 4766 6626 8191 9073
1444 3737 5005 6787 8324 9128
1470 3886 5174 6834 8325 9140

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:07/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 974173
2nd Prize Rs.7000/- 24485
3rd Prize Rs.3500/-
12614 15839 20436 21878 32964
41206 47211 48610 66713 68197
4th Prize Rs.200/-
2527 3394 3575 4319 4701 7246 7557
8344 9063 9608
5th Prize Rs.100/-
0679 0805 0840 2872 2956 5867 5987
7499 8180 9613
6th Prize Rs.50/-
0018 1450 2579 3877 5241 6943 8807
0119 1494 2599 4125 5253 7088 8812
0212 1517 2656 4156 5257 7224 8910
0218 1670 2748 4163 5360 7303 8943
0246 1685 2817 4176 5625 7356 9226
0303 1702 2832 4295 5686 7476 9406
0468 1785 2984 4405 5691 7561 9492
0496 1810 2985 4437 5760 7584 9531
0506 1976 3069 4537 6128 7661 9627
0581 1995 3308 4670 6221 7944 9868
0628 2068 3485 4746 6414 7980
0697 2075 3548 4805 6499 8067
0758 2113 3714 4825 6644 8134
1127 2177 3775 5157 6661 8298
1307 2431 3826 5226 6782 8445

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 189247
2nd Prize Rs.7000/- 78869
3rd Prize Rs.3500/-
05493 08595 20525 27976 43760
44006 45007 69778 87990 97550
4th Prize Rs.200/-
0083 0986 1170 3086 4863 6059 6356
7685 8850 9542
5th Prize Rs.100/-
1332 2230 3232 6046 6193 6737 7063
7390 8338 9061
6th Prize Rs.50/-
0103 1620 2752 4037 5756 7489 8874
0175 1622 2765 4323 6058 7522 8975
0412 1679 2787 4349 6078 7622 9361
0509 1697 3036 4376 6155 7887 9402
0569 2163 3044 4481 6211 7890 9675
0745 2213 3194 4690 6395 7933 9679
0779 2265 3277 4736 6767 8039 9744
0805 2323 3328 4751 6859 8072 9784
0934 2347 3330 4862 6906 8359 9807
1125 2380 3416 5076 6955 8377 9908
1157 2428 3531 5105 6958 8623
1386 2466 3646 5170 7035 8657
1435 2572 3681 5520 7279 8716
1571 2668 3887 5627 7309 8830
1590 2672 4022 5641 7386 8860

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:07/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 895796
2nd Prize Rs.7000/- 26508
3rd Prize Rs.3500/-
13381 21423 23168 25237 29671
35732 59897 68118 74426 76593
4th Prize Rs.200/-
0523 2002 2332 2853 6009 7836 8323
9285 9458 9834
5th Prize Rs.100/-
1083 2321 3384 4497 4711 5228 7665
8158 9188 9608
6th Prize Rs.50/-
0110 2421 3531 4807 6299 8082 9376
0127 2432 3561 4843 6302 8109 9539
0406 2538 3572 4892 6382 8177 9569
0427 2610 3677 5002 6446 8212 9575
0651 2634 3717 5193 6525 8529 9621
0672 2672 3793 5419 6636 8653 9691
0748 2677 3905 5446 6745 8765 9735
0818 2710 3927 5579 6800 8906 9747
0977 2815 4183 5763 6825 9083 9968
1737 2888 4248 5816 6863 9142 9992
1969 2994 4292 5907 6888 9166
2179 3024 4354 6088 7538 9221
2203 3166 4449 6169 7616 9237
2265 3212 4560 6185 7891 9242
2322 3294 4595 6229 8008 9286

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 485359
2nd Prize Rs.7000/- 46511
3rd Prize Rs.3500/-
01980 05093 12783 18866 58095
58645 67980 81152 85886 89837
4th Prize Rs.200/-
0333 2245 2323 4398 5215 5237 6673
8164 9057 9571
5th Prize Rs.100/-
0310 0452 2006 2753 2886 3692 5388
5934 9502 9999
6th Prize Rs.50/-
0278 1798 3123 4437 5513 7045 8905
0325 1843 3264 4440 5636 7532 9069
0427 1866 3332 4458 5818 7579 9112
0587 2053 3531 4549 5882 7592 9166
0640 2129 3587 4609 5939 7618 9174
0715 2265 3776 4662 6263 7761 9274
0845 2306 3965 4778 6578 7806 9304
1082 2429 3970 4781 6601 8106 9353
1199 2464 4159 4941 6610 8189 9655
1332 2719 4160 5099 6668 8360 9925
1350 2776 4215 5143 6669 8376
1434 2804 4239 5161 6681 8421
1641 2824 4327 5292 6870 8634
1723 2882 4390 5317 6922 8815
1788 2883 4416 5405 6946 8871

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:07/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 623948
2nd Prize Rs.7000/- 90053
3rd Prize Rs.3500/-
04351 06615 15886 29337 44551
47176 53552 87855 90983 97316
4th Prize Rs.200/-
1276 2187 2857 3223 4727 6579 8432
9114 9314 9518
5th Prize Rs.100/-
0329 1448 1983 4002 4591 4677 6305
6318 7971 9813
6th Prize Rs.50/-
0095 1545 3408 4868 6479 8022 9362
0377 1824 3491 4917 6533 8067 9456
0489 1840 3799 4959 6690 8131 9510
0579 1845 3846 5005 7066 8216 9539
0668 1972 3872 5026 7089 8459 9541
0799 2007 4113 5049 7102 8501 9568
0907 2043 4265 5213 7320 8517 9572
1107 2072 4298 5390 7451 8612 9577
1336 2192 4397 5394 7456 8719 9724
1423 2456 4415 5485 7515 8783 9973
1426 2552 4474 5839 7545 8845
1438 2696 4485 5945 7550 8952
1512 2736 4765 5966 7632 8981
1541 3115 4768 6152 7717 8997
1543 3269 4808 6333 7972 9108

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 845723
2nd Prize Rs.7000/- 14470
3rd Prize Rs.3500/-
24257 27987 31951 42693 51129
53443 54116 92337 98458 99423
4th Prize Rs.200/-
0496 1235 3030 3348 3515 4698 6219
6878 7653 9178
5th Prize Rs.100/-
2323 2414 2558 3509 3569 4899 6323
7175 7247 8483
6th Prize Rs.50/-
0029 1586 3116 4300 5781 7934 8904
0114 1643 3162 4527 5858 7954 8938
0350 1775 3274 5086 5979 8144 9035
0374 1857 3311 5169 6089 8299 9047
0379 1867 3478 5246 6144 8309 9193
0474 1883 3510 5252 6321 8438 9301
0480 2143 3708 5381 6634 8447 9387
0582 2213 3722 5397 7176 8474 9655
0691 2365 3739 5450 7269 8557 9787
0772 2384 3748 5477 7331 8586 9799
1116 2527 3824 5599 7433 8593
1193 2795 3979 5613 7554 8615
1197 2884 3988 5650 7601 8633
1373 2885 4090 5739 7677 8658
1422 2948 4285 5750 7787 8858

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:07/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 469151
2nd Prize Rs.7000/- 67258
3rd Prize Rs.3500/-
12978 21785 26995 36826 42063
46832 76154 77409 80270 81156
4th Prize Rs.200/-
0253 1887 1925 4222 5347 6883 7114
7559 8062 8638
5th Prize Rs.100/-
0025 0384 0391 2613 3249 5550 5793
7200 8161 9671
6th Prize Rs.50/-
0002 1417 4241 5696 6786 8412 9327
0011 1449 4261 5719 7137 8514 9435
0258 2126 4283 5735 7325 8555 9439
0314 2266 4408 5795 7481 8560 9446
0440 2427 4645 5814 7500 8597 9574
0446 3012 4808 5926 7574 8734 9709
0638 3340 5111 5995 7650 8764 9778
0657 3389 5124 6225 7895 8803 9840
0744 3445 5184 6254 7929 8837 9868
0761 3514 5205 6294 7987 8877 9891
1047 3530 5307 6393 8006 8918
1161 3744 5351 6439 8069 8967
1205 3836 5402 6453 8121 8982
1343 3972 5585 6523 8278 9132
1407 4112 5618 6666 8287 9145

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 336438
2nd Prize Rs.7000/- 52922
3rd Prize Rs.3500/-
07450 14124 32870 34573 52723
59837 64086 68591 80451 84521
4th Prize Rs.200/-
0326 1344 1893 2091 3257 4433 8175
8677 8889 9533
5th Prize Rs.100/-
0290 3239 3309 3507 5477 5575 6929
7136 7322 8515
6th Prize Rs.50/-
0072 1654 2467 3505 5281 6761 8422
0086 1682 2524 3570 5291 6780 8493
0150 1703 2601 3677 5700 6970 8605
0202 1722 2627 3685 5824 7289 8669
0207 1749 2817 3769 6126 7347 8670
0394 1793 2826 3841 6197 7669 9013
0620 1988 2874 3979 6221 7697 9150
0907 2031 2941 4037 6333 7745 9154
0935 2068 3011 4271 6461 7747 9419
0952 2088 3025 4411 6490 7940 9995
1230 2194 3135 4738 6596 7967
1412 2199 3200 4815 6613 8159
1453 2263 3244 4995 6640 8226
1539 2439 3355 5050 6648 8372
1614 2455 3475 5263 6697 8389

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:07/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 728961
2nd Prize Rs.7000/- 74886
3rd Prize Rs.3500/-
17806 28252 39447 41711 52238
52990 63874 74506 85568 96830
4th Prize Rs.200/-
0843 1757 2127 3333 3422 5177 5566
5641 9019 9972
5th Prize Rs.100/-
1474 2160 2198 2898 3104 3533 3735
4545 8268 8955
6th Prize Rs.50/-
0062 1337 2408 4151 5758 7400 8762
0087 1360 2434 4324 5842 7658 8890
0119 1366 2649 4381 5916 7672 8939
0280 1435 3163 4562 5921 7873 8943
0285 1654 3277 4805 5965 7956 8991
0413 1670 3308 4929 6072 7981 9050
0611 1754 3362 5080 6146 8002 9326
0618 1940 3392 5171 6346 8038 9361
0818 1991 3421 5256 6357 8088 9558
0836 2178 3670 5485 6397 8139 9947
0967 2231 3695 5494 6873 8201
1023 2236 3765 5551 6912 8248
1108 2246 3991 5631 6939 8399
1139 2258 4007 5735 6942 8413
1207 2398 4029 5747 6955 8599

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 262660
2nd Prize Rs.7000/- 49168
3rd Prize Rs.3500/-
16213 16970 27126 38263 49642
51781 62501 73768 84631 95570
4th Prize Rs.200/-
1168 1307 1850 1860 2049 5371 5378
5727 9046 9553
5th Prize Rs.100/-
0832 1225 1554 2098 2761 3147 6439
8309 8457 9480
6th Prize Rs.50/-
0031 1756 4010 5005 6654 7608 9436
0044 1835 4051 5077 6655 7732 9479
0063 1896 4068 5160 6669 7755 9498
0065 2079 4072 5183 6705 7853 9526
0079 2229 4093 5288 6750 8028 9544
0312 2399 4099 5292 6827 8182 9729
0453 2609 4107 5463 6903 8226 9776
0494 2759 4222 5621 6987 8517 9794
0902 3121 4232 5892 6999 8707 9935
0967 3530 4371 5943 7004 8788 9943
0988 3557 4490 6101 7141 8799
1083 3816 4494 6259 7408 8851
1265 3841 4527 6494 7410 8874
1300 3878 4818 6576 7529 9253
1653 3918 4849 6637 7549 9315

# ఓటుకు 40వేలు..

## సిద్ధమైన అధికార టీఆర్ఎస్ పార్టీ

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**హన్మకొండ, ప్రభాతవార్త:** బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో ఓటుకు రూ.40వేలు పంచేందుకు టీఆర్ఎస్ సిద్ధమైందని ఆరోపించారు. అధికార బలంతో కేసీఆర్ పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. హన్మకొండలోని అభిరామ్ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన ఏబీవీపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల నర్సయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. గుజ్జల నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చేందుకు టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బిజేపీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాగి తందనాలు ఆడటానికే రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు మునుగోడులో మకాం వేస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# యాదాద్రి పవర్ అభ్యంతరాలపై నివేదిక

## జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణ పనుల విషయంలో నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ అభ్యంతరాలు, వాటిపై రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న చర్యలను గూర్చి నివేదికను ఇవ్వాలని ట్రాన్స్‌కో అధికారులు నిర్ణయించారు. లేవనెత్తిన అంశాల వారీగా రూపొందించిన నివేదికను నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్, కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని నిర్ణయించినట్లు తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్ సిఎండి డి ప్రభాకర్‌రావు వెల్లడించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం పనులను నిలిపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ గత నెలాఖరున ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై శుక్రవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధలో జెన్‌కో డైరెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ సరిహద్దు, యాష్ పాండ్ డిజైన్, రేడియో కార్యాచరణ ప్రభావానికి సంబంధించి గ్రీన్ ట్రైబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వుల్లో లేవనెత్తిన అన్ని అంశాలనూ ఇప్పటికే పాటించబడినట్లు చెప్పారు. కర్నాటక రాష్ట్రంలోని ఎర్మారస్ థర్మల్ పవర్ స్టేషన్ (ఎగానుర్) నిర్మాణ నేపథ్యంలో పర్యావరణ అనుమతుల కోసం దరఖాస్తు చేసే సమయంలో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 2016 సెప్టెంబర్ 14 ఇచ్చిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సంబంధిత థర్మల్ పవర్ ప్రాజెక్టుకు 10 కిలోమీటర్ల పరిధిలో పరిసర వాయు నాణ్యత (ఎఎక్యూ) మోడలింగ్ నిర్వహించబడిందని గుర్తు చేశారు. అయితే ఈ నోటిఫికేషన్‌లో నిర్దేశించిన విధంగా తెలంగాణ జనెన్‌కో ప్రాజెక్టు యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు యొక్క 25 కిలోమీటర్ల పరిధి వరకూ వాయు నాణ్యత మోడలింగ్ మరియు, వాటన్నింటి ప్రభావ అంచనాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఆదేశాలను పాటించడం ద్వారా సవరించిన షెడ్యూల్ ప్రకారం యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం పనులు చేసేందుకు అవసరమైన ప్రయత్నాలు చేయబడతాయని వెల్లడించారు.



# ఈశాన్యంలోనూ సాధారణం మించి వర్షాలు

## నైరుతిలో 195 జిల్లాల్లో అనావృష్టి

## మిగిలినచోట్ల 6.49 శాతం అధిక వర్షపాతం

## ఒక్క సెప్టెంబర్ నెలలోనే అధికంగా నమోదు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ప్రస్తుత ఈశాన్య రుతుపవనాల సీజనులో ఈ నెలలో సైతం సాధారణం కంటే మించిన వర్షపాం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ తదుపరి ప్రారంభమైన ఈశాన్య రుతుపవనాల సమయంలో ఈ నెలలో కూడా వర్షాలు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ నెలలో దేశం మొత్తం మీద సగటు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా 115 శాతం నమోదయ్యే వీలుందని అంచనా వేసింది. ప్రధానంగా కోస్తా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక రాష్ట్రాల్లో అక్టోబరు, డిసెంబరు నెలల మధ్య దీర్ఘకాలిక కాలంతో పోలిస్తే సాధారణం కంటే 112 శాతం ఎక్కువగా వర్షపాతం రికార్డయ్యే అవకాశాలు ఉన్నాయి. వాయువ్య, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సాధారణం కంటే తక్కువ వర్షపాతం చోటు చేసుకోనుందని భారత వాతావరణ శాఖ లెక్క కట్టింది. కాగా నైరుతి రుతుపవనాల సమయం జూన్ 1 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకూ దేశ వ్యాప్తంగా సగటున సాధారణ వర్షపాతం కంటే 6.49 శాతం మేర అధికంగా నమోదైంది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో దేశ వ్యాప్తంగా సాధారణ వర్షపాతం 868.6 మిల్లీ మీటర్లు కాగా, 6.49 శాతం అధికంగా 925 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సెప్టెంబర్ చివరి వారంలో కురిసిన భారీ వర్షాల తదుపరి 195 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదై, ఆయా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. దేశంలోని 188 జిల్లాల్లో సాధారణం కంటే 20 నుండి 59 శాతం మేర లోటు వర్షపాతం ఏర్పడింది. మరో ఏడు జిల్లాల్లో భారీగా 60 నుండి 99 శాతం లోటు వర్షపాతం రికార్డు కావడంతో ఆయా ప్రాంతాలు తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం, హర్యానా, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. జార్ఖండ్‌లోని 24 జిల్లాల్లో 16, బీహార్‌లోని 38 జిల్లాల్లో 33, ఉత్తరప్రదేశ్‌లోని 75 జిల్లాల్లో 49, పంజాబ్‌లోని 22 జిల్లాల్లో 7 జిల్లాల్లో తక్కువ వర్షపాతం ఏర్పడింది. జార్ఖండ్, బీహార్ మినహా ఇతర రాష్ట్రాల్లో సెప్టెంబర్ నెల చివరి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా గణాంకాలు గణనీయంగా మారాయి. కరువుతో అల్లాడుతున్న కొన్ని జిల్లాల్లో వారం రోజుల వ్యవధిలో భారీ వర్షాలు కురిసి సాధారణ స్థాయికి వర్షపాతం చేరుకున్నాయి. సెప్టెంబర్ 21వ తేదీ నుండి 28వ తేదీ వరకూ ఉత్తరప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం కంటే 193 శాతానికి పైగా నమోదైంది. హర్యానాలో సెప్టెంబర్ చివరి వారంలో సాధారణం కంటే తొమ్మిది శాతం ఎక్కువ వర్షపాతం, అంతకు ముందు 21వ తేదీ వరకూ సాధారణం కంటే 18 శాతం తక్కువ వర్షపాతం నెలకొంది. ఈ నేపథ్యంలో వాయువ్య భారతదేశంలో సాధారణం 587.6 మిల్లీ మీటర్లు కాగా దీనికంటే ఒక్క శాతం ఎక్కువగా 594.3 మిల్లీ మీటర్ల చొప్పున వర్షపాతం రికార్డయింది. కానీ తూర్పు, ఈశాన్య భాతరదేశంలో 18 శాతం తక్కువ వర్షపాతం చోటు చేసుకుంది. ఇది సాధారణంగా 1,367.3 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదవుతుండగా, ఈ ఏడాది ఈ ప్రాంతంలో 1,124.8 మిల్లీ మీటర్లు చోటు చేసుకుంది. మరోవైపు మధ్య భారతంలో 19 శాతం అధిక వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 978 మిల్లీ మీటర్లు కాగా ఈ నైరుతి రుతుపవనాల సీజన్‌లో 1,161,1 మిల్లీ మీటర్లు నమోదు అయింది.

# ఇడి విచారణకు హాజరైన జెసి ప్రభాకర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** టిడిపి మాజీ ఎంఎల్ఎ తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ కూడా అయిన జెసి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని ఈడీ కా ర్యాలయానికి విచారణ కోసం హాజరయ్యారు. 2020 ఫిబ్రవరిలో అశోక్ లైలాండ్ కంపెనీకి చెందిన స్క్రాప్‌కు వచ్చిన దాదాపు 150 బిఎస్ 3 రకం మోడల్ లారీలను ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డిలు కలిసి కొనుగోలు చేశారు. అనంతరం ఈ వాహనాలను బిఎస్ 4 రకం మాడల్‌గా మార్చి రిజిస్ట్రేషన్ చేసినట్లుగా జెసి ట్రావెల్స్‌పై పలు కేసులు నమోదయ్యాయి. ఈ వాహనాలన్నీ నాగాలాండ్ రాష్ట్రానికి చెందినవిగా ఈడీ అధికారులు చెబుతున్నారు. ఆ రాష్ట్రంలో తక్కువ ధరకు కొనుగోలు చేయడం లే దా తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించినట్లుగా ఈడీ అధికారుల వాదన. ఈ క్రమంలోనే జెసి ట్రావెల్స్‌పైనా ఈడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులకు సంబంధించిన విచారణ నిమిత్తం ప్రభాకర్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు అస్మిత్ రెడ్డి కూడా విచారణకు హాజరయ్యారు. నాలుగు గంటలకు పైగా జెసి ప్రభాకర్ రెడ్డి, అస్మిత్ రెడ్డిలను ఈడీ అధికారులు విచారించినట్లు గా సమాచారం. విచారణ తరువాత వీరు వెళ్లిపోయారు. కాగా ఈ సంద ర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తనపై తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. దీనిపై తాను న్యాయపరంగా తేల్చుకుంటానని తెలిపారు.

# మునుగోడులో సర్కార్ గొర్రెలకు చెక్

## లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన నిధులు ఫ్రీజ్

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికల వేళ సర్కార్ గొర్రెలకు చెక్ పడింది. గొర్రెల పంపిణీ రెండో విడతలో భాగంగా గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ కింద మార్పులు చేసిన పశు సంవర్ధక శాఖ అధికారులు, నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుకు కింద ఎంపిక చేశారు. ఇందులో భాగంగా గొర్రెల పథకానికి సంబంధించిన లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో నిధులు సైతం జమ చేశారు. ఈ విధంగా మునుగోడు నియోజకవర్గంలోని సుమారు 5,800 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 1.58 లక్షల రూపాయల చొప్పున మొత్తం 93.78 కోట్ల రూపాయల మేర ఎన్నికల కోడ్ రాక ముందే నగదు బదిలీ ప్రక్రియ పూర్తయింది. అయితే ఇంతలోనే ఎమైందో ఏమో పశు సంవర్ధక శాఖ అధికారులు, గొర్రెల కొనుగోలుకు సంబంధిత లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన నిధులను ఫ్రీజ్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం మునుగోడు ఉప ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో గొర్రెల కొనుగోలు నిమిత్తం లబ్దిదారులకు నగదు బదిలీ చేయడంపై ఎన్నికల కమిషన్ నుండి స్పష్టత వచ్చిన తరువాతే బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన నిధులను తీసుకునే వెసులు బాటు కల్పించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

# ఏడుకొండలు కిటకిట

## పెరటాసి నెలతో లక్షకుపైగా భక్తులు

**తిరుమల, అక్టోబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం...మూడవశనివారం కావడంతో ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం 1.30లక్షలమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకున్నారు. గురువారం నుంచి పెరిగిన అనూహ్య భక్తుల రద్దీతో శుక్రవారం ఉదయం నుంచి కొండ కిటకిటలాడుతోంది. దసరా సెలవులు....ఆపై వారాంతం,పెరటాసిమాసం, రెండవశని,ఆదివారాలు కలసి రావడంతో ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు సుమారు ఐదుకిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 30గంటలు సమయం కేటాయించగా సాయంత్రానికి మరింతగా భక్తులు పెరగడంతో 48గంటలు సర్వదర్శనానికి కేటాయిస్తున్నారు. వెలుపల తిరుమలకు దూరంగా క్యూలైన్లలో భక్తులు చలికి వణుకుతూ కనీసం కాఫీ, అన్నప్రసాదాలు, మంచినీరుకోసం అవస్థలు పడుతున్నారు. పెరటాసి మాసం ఆపై దసరా సెలవులు తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు 60వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# చిట్టీ డబ్బులు ఎగ్గొట్టారని కుటుంబాన్ని చెట్టుకు కట్టేశారు!

## ఇల్లందు రూరల్ మండలం సంజయ్‌నగర్‌లో ఘటన

**ఇల్లందురూరల్, ప్రభాతవార్త:** చిట్టీలు నిర్వహించి అ డబ్బుల ఇవ్వకుండా ఎగ్గొట్ట దంతోపాటు, సొంత అవసరాల కోసం డబ్బులు వడ్డీకీ తీసుకొని ఇవ్వకుండా ఊరు వదలి పారిపోయి తిరిగి వచ్చిన శంకరయ్య కుటుంబాన్ని స్థానిక బస్తీ వాసులు శుక్రవారం చెట్టుకు కట్టేవేసిన ఘటన మండలం లోని సంజయ్ నగర్‌లో జరిగింది. స్థానికులు, బాధి తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గత కొన్నేళ్లుగా ఇదే ప్రాంతంలో శంకరయ్య అనే వ్యక్తి వారి కుటుంబసభ్యులు చిట్టీలు నిర్వహించేవారు. మొదట్లో నమ్మకంగా అందరికీ చిట్టి డబ్బులు ఇచ్చి వారిని నమ్మెలా చేసుకోని నెమ్మెదిగా మోసం చేయటం మొదలు పెట్టారన్నారు. దాదాపుగా 30 నుంచి 40 మంది బాధితులకు చెందిన దాదాపు రూ 2 నుంచి రూ.3 కోట్లు ఎగ్గొట్టి ఊరు వదలి వెళ్లి పోయారు. చాలారోజుల తరువాత వారు తిరిగి రావటంతో ఆగ్రహించిన బాధితులు వారిని నిలదీయతటంతో వారు సైతం వారితో వాగ్వావాదాని దిగారు. దీంతో బాధితులందరూ కలిసి వారిని చెట్టుకు కట్టేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకోని శంకరయ్య చేసిన తప్పుకు భార్యను, వారి కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టవద్దంటూ బాధితులకు సర్ధి చెప్పి ఏదైన ఉంటే న్యాయపరం సాధించుకోవాలన్నారు.



చిట్టీ నిర్వావాకులను చెట్టుకు కట్టేసిన దృశ్యం

# రాహుల్‌ది రాజకీయ యాత్ర కాదు..

# దేశాన్ని ఏకం చేసే పాదయాత్ర

## సీనియర్ నేతలు రమణి, ఈరపర్తి రవి

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసేది రాజకీయ యాత్ర కాదని, ప్రజల కోసం దేశాన్ని ఒక్కటిగా చేసేందుకు చేస్తున్న జోడోయాత్ర అని పబ్లిసిటీ ఇంచార్జ్ రమణి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతలు అనిల్ ఈరపత్రి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మన్నే సతీష్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ దేశంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. కులాలు, మతాలు అనేక తారతమ్యాలతో మనుషులు అనైక్యత పెరిగిపోతుందన్నారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఒక్కతాటిపై తెచ్చి సమైక్యంగా ఉంచేందుకు మొట్టమొదటి సారిగా ఒక భారీ పాదయాత్ర చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ చేసేది రాజకీయ యాత్ర కాదు. ప్రజల కోసం, దేశాన్ని ఒక్కటిగా చేసేందుకు చేస్తున్న జోడోయాత్ర అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య అనేక రకాల చిచ్చుపెడుతుందన్నారు. దేశ సంపదను తన అనుచర వ్యాపార వేత్తలకు దోచిపెడుతుందన్నారు. ప్రజా ఆస్తులను వ్యాపారస్తుల పాలు చేస్తుంది. దేశంలో ప్రజలకు నిరాశ నిస్పృహలు ఉన్నాయన్నారు. బిజెపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను పక్కదారి పట్టిస్తూ లబ్ది పొందే ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో అడ్డగోలుగా నిత్యావసర ధరలు,పెట్రోలు, డీజిల్ గ్యాస్ ధరలు పెరిగిపోయాయి. రికార్డు స్థాయిలో ధరలు పెరిగాయి. తీవ్రమైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పేదరికం, ఆకలి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రజలకు రక్షణ లేదు, నిమ్న వర్గాలు,మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయన్నారు. బిజెపి అనుకూల వర్గాల ఆస్తులు అడ్డగోలుగా పెరిగిపోతున్నాయి. ప్రజల ఆస్తులు తరిగిపోతున్నాయని, ప్రశ్నించే వారిపైనే దాడులు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ విచారణ సంస్థలు బిజెపి అనుబంధ విభాగాలుగా మారిపోయాయి. ఈడి, సిబిఐ, ఐటి సంస్థలు ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేసి వేదిస్తున్నాయి. జైల్లో పెట్టి కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఇవన్ని దేశంలో ఒక పార్టీ తన రాజకీయ ప్రాబల్యాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న రాజకీయ కుట్ర అన్నారు. ఈ విషయంలో రాహుల్‌గాంధీ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు పాదయాత్ర ప్రారంభించారన్నారు. తెలంగాణలో ఈనెల చివరి వారంలో రాహుల్‌గాంధీ పాదయాత్ర చేయనున్నారన్నారు. సుమారు 15 రోజుల పాటు యాత్ర ఉంటుందన్నారు. కృష్ణనది బ్రిడ్జి నుంచి తెలంగాణలో మక్తల్‌లో యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ప్రజలంతా ఆయనకు మద్దతు పలకాలి. దేశాన్ని ఒక్కతాటిపైకి తెచ్చేందుకు చేస్తున్న కృషికి ప్రజా మద్దతు బలంగా ఉండాలని కోరుతున్నామన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో దారుణం

## 11 యేళ్ల విద్యార్థినిపై సీనియర్ల గ్యాంగ్‌రేప్

## మహిళా కమిషన్ చొరవతో వెలుగుచూసిన ఘటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 7 :** దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయంలో దారుణం జరిగింది. విద్యాలయంలోని మరుగుదొడ్డిలో 11 ఏళ్ల విద్యార్థినిపై ఇద్దరు సీనియర్లు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన జులైలో జరగ్గా.. ఆలస్యంగా వెలుగు చూసింది. ఢిల్లీ మహిళా కమిషన్ చొరవతో బాధితురాలు ఈ నెల 4న పోలీసులకు పిర్యాదు చేసింది. కేంద్రీ య విద్యాలయ సంఘటన (కెవిఎస్) కూడా ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. జులైలో బాధితు రాలు తన తరగతి గది వైపు త్వరగా వెళ్లే క్రమంలో చూడక 11, 12 తరగతులకు చెందిన ఇద్దరు బాలురను ఢీ కొట్టింది. అందుకు తాను క్షమాపణలు కూడా చెప్పింది. అయినా, ఆ ఇద్దరు ఆమెను బలవంతంగా మరుగుదొడ్డిలోకి లాక్కెల్లి తలుపు మూసి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘోరం గురించి ఉపాధ్యాయురాలికి చెప్పినా పట్టించుకోలేదు. నిందితులిద్దరినీ పాఠశాల నుంచి బహిష్కరిస్తున్నట్లు నమ్మబలికారు. ఈ ఘటన గురించి తెలిసిన ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో కూడా బాలికలకు రక్షణ లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల అధికారులపైనా విచారణ జరపాలన్నారు. ఘటన గరించి పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని పాఠశాల అధికారులను ఆమె ప్రశ్నించారు. దీనిపై పాఠశాల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని కెవిఎస్ అధికారులు కూడా తెలిపారు. పోలీసుల దర్యాప్తు తర్వాతే తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతున్నదని, బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా బోధనా సిబ్బంది, అనుమానిత విద్యార్థులను విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు. దీనిపై ఐపిసితోపాటు పోక్సో చట్టం కింద కూడా కేసు నమోదు చేశామని డిసిపి అమృతా గుగులోత్ తెలిపారు.



# స్వాప్ బదలీలు చేపట్టాలి

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ

## మంత్రి కెటిఆర్‌కు టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్య లను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని టీఎన్‌జీవో సంఘం నాయకులు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావుకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా స్పౌజ్ ట్రాన్స్‌ఫర్లను చేపట్టాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ మంత్రిని కోరారు. టీఎన్‌జీవో నాయకులు శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, నగర శాఖ అధ్యక్షుడు శ్రీరామ్, కేంద్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఉద్యోగులకు డీఏలు మంజూరు చేయాలని, గచ్చిబౌలిలోని భాగ్యనగర్ ఎన్‌జీవోస్ హౌసింగ్ సొసైటీ ఫ్లాట్స్‌ను అప్పగించాలని కోరారు. టీఎన్‌జీవో నాయకులు చెప్పిన సమస్యలపై స్పందించిన మంత్రి కేటీఆర్ సమస్యల పరిష్కారానికి త్వరలో సమావేశం నిర్వహించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఎల్లవేళలా ఉద్యోగులకు అండగా ఉంటుందని.. ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ప్రతి ఉద్యోగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారని టీఎన్‌జీవో నాయకులు తెలిపారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన మంత్రికి టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్‌లు కృతజ్ఞతలు తెలిపారు.



# నేటి నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

## 10 నుంచి 13 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్-2022 కౌన్సెలింగ్ నేటి(శనివారం) నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్య శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ శుక్రవారం జారీ చేశారు. 8 నుంచి విద్యార్థులు ప్రాసెసింగ్ ఫీజ్ చెల్లించి తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. స్లాట్ బుక్ చేసుకుని వివరాలను అప్‌లోడ్ చేసిన విద్యార్తులకు ఈ నెల 10 నుంచి 13 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. అలాగే వివరాలు అప్‌లోడ్ చేసిన విద్యార్థులు ఈ నెల 10 నుంచి 15 వరకు వారికి ఏ కాలేజీలో ఏ కోర్సు కావాలో చెబుతూ వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించినట్టు నవీన్ మిత్తల్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆస్తి కోసం మహిళ దారుణహత్య

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** మండలంలోని రామకృష్ణ కాలనీలో గురువారం అర్థరాత్రి దాటిన తర్వాత దారుణం జరిగింది. రెండు గంటలకు ఓ ఇంట్లోకి చొరబడి తల్లి, కూతురుపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడిచేశారు. ఈ ఘటనలో కూతురు మృతిచెందగా, తల్లి తీవ్రంగా గాయపడింది. ఎల్ఎండీ ఎస్సై శీలం ప్రమోద్ రెడ్డి, కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుజ్జుల సులోచన (45) 20ఏళ్ల క్రితం భర్త చనిపోవడంతో తన తల్లి కొమ్మెర రాధవ్వ(75)తో కలిసి గ్రామంలో ఉంటుంది. రోజు లాగానే గురువారం రాత్రి భోజనం చేసి నిద్రపోయారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వారి ఇంట్లోకి చొరబడి గుర్తుతెలియని వ్యక్తులు సులోచన, ఆమె తల్లి రాధవ్వపై కత్తులతో దాడి చేశారు. కత్తిపోట్లకు గురైన సులోచన అక్కడికక్కడే మృతి చెందింది. రాధవ్వకు తీవ్రగాయలయ్యాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై వివరాలు నమోదు చేసుకున్నారు. కుటుంబ కలహాలా? దుండగుల పనా? అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

### ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఏసిపి

ఘటన స్థలాన్ని రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు పరిశీలించారు. విచక్షణా రహితంగా దుండగులు కత్తితో పొడవడంతోనే సులోచన మృతి చెందినట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు వంటగది నుంచి లోపలికి వచ్చినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. పూర్తి విచారణ తర్వాత దుండగులను పట్టుకుంటామని పేర్కొన్నారు. కాగా, ప్రశాంతంగా ఉంటున్న రామకృష్ణ కాలనీలో హత్య జరగడం సంచలనంగా మారింది. దీంతో గ్రామం ఉలిక్కి పడింది. సంఘటన స్థలాన్ని రూరల్ ఏసీపీ కరుణాకర్ రావుతో పాటు తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్‌రెడ్డి, ఎస్సై ప్రమోద్ రెడ్డిలు పరిశీలించారు.

# టిఎస్ యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాణిక్‌రెడ్డి

## మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర కార్యవర్గ తీర్మానం

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మార్చిలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పి మాణిక్‌రెడ్డిని ఎంపిక చేసినట్టు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. తమ సంఘం తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాణిక్‌రెడ్డిని ఎంపిక చేసినట్టు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర విస్తృస్థాయి సమావేశంలో నిర్ణయించినట్టు చెప్పారు. సమావేశంలో ఉపాధ్యక్షులు దుర్గభవాని, కోశాధికారి టి లక్ష్మారెడ్డి, కార్యదర్శులు వెంకట్, రాజశేఖర్‌రెడ్డి, సత్యానంద్, జి నాగమణి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షోభంలో కూరుకుపోయిన ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవల్సిన ప్రస్తుత తరుణంలో విద్యారంగం అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఉపాధ్యాయ ఉద్యమాలలో కీలక భాగస్వామిగా ఉన్న మాణిక్‌రెడ్డిని మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని టీచర్ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ పిలుపునిచ్చారు. విస్తృతస్థాయి సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు చావ రవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 విడతల డీఏలను వెంటనే ప్రకటిం చాలన్నారు. అన్ని యాజమా న్యాలలో పదోన్న తులు, బదలీల షెడ్యూల్‌ను వెంటనే జారీచేయాలని తీర్మానం చేసినట్టు చెప్పారు.

పాఠశాల నిర్వహణ గ్రాంట్లను విడుదల చేయాలని.. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలను అందించడంతోపాటు యూనిఫాంలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో పనులను వేగంగా పూర్తి చేయాలని.. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్‌ను జారీ చేయాలని విస్తృతస్థాయి సమావేశం తీర్మానం చేసింది.


వార్త

సంపద ఉప్పు నీటి లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.
–గోల్డ్‌స్మిత్

# వదలని వానలు.. పెరుగుతున్న కష్టాలు

నిజం గెలిచేమాట వాస్తవమే కావొచ్చు. కానీ గెలిచేదంతా నిజమనుకోవడం పొరపాటు.అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజమని నమ్మించినా, నమ్మినా,కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడతాయి. దేశంలో రైతులు ఎంతో సుభిక్షంగా ఉన్నారని, వారి సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ఎంతో కాలంగా పాలకులు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాదు తమది రైతుప్రభుత్వమని, వారి అభ్యున్నతే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేస్తామని చెప్పున్న నేతలు కూడా లేకపోలేదు. కానీ వాస్తవాలు ఏమిటో వారికి కూడా తెలియకపోవు. కోట్లాది రూపాయలు వ్యవసాయ రంగంపై ఖర్చుపెడుతున్న మాటవాస్తవమే కావొచ్చు. మరెన్నో కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో అందించిన మాట కూడా నిజమే కావొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాల్లో రైతులు ఏమాత్రం ఆనందంగా ఉన్నారో అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. పండుగలప్పుడు పచ్చనితోరణాలు, పలురకాల ఆటపాటలు,అలంకరణలు, పోటీలతో గ్రామీణరంగం ఆనందోత్సవాలతో కళకళలాడుతున్నట్లు చెప్పుకుంటున్నాం. పరిస్థితులు ఎలాఉన్నా సకల సౌకర్యాలతో అష్టలక్ష్ములతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలన్నీచేసుకుంటున్నాం. చేసుకోవాలి కూడా. కానీ మనసులో గంపెడు దుఃఖాన్ని దిగమింగుకుంటూ కష్టాల ఊబి నుంచి బయటపడలేక సకల అవస్థలుపడుతూ ఆనందంగా గడపడం అందరివల్ల సాధ్యమయ్యే పనేనా అనేది ప్రశ్న. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవనాధారం వంటివి. అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయనడంలో సందేహం లేదు. అందులోనూ దసరా, సంక్రాంతి, లాంటివి తెలుగువారికి పెద్ద పండుగలు. తెలంగాణ ప్రాంతంలో దసరా పండుగకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తారు. అన్నింటి కంటే మించి పల్లెసీమలకు ముఖ్యంగా రైతుల జీవనంతో ఈ పండుగలు ముడిపడి ఉంటాయి. అందుకే పట్టణాల్లో, నగరాల్లో ఉన్నవారు సాధ్యమైనంతవరకు తప్పనిసరిగా ఈ పండుగల సమయంలో గ్రామాలకు చేరుకుంటారు. గ్రామీణ వాతావరణంలో మునిగితేలి ఆనందంతో గడపాలని అభిలాషిస్తారు. ఈ పండుగలు ఎంతబాగా జరుపుకుంటున్నారనే దానిని బట్టి వ్యవసాయ రంగం, అదే జీవనాధారంగా పల్లెసీమల్లో ఉన్న రైతుల పరిస్థితి అంచనా వేసుకోవచ్చు. రైతులేకాదు ఈసారి ప్రత్యేకంగా సన్నా,చిన్న మధ్యతరగతి ప్రజల పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. కరోనా ప్రభావం నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. కరోనా సోకి ఆస్పత్రులపాలైనవారు ఆ రక్కసి ప్రభావం నుంచి ఇంకా బయటపడలేకపోతున్నారు. కానీ అలాంటి కరోనా సమయంలో కూడా వ్యవసాయరంగం అంతోఇంతో ఎదురొడ్డి పరిస్థితులతో పోరాడి దిగుబడులకు నష్టం వాటిల్లకుండా కాపాడి దేశ ఆర్థికరంగానికి చేయూత నిచ్చారు. కానీ ఈసారి ఖరీఫ్‌సీజన్‌లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వానాకాలం ఆరంభంలో రోహిణికార్తె మొదట్లో మురిపించిన ముసుర్లు ఆతర్వాత భారీ వర్షాలుగా మారి నేటికీ వదిలిపెట్టడం లేదు.అయితే అనావృష్టి లేకుంటే అతివృష్టి అన్నట్టు పగబట్టి వ్యవహ రిస్తున్నట్లుగా ఉంది. అతివృష్టివల్ల ఎంతటి భారీ నష్టం జరుగుతుందో రైతులు ప్రత్యేక్షంగా అనుభవిస్తున్నారు. ఎప్పుడు, ఎక్కడ కుంభవృష్టి కురుస్తుందో, ఎందుకు కురుస్తుందో చెప్పలేని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి.వ్యవసాయంఅనేది అదునుపదును చూసి చేసు కోవాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా, ఆలస్యం అయినా ఆ పంటకాస్త చేయి దాటిపోయినట్లే.ఇప్పుడు ఖరీఫ్‌పంట పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో చేసిన మెట్టపంటలుదాదాపు దెబ్బతిన్నట్లే. వరి రైతుల పరిస్థితి కూడా ఆవేదన భరితంగా ఉంది.వాణిజ్యపంటలుతీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈసారి కరెంటు కొరత లేకపోవడంకొంత ఉపశమనం కలిగిస్తున్నా మోటార్ల అవసరం అంతగా ఉండటం లేదు. ఈ వర్షాకాలం ఆరంభమైనప్పటి నుంచి వర్షాలుఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి.ఈ వారంలో కురుస్తున్న వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.మరో రెండు, మూడు రోజులపాటు భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించడంతో రైతుల్లో ఆందోళనలు మరింతగా పెరిగిపోయాయి. మరోకపక్క కొందరు బ్యాంకుఅధికారులు అప్పుల వసూళ్ల కోసం ఒత్తిడిలు పెంచడంతో రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది.ప్రైవేట్ అప్పులపై ఆధారపడక తప్పడం లేదు.ఇక ఏ క్రిమిసంహారక మందులు నాసిరకమో, ఏవి నకిలీవో,మరేవి నాణ్యమైనవో తెలియని విచిత్ర పరిస్థితి. వ్యవస్థాగతమై వర్ధిల్లుతున్న దారుణ అలసత్వం, అవినీతి, అన్నదాతల భవిష్యత్తుకు సమాధికడుతున్నాయి. ఇంకొకపక్క గతంలో పండించి అమ్మిన వరిధాన్యానికి కూడా నేటికీ చెల్లింపులు చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు.ఉంటే గ్రామీణ రంగం అంతా రకరకాల ఊబిలో కూరుకుపోతుంటే వారి ముఖాల్లో దసరా పండుగ ఎలా విల్లువిరుస్తుంది. వారి మనస్సుల్లో నుండి ఆనందోత్సవాలు వెల్లి విరిసిన నాడు పండుగలకు ఒక అర్థం ఉంటుంది. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనంద నృత్యాలు చేస్తాయి.భారతీయ ఆత్మగ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు నేటికీ గుర్తించకపోవడం దురదృష్టకరం.అది గుర్తించిననాడే సమస్యలకు కొంతవరకైనా పరిష్కారం దొరుకు తుంది.ఆనాడే పల్లెసీమల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తాయి.

స్నేహం చేయడం కష్టం, కానీ శత్రుత్వం చేసుకోవడం తేలిక.



అరిస్టాటిల్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### వేల కోట్ల రూపాయలకు లెక్కలేదా?

వివిధశాఖల్లో అభివృద్ధి పనులకు రాష్ట్రబడ్జెట్‌లో ఆమోదించిన 40వేల కోట్ల రూపాయలను ఆయా శాఖలకు విడుదల చేసి నాలుగు నెలలైనా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఇప్పుడు ఆ డబ్బు ఏమైందో కూడా శాఖాధిపతులు చెప్పలేకపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై కాగ్, కేంద్ర ఆర్థిక శాఖ పలుమార్లు తప్పుపట్టడం, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు పత్రికల్లో చూశాం. వేల కోట్ల రూపాయలకు జమ, ఖర్చులు సరిగా లేకపోతే బాధ్యత ఎవరిది? ప్రజలపై భారీగా పన్నులు వేసి ఎటువంటి అభివృద్ధి లేకపోగా డబ్బు కూడా ఏమైందో తెలియని పరిస్థితి పాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దంపడుతుంది.

–జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరద నీరంతా సముద్రంపాలు!

ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు నదులన్నీ పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చాలానీరు వృధాగా సముద్రంలోకిపోతున్నది. ఇటు డెల్టాలో, అటు రాయలసీమలో ఎత్తిపోతల పథకాలు, పంట కాలువలు నిర్వహణ, నిర్మాణం గాలికి వదిలేశారు. ఫలితంగా వరద నీటిని గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశం లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో రైతులు ఏర్పాటు చేసుకున్న సాగునీటి సంఘాలకు ప్రభుత్వం నిధులు సమకూర్చేది. ఆ నిధులతో రైతులు కాలువలను బాగు చేసుకునేవారు.ప్రస్తుతం ప్రభుత్వం సాగునీటి సంఘాలకు నిధులు ఇవ్వకపోవడం, ఒకవేళ ఇచ్చినా వాటిని వినియోగించుకోకపోవడం వలన రైతులు నష్టపోతున్నారు.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పిడుగుల హెచ్చరికను పాటించాలి

ఆకాశంలో నల్లని దట్టమైన మేఘాలు ఏర్పడినప్పుడు ఉరుములు మెరుపులతో వర్షం పడుతుంది. మేఘంలోని రుణావేశం భూమిపై గల ధనావేశంతో ఆకర్షింపబడి రెప్పపాటులో భూమిని చేరి విద్యుత్ పుడుతుంది. దీనినే మనం పిడుగుగా పిలుస్తాం. ఈ పిడుగుపాటుకు ప్రాణ, ఆస్తినష్టం జరుగుతుంది. పశువుల కాపరులు, వ్యవసాయ కూలీలు, అన్నదాతలు ఎక్కువగా పిడుగుపాటుకు గురవుతున్నారు. మూగజీవాలూ మృత్యువాతపడుతుంటాయి. రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ పిడుగుపడే అవకాశాలనుఅర్ధగంట ముందుగానే హెచ్చరిస్తున్నప్పటికీ వర్షం పడే సమయంలో ఎక్కడో ఒకచోట పిడుగుపాటుకు ప్రాణాలు వదలడం కనిపిస్తూ ఉంది.

–చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పసలేని ప్రతిపాదన

భారత ఎన్నికల సంఘం ఒక పసలేని ప్రతిపాదన చేసి మీమీ అభిప్రాయాల్ని చెప్పడంటూ పార్టీలఅధ్యక్షులకు లేఖలు రాసింది. అదేమిటంటే పార్టీలు ఎన్నికలలో ఇవ్వబోయే హామీలు, ఆ హామీల్ని అమలు చేయబోయే విధివిధానాలు, వాటికై ఎలా నిధులు సమీకరించబోయేదీ, ప్రణాళిక అమలయ్యాక ఏం లాభం కలిగేదీ వివరిస్తూ కమిషన్‌కి ముందస్తుగానే అఫిడవిట్ సమర్పించాలట.తద్వారా ప్రజానీకానికి అలవికానిహామీల బాధ తప్పడంతోబాటు, ప్రభుత్వ ఖజానా స్థితిగతుల పట్ల వాస్తవిక దృక్పథంతో ఎవరున్నారో తెలుస్తుందట. ఎన్నికల సంఘంది విచిత్రమైన కోరిక, ఒకవేళఅమలు చేసినా అందువల్ల వచ్చే ఉపయోగమేమిటో తెలీదు. ఎందుకంటే ఏ పార్టీ అయినా ఒక అభివృద్ధి కార్యక్రమం గురించో, సంక్షేమ విధానం గురించో చెప్పి, అది ఎందుకు తమ ప్రాధాన్యమో చెప్పగలదు. కానీ వాటికి నిధులెక్కడి నుండి వస్తాయో, ఎలా మేనేజ్ చేస్తుందో సవివరంగా చెప్పాలంటే సాధ్యమేనా?

–డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ప్రశ్నించే ప్రత్యర్థి అవసరం

రాజకీయ పార్టీ ఏదైనా రాజ్యాంగబద్ద సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసంక్షేమానికి భరోసానిస్తూ ఉపాధిని సృష్టిస్తూ ముందుకు సాగాలి. అంతేగాని అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్న వారిని అవమానాలకు, ఇబ్బందులకు గురి చేయడం వలన ఆయా పార్టీల ఎజెండాలకు విరుద్ధంగా ఉండడం వలన అధికారయావతో, కసితో కొత్త పార్టీలు పెట్టకూడదు. తెలంగాణ ప్రాంతీయ టిఆర్‌ఎస్‌పార్టీ, జాతీయ బి.ఆర్.ఎస్ పార్టీగా మారడం గమనిస్తున్నాం. ప్రాంతీయ వాదాన్ని సృష్టించి రాష్ట్రాలను విడదీసేవారు జాతీయస్థాయిలో నిలదొక్కుకోగలరా? అయినా వాస్తవాలను ప్రశ్నించేవారు కావాలి.

–డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### మంచి మేసేజ్ ఇవ్వాలి

టివిఛానల్స్ ఉదయం నుంచి రాత్రిదాకా ఎన్నో సీరియల్స్‌ని ప్రసారం చేస్తున్నాయి.కాని ఏఒక్క సీరియల్ లోను కొత్తదనం ఉండడం లేదు. అన్నీ పాత చింతకాయ పచ్చడి మాదిరి ఉంటున్నాయి. ప్రేమలు, పెళ్లిళ్లు, స్నేహాలు, భార్యాభర్తల అనుమానాలు, గొడవలు, విడిబాట్లు, కుటుంబ కలహాలు దాదాపు అన్ని సీరియల్స్‌లోను కథాంశంగా ఇవే ఉంటున్నాయి.సమాజానికి ఉపయోగపడే సమాచారం ఇచ్చే టివి సీరియల్స్ రూపొందించాలి.

–మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మేనిఫెస్టోలు

*రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలే ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణ సాధ్యంకాని, హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడం, లేక మాట మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనే విషయాన్ని పెద్దలు విస్మరిస్తున్నారు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఆచరణ సాధ్యంకాని మేనిఫెస్టోలతో ఓట్లు దండుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడం ఏమాత్రం సమంజసం కాదు.*

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలు అయినా భరించి ఆచరించాలి. అంతేకాని ముందు, వెనక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, లేక ఆవేశంతోనో ప్రకటించడం, ఆ తర్వాత మాట మార్చడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిది కాదు. అందులోనూ కీలక పదవుల్లో ఉన్న నేతలు అన్ని కోణాల్లో ఆలోచించి పెదవి విప్పాలి. వచ్చిన వారు సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అని, అంతం చేయడానికే వచ్చాడని, కులగురువు శుక్రాచార్యులు ఎన్ని విధాలుగా చెప్పినా ఇచ్చిన మాట తప్పనని ఆనాడు బలిచక్రవర్తి ప్రాణత్యాగానికే సిద్ధపడ్డాడు. ఇలా మన పురాణ ఇతిహాసాల్లో ఇచ్చిన మాటకోసం సకల కష్టాలు అనుభవించి చివరకు ప్రాణాలు అర్పించడానికి కూడా వెనుకాడలేదు. కలియుగంలో మారిన ఈ కాలమాన పరిస్థితుల్లో అలా ఉంటారని, ఉండాలని కోరుకోవడం అత్యాశే అవుతుంది. ముఖ్యంగా ఇతర రంగాలేమోకానీ రాజకీయాల్లో అలాంటి వారు దుర్భిణి పెట్టివెతికినా కన్పించకపోవచ్చు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు,చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యపాలౌతుందో అర్థమవుతుంది. ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం అధికారం కోసం పదవుల కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపద మొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతుంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు అటువైపు చూడని, ఎండపొడ సోకని కొందరు నేతలు ఎన్నికలు వచ్చేసరికి సూర్యోదయానికి కంటేముందే ప్రచారాన్ని ప్రారంభించి సూర్యుడు అస్తమించిన నాలుగైదు గంటల తర్వాత అర్థరాత్రికి ఇంటికి చేరుకుంటారు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించదు.అందుకోసం వారు చేయని విన్యాసాలు ఉండవు.గతంలో ప్రచారంచేసిన ఆనాటి నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము, తమపార్టీ ఆ గ్రామానికి, నియోజకవర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు, భవిష్యత్తులో చేసే కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారివేషభాషల్లో, వ్యవహారశైలిలో ఎంతో హుందాతనం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. కొందరు బాజాభజంత్రిలతో, రకరకాల వేషగాళ్లను చుట్టూపెట్టుకుంటూ ఊరేగింపుగా వెళ్తుంటారు. మధ్యలో మధ్యలో ఆగి మంగళహారతులు తీసుకుంటారు. రోడ్డుపక్కన ఉన్న చిరుహోటళ్లలో తామే తినుబండారాలు తయారు చేస్తారు. మరికొందరు చీపురు పట్టుకొని ఊడుస్తారు. హెయిర్ కట్టింగ్ షాపుకు వెళ్లి క్రాప్ చేయడమో, గడ్డం చేయడమో లాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలుదిగి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. చివరకు అంతిమ సంస్కారాలకు తీసుకువెళ్తున్న మృతదేహాల వెంట అడుగులు వేయడమేకాదు పాడెకు భుజం కలిపి కొంతసేపు మోసేందుకు కూడా వెనుకాడరు. ఈవిన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించుకోవాలనే ఆలోచన ఆశతో ఈ కళలు ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉపన్యాసాల్లో చివరకు అగ్రనేతలు కూడా తాము ఇంతవరకు చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల కంటే ప్రత్యర్థులపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకే తమ ప్రసంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇక ఇదంతా ఒకఎత్తు అయితే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక మిథ్యగా మారిపోతున్నాయి. పోటీలు పడి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవే కాదు అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోనీ గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏ మేరకు పట్టించుకున్నారోవాటిలో ఎంతవరకు అమలు అయ్యాయి?అమలుకాకపోతే ఎందుకు చేయలేకపోతున్నారు? అనేవాటికి సమాధానం సంగతి దేవుడెరుగు ప్రస్తావన కూడా చేయరు. ఈపార్టీ ఆ పార్టీ అనికాదు అన్నిపార్టీల్లోనూ ఈ సంప్రదాయం ఎన్నికలకు,ఎన్నికలకు పెరిగిపోతున్నది. ప్రజలు కూడా అలవాటు పడిపోయారు. ఎన్నికల్లో వాగ్దానాలపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఇవి అయ్యేవా, పోయేవా,ఏదో ఓట్లకోసం చెప్తున్నారని ప్రజలుకూడ పెద్దగా పట్టించుకోవడంలేదు.చివరకు పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన

## ఒక్క మాట

హామీలు ఎనిమిదేళ్లు గడిచినా నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదంటే ఇక మేనిఫెస్టోల గురించి ఎవరు పట్టించుకుంటారు? అలా ప్రకటించిన అన్ని వాగ్దానాలు పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడం లేదు. అనుకూలమైనవి, చేయగలిగినవి, వాటిలో కొన్నింటిని కొంతవరకు మాత్రమే చేస్తున్నారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నింటిని పూర్తి చేయాలంటే ఎన్ని లక్షలకోట్ల రూపాయలు అవసరం అవుతుందో ఆర్థిక నిపుణులకే అందడం లేదు.ఆ డబ్బులు ఎలా సేకరిస్తారు?ఎలా ఖర్చుచేస్తారు? పర్యవేక్షణకు అవసరమైన మేరకు సిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి పోవడం లేదు. అసలు ఆచరణలో సాధ్యాసాధ్యాల జోలికి వెళ్లడం లేదు. ఇప్పటికే అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణతోసహా దేశంలోని అనేక రాష్ట్రాలు, కేంద్రం కూడా అప్పుల ఊబిలో దిగబడిపోయాయి. యేదాదికి వడ్డీరూపంలోనే వేలాది కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. పిట్టను కొట్టా, పొయ్యిలో పెట్ట అన్నట్లుగా ఉంది రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు. అప్పులు నిబంధన పరిధిలో ఉన్నాయనే మాట వాస్తవమే కావచ్చు. అప్పులు సేకరించడానికి కార్పొరేషన్లు అంటూ రకరకాల మార్గాలు నిత్యం అన్వేషణలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మునిగి తేలుతున్నాయి. ప్రజాసొమ్ముకు కాపలాదారులు అనే విషయాన్ని విస్మరించి ఇష్టానుసారంగా వెచ్చించడంతో ఆర్థిక పరిస్థితి దిగజారి పోతున్నదనే ఆరోపణలు కొట్టివేయలేం. ఇప్పుడు తాజాగా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న వాగ్దానాలు, పథకాలు తదితర అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిసారించింది. వీటిని నియంత్రించాలని సుప్రీంకోర్టు మొదలుకొని మేధావుల వరకు అభిప్రాయపడుతున్న తరుణంలో ఎన్నికల కమిషన్ రంగంలోకి దిగినట్టు కన్పిస్తున్నది. మేనిఫెస్టోలో ప్రకటించే హామీల అమలుకు సంబంధించి వనరులు ఎలా సమకూర్చుకుంటారో నిర్దిష్ట వివరాలతో కూడిన ప్రామాణిక ప్రొఫార్మాను కమిషన్‌కు సమర్పించాలని సూచించింది. ఈనెల 18వ తేదీ లోపు తమ అభిప్రాయాలను తెలియచేయాలని గుర్తింపు పొందిన అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు మొన్న మంగళవారం ఇసి లేఖలు రాసింది. దీంతో రాజకీయ పార్టీలు కొన్ని ఆలోచనలో పడ్డాయి. మేనిఫెస్టోలో ప్రక టించిన అంశాలన్నీ వందశాతం పూర్తి చేయడం ఏ పార్టీకి సాధ్యమయ్యే పనికాదు. ఇది అందరికి తెలిసిన విషయమే. ఈ మేనిఫెస్టోలోని అంశాలకు చట్టబద్ధత కల్పించే అవసరం ఎంతైనా ఉందని ప్రజాస్వామ్యవాదులు ఏనాటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. మేనిఫెస్టోకు జవాబుదారీతనం లేకపోవడం వల్లనే ఇష్టా నుసారంగా వాగ్దానాలు మేనిఫెస్టోలో పొందు పరుస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి చట్టబద్ధత లేకపోవడంవల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నది. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళి కను ఖచ్చితంగా నెరవేర్చేలా చూడాలంటూ గతంలో దాఖలైన ప్రజాహిత వాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. మేనిఫెస్టోలో ప్రకటించి ఆ మేరకు నెరవేర్చాలనే అంశం గురించి పట్టించుకోవాల్సిన అవసరం న్యాయస్థానం పరిధిలో లేదని అప్పట్లో అభిప్రాయపడింది. మేనిఫెస్టోలో ప్రకటించడం అంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు హామీ ఇవ్వడమే. అలా ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రాల్లోని అంశాలను పట్టించు కోకపోతే ఏమనుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వా మ్యంలో ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలే ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణ సాధ్యంకాని, హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడం, లేక మాట మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనే విషయాన్ని పెద్దలు విస్మరిస్తున్నారు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది.రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఆచరణ సాధ్యంకాని మేనిఫెస్టోలతో ఓట్లు దండుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించేదెలా?

సి.హెచ్.ప్రతాప్

దేశంలో నానాటికి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తీవ్రంగా స్పందించడం సహజమైన పరిణామం. అంతకుముందు జాతీయనేరాల నమోదు బ్యూరో విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం 2021లో 1.55లక్షలమంది రోడ్లు ప్రమాదాలలో మరణించగా సుమారు 3.2 లక్షల మంది క్షతగాత్రులయ్యారు. 20212 సంవత్సరం తర్వాత ఇదే అత్యధికమని సదరు నివేదిక పేర్కొంది.ఈ నివేదిక విడుదలైన కొద్దిరోజులకే టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్రీ ఒక ఘోర రోడ్డుప్రమాదంలో మరణించారు. ప్రయాణంలో ఇరువురు సీటు బెల్టులు ధరించలేదని, రోడ్డు నిబంధనలను అతిక్రమించి వారి వాహనం 125 కిలో మీటర్ల వేగంతో నడపబడుతోందని పోలీసుల విచారణలో తేలింది. సంపన్న వర్గాల వారు, విద్యావంతులు, మేధోసంపత్తి గలవారు, నిబంధనలను పాటించాల్సినవారే ఈ విధంగా నిబంధనలను ఉల్లంఘిస్తే ఇక సామాన్య ప్రజానీకం పరిస్థితి ఏమిటని రోడ్ సేఫ్టీ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. విషాదకరమైన, నివారించ గలిగినటువంటి ఈ ప్రమాదం కారు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరాన్ని, వాటిని అమలు చేసేలా, అవగాహన పెంచేలా రోడ్డు భద్రతా అధికారులు చూడాల్సిన అవసరాన్ని మరింత పెంచింది. సీటు బెల్టులు, ఎయిర్ బ్యాగ్ పరికరాలు వంటి తక్కువ ఖర్చుతో ప్రమాదాలను నిరోధించే వ్యవస్థలను ఉపయోగించడం వల్ల కారు ప్రమాదాలు అందులోని ప్రయాణికుల మరణాలను సమర్థవంతంగా తగ్గించడానికి దోహదపడుతుందనేది మరొకసారి మిస్రీ కేసులో రుజువు అయింది. ట్రాన్స్‌పోర్టేషన్ రీసెర్చ్ అండ్ ఇంజురీ ప్రివెన్షన్ సెంటర్ 2021 నవంబరులో రూపొందించిన రహదారుల భద్రతానివేదిక ప్రకారం'ఎయిర్ బ్యాగ్‌లను ఉపయోగించడంవల్ల మరణాల రేటు 63 శాతం తగ్గింది. తొడ దగ్గర నుండి భుజం వరకు వేసుకునే సీటు బెల్టు ఉపయోగించడంవల్ల మరణాలరేటు 72శాతం తగ్గింది అని వెల్లడైంది. ఎయిరబ్యాగ్‌లను, సీటు బెల్టులను రెండింటినీ ఉపయోగించడంవల్ల 80 శాతానికి పైగా మరణాలు తగ్గాయి. అయితే సీటు బెల్టు ధరించకపోవడంవల్ల సంభవించే మరణాలు పెరుగుతున్నప్పటికీ ధరించడం అనేనిబంధన యధేచ్ఛగా ఉల్లంఘనకు గురవుతున్నా పోలీసులూ, రవాణాశాఖ తమ తనిఖీలలో తూతూ మంత్రం చందాన స్వల్ప జరిమానాలు విధించి వదిలేస్తున్నారు. తప్ప వెహికల్ సీజ్ చేయడం, లైసెన్స్‌రద్దు చేయడం వంటి కఠిన చర్యలు చేపట్టడం లేదు. రహదారి భద్రతా నిబంధనలను తమ ఇష్టానుసారంగా ఉల్లంఘించవచ్చునన్న అభిప్రాయం వాహనచోదకులలో బాగా బలపడిపోయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశంలోని మొత్తం రహదారుల పొడవులో జాతీయ రహదారుల పొడవు కేవలంరెండు శాతం మాత్రమే.అయినప్పటికీ ఆ రహదారులపై సంభవించేమరణాలు మాత్రం 36 శాతంగా ఉన్నాయి. 2021లో భారతదేశంలో జరిగిన రోడ్డుప్రమాదాల్లో 56 శాతం అధిక వేగంతో జరిగినవేనని ఎన్‌సిఆర్‌బి నివేదిక నిర్ధారించింది. మరణాలను తగ్గించడానికిగల ఏకైక మార్గం సాక్ష్యాధారాల ప్రాతిపదికన, భారతదేశానికి నిర్దిష్టమైన, సమర్థవంతమైన రహదారుల భద్రతా విధానాలను రూపొందించడం ఒక్కటే అని ఆ నివేదిక పేర్కొంది. రహదారులు డిజైన్ పేలవంగా ఉండడం, రోడ్లనిర్వహణా తీరు సరిగా లేకపోవడం, రవాణా వ్యవస్థ లోపభూయిష్టంగా ఉండడం వంటి పలు క్లిష్టమైన కారణాలు కూడా ఇటువంటి ప్రమాదాలకు బాధ్యత వహించాల్సి ఉంది. ●

# భవిష్యత్ విద్యారంగంలో కృత్రిమ మేధదే కీలక పాత్ర

ఐ.ప్రసాదరావు

భారత విద్యారంగంలో, ఆ మాటకు వస్తే మన రాష్ట్ర విద్యారంగంలో రాబోయే కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధాదే అన్ని విషయాల్లో ముఖ్యపాత్ర పోషించనుంది. ఐక్యరాజ్యసమితి 2030 నాటికి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (యస్.డి.జి)లో భాగంగా, విద్యారంగంలో కూడా వేగవంతంగా నిర్దేశించిన లక్ష్యాలను చేరాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ని ఒక భాగంగా చేసుకోవాలి.అనగా బోధనా–అభ్యాసన ప్రక్రియలో విరివిగా వాడుతూ, 21వ శతాబ్దంలో అనేక నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగాలి. 2022 యునెస్కో రిపోర్ట్ ప్రకారం భారత్ విద్యారంగంలో ఏఐతో అనుసంధానం కావాలని సూచించింది. ప్రతీ సంవత్సరం నూతన ఒరవడిలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలని తెలిపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనగా ఏదైనా యంత్రం లేదాపరికరం అది ఉన్న వాతావరణాన్ని గ్రహించి, తన లక్ష్యాలను విజయవంతంగా సాధించే అవకాశాన్ని పెంచే చర్యలను తీసుకోగల సామర్థ్యం కలది అనిఅర్థం. ఒక విధంగా చెప్పాలంటే, దీనినే పూర్వం ఒసిఆర్ (ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్) అనేవారు.1955లోనే ఈ ఏఐ వ్యవస్థ అందుబాటులో వచ్చినా, తర్వాత కాలంలో మరుగున పడింది. ఇటీవల కాలంలో అన్ని రంగాల్లో ఏఐ రారాజుగా రాజ్యం ఏలుతుంది. దీనిని విద్యారంగంలో సమర్థవంతంగా వినియోగించుకుని భావితరాలకు అవసరమైన నైపుణ్యాలను అందించి, అభివృద్ధికి కృషి చేయాలి. డిజిటల్ లక్ష్యంగా, ఆటోమేటిక్ ప్రోసెస్ ద్వారా సాంకేతికతలో వాస్తవికతను పెంచే విధంగా ఉంటుంది. ఈ ఏఐ ఒక ఉత్ప్రేరకంగా, విద్యారంగాన్ని ఏకీకృతం చేయడంతో పాటు, జ్ఞానాన్ని కలిగించి, నిర్ణయాధికారంలో సామర్థ్యాన్ని పెంచుతుంది. ముఖ్యంగా కొవిడ్ కాలంలో ఏఐ భారత విద్యారంగంలో అనేక రకాల సాంకేతిక పరిజ్ఞానంతో అవకాశాలను మెరుగుపరిచింది. "ఆన్‌లైన్ విద్యా పరిశ్రమ" దాదాపు 2.2 బిలియన్‌ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేసింది. ప్రపంచ సగటుకు 3 రెట్లు ఎక్కువగా ఏఐ నైపుణ్యాలు కలిగిన భారతీయులు ఉన్నారని, దీంతో రాబోయే 2025 సంవత్సరం నాటికి 7.8బిలియన్ల అమెరికన్ డాలర్లు వ్యాపారం జరుగుతుంది అని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఏఐని కాన్సెప్ట్ బేస్డ్ లెర్నింగ్‌గా జరుగుతున్నా, భవిష్యత్తులో సమస్యలు పరిష్కారానికి, క్రిటికల్ థింకింగ్‌లో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. విద్యార్థుల్లో నైపుణ్యాలు అభివృద్ధికి ఏఐ ఒక మూల స్తంభంగా నిలుస్తుందని చెబుతున్నారు. అందుచేతనే జాతీయ స్థాయిలో ఏఐని ప్రొమోట్ చేయాలనే ఉద్దేశ్యంతోనే 'ఏ.ఐ.ఆర్.డబ్ల్యూ.ఏ.టి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రిసెర్చ్, అనలిటిక్స్ అండ్ నాలెడ్జ్ అసిమిలేషన్ ప్లాట్‌ఫాం)" ప్రోగ్రాం చేపట్టారు. ఇప్పటికే "సి.బి.ఎస్.ఇ"లో 9వ తరగతి విద్యార్థులకు ఏ.ఐని ఒక ఎలక్టివ్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టి బోధిస్తున్నారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో బైజూస్ ద్వారా బోధనను అందుబాటులోకి తెస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో యునెస్కో భారత విద్యారంగంలో ఏఐ ఆవశ్యకతను నొక్కి చెబుతుంది. అయితే మానవ నైతికవిలువ పతనం కాకుండా చూడాలని కోరింది. అందుచేతనే, నీతి ఆయోగ్ ఈ ఏఐ వినియోగంపై ప్రత్యేక దృష్టిసారించారు.



మరింతగా ఈ ఏఐను అందరికీ అందుబాటులోకి తేవడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అవశ్యకత ఉన్నది అని తెలిపింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని బోధనా అభ్యసనా స్థాయిలు మెరుగుపరుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. భారత విద్యారంగంలో అవకాశాలు సృష్టించుకోవడంతోపాటు అనేక అంతరాలను నిర్మూలించుకుని సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి అనితెలిపారు. అయితే ఇప్పటికే అనేక సమస్యలు భారత విద్యారంగాన్ని వెంటాడుతున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు ఒకలక్ష ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. లైబ్రరీ, లేబరేటరీ సౌకర్యాలు లేవు. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు నిధులు కొరత, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో నైపుణ్యాలు లేని విద్యార్థులుగా బయటకు వస్తున్నారు. దీంతో అనుకున్న స్థాయిలో విద్యా ప్రమాణాలు కొరత వెంటాడుతూనే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా బడ్జెట్లో తగిన నిధులు మంజూరు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం భారత దేశ అక్షరాస్యత 74శాతంగా ఉంది. దీనిలో పురుషులు 82శాతం, మహిళలు 82 శాతం అక్షరాస్యత కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక బడుగు బలహీన వర్గాల నుంచి బాలికలు పాఠశాలలకు రాలేని పరిస్థితి నేటికీ అనేక ప్రాంతాల్లో నెలకొంది. బాల్య వివాహాలు జరుగుతున్నాయి. నిరక్షరాస్యత వెంటాడుతూనే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యను మెర్జింగ్ పేరుతో గందరగోళం నెలకొంది.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్ల భాషకు పెద్దపీట వేస్తూ, మాతృభాష తెలుగుకు తిలోదకాలు ఇచ్చేశారు. 2020 నూతన విద్యా విధానం అనేక రకాలుగా విద్యారంగంలో అలజడి సృష్టిస్తుంది.మేధావులు, విద్యావేత్తలు సూచనలు సలహాలు తీసుకుని పాఠ్యపుస్తకాలు, సిలబస్ కరికులం తయారు చేయాలి. "ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి" అంతరాలను ఏఐ ద్వారా తగ్గించుకోవాలి. సమస్యలు పరిష్కారానికి ఏఐ ఒక చక్కని సాధనంగా ఉపయోగపడుతుంది. నాణ్యత లోపాలు, టీచర్స్ కొరత, సామాజిక అంతరాలు, లింగ వివక్షత వంటి అనేక సమస్యలు సరిచేసుకోవచ్చు అని పలువురు పేర్కొంటున్నారు. ఈ విధంగా భారత విద్యారంగాన్ని ఏఐ ద్వారా బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. ముఖ్యంగా బోధించుటకు ఏఐ ఉపయోగపడుతుంది. ఇప్పటికే బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తయారు చేసి, గత క్లాసులో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు లెసన్ మాడ్యుల్స్, ప్లాన్‌లు అందిస్తున్నారు.ఇక ఉపాధ్యాయులకు మూల్యాంకన చేయడానికి, గ్రేడింగ్ ఇవ్వడానికి, పేపర్ తయారీకి, మార్క్ షీట్ తయారీకి, పెర్ఫార్మెన్స్ కనిపెట్టుటకు ఏఐ ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యార్థుల కాంప్రెహెన్సివ్ అండ్ పెర్సనల్జెడ్ ఇంటెలిజెన్స్ ట్యుటోరియల్ సిస్టమ్ (ఐటిఎస్) కొనుగొని, వారిని మరింత పటిష్టంగా తయారు చేయడానికి ఏఐ ఉపయోగపడుతుంది. ఈ విధంగా 21వ శతాబ్దంలో ప్రజలకు అవసరమైన అనేక సేవలు అందించుటకు,వివిధ రకాల సమస్యలు పరిష్కారానికి, ఆర్థికాభివృద్ధి సాధించడానికి, విద్యా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం అన్ని స్థాయిల్లో అవసరం అని, పోటీ ప్రపంచంలో ముందు వరుసలో భారతీయులు నిలబడాలి అంటే,కృత్రిమ మేధా తప్పనిసరి. ఎన్ని మార్పులు చేర్పులు వచ్చినా ప్రత్యక్ష బోధన ద్వారానే సత్ఫలితాలు పొందుతారు. ఆ విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ ప్రతిభను మెరుగుపరచుకుంటూ అనుకున్న లక్ష్యాన్నిచేరాలని భావిద్దాం. ●

# 50 శాతం పూర్తయిన రామ మందిరం: సిఎం యోగి





**లక్నో, అక్టోబరు 7:** కోట్లాది హిందువుల కల రామయ్య పుట్టిన నేల ఆయోధ్యలో రామ మందిర నిర్మాణం. వందల యేళ్ల కల నిజం చేస్తూ, అయోధ్యలో సరయు నది తీరం వద్ద రామ మందిర నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఇదే విషయంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్‌లోని శ్రీ పంచఖండ్ పీఠ్‌లో జరిగిన కార్యక్రమంలో స్పందించారు. అయోధ్యలో నిర్మాణంలో ఉన్న రామమందిరానికి సంబంధించిన 50 శాతానికిపైగా పనులు పూర్తయ్యాయని చెప్పారు. రాజస్థాన్‌లోని శ్రీ పంచఖండ్ పీఠ్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజమైన సిఎం యోగీ అన్ని సామాజిక, మతపరమైన ఉద్యమాలలో "శ్రీ పంచఖండ్ పీఠం" ఎల్లప్పుడూ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. మహాత్మా రామచంద్ర వీర్ జీ మహరాజ్, స్వామి ఆచార్య ధర్మేంద్ర జీ మహరాజ్ దేశానికి నిస్వార్థంగా కృషి చేశారని, ప్రతి కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఈ పీఠం కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ సంక్షేమం కోసం సాధువుల నేతృత్వంలో వివిధ ప్రచారాలను నిర్వహించిందని గుర్తుచేసుకున్నారు. స్వామి సోమేంద్ర శర్మ 'చాదర్పోషి' వేడుకలో, ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, ఆచార్య ధర్మేంద్ర గోరక్షపీఠంతో మూడు తరాల నుంచి మంచి అనుబంధాన్ని కలిగి ఉన్నారని చెప్పారు. భారత దేశం సనాతన ధర్మం మన 'గోమాతల రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది' అని అన్నారు. ఆచార్య జీ 1994లో ఉద్యమం ప్రారంభమైన రామమందిర కలను సాకారం చేయడానికి అంకితభావంతో కృషి చేశారు. ఫలితంగా, ఆచార్య జీ కలలుగన్న రామమందిరానికి సంబంధించిన 50 శాతానికి పైగా పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఆచార్య తన అభిప్రాయాలను నికకచ్చిగా, హేతుబద్ధంగా చెప్పేనవారని సిఎం అన్నారు. దీని వల్ల హిందూ సమాజం అతని పట్ల గౌరవం మరింత పెరిగిందని తెలిపారు. నేడు ఆచార్య జీ భౌతికంగా లేకపోయినా, ఆయన విలువలు, ఆదర్శాలు, సహకారం మనందరిలో సజీవంగా ఉన్నాయని తెలిపారు.

రామాలయం గర్భ గృహ లేదా ఆయన గర్భగుడి నిర్మాణానికి ఈ యేడాది జూన్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శంకుస్థాపన చేశారు. అయోధ్యలో రాముడి ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఆగస్టు 5, 2020న, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అప్పటి నుంచి ఆలయ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. డిసెంబర్ 2023 నాటికి ఆలయ నిర్మాణం పూర్తివుతుందని, జనవరి 2024లో జరిగే మకర సంక్రాంతి పండుగ నాటికి రాముడు విగ్రహం గర్భగుడిలో పూజలను అందుకోనున్నది. దాదాపు రూ.1,800 కోట్లు అంచనాలతో రామ మందిర నిర్మానం చేపట్టిన సంగతి విదితమే. భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నవంబర్ 9, 2019న అయోధ్యలో బాబ్రీ మసీదు ఉన్న భూమి శ్రీరాముడికి చెందుతుందని ఏకగ్రీవంగా తీర్పు వెలువరించిన సంగతి విదితమే.

## ఇతర మతాల్లోకి మారిన వారికి ఎస్సీ హోదాపై

# ముగ్గురు సభ్యుల కమిషన్



### మాజీ సిజెఐ జస్టిస్ కెజి బాలకృష్ణన్ నాయకత్వంలో ఏర్పాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు7:** క్రైస్తవం, ముస్లిం మతాల్లోకి మారిన దళితులకు ఎస్‌సి హోదా కల్పించే అంశంపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెజి బాలకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ అంశంపై విచారిస్తున్న సుప్రీంకోర్టు..మీ అభిప్రాయం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ కమిషన్‌లో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ రవీందర్‌కుమార్‌జైన్, యుజిసి మాజీ సభ్యురాలు సుష్మాయాదవ్‌ను నియమిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కమిషన్ బాధ్యతలు చేపట్టిననాటి నుంచి రెండేళ్లలో నివేదిక సమర్పించాలని గడువు విధించింది. కమిషన్ ఢిల్లీ కేంద్రంగా పని చేయనున్నది. దళితులు ఇతర మతాల్లోకి మారినపుడు కూడా ఎస్‌సిలుగా గుర్తించాలని ఇటీవల పలు డిమాండ్లు వచ్చాయి. ఈ డిమాండ్లను కొందరు వ్యతిరేకిస్తున్నారు. ఇది సంక్లిష్టమైన సామాజిక సమస్యగానేకాక, రాజ్యాంగపరమైన అంశాలతో కూడినదై ఉంది. దీనికున్న ప్రాధాన్యం రీత్యా ఎస్‌సి హోదా విషయంలో కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ 1952 కింద కచ్చితమైన అధ్యయనం జరగాల్సి ఉంది. దాంతో, ఈ చట్టంలోని సెక్షన్ 3 కింద కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారశాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. అధికరణం 341 కింద రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పొందుపరిచిన మతాల్లోకి కాకుండా ఇతర మతాల్లోకి మారినపుడు ఎస్‌సి హోదా కల్పించవచ్చునా..? లేదా..? అనే అంశాన్ని ప్రధానంగా ఈ కమిషన్ పరిశీలిస్తుంది.

దళిత క్రిస్టియన్లు.దళిత ముస్లింలకు ఎస్‌సి హోదా కల్పించే అంశంపై ఈ నెల 11న సుప్రీంకోర్టులో విచారణ జరగనుండగా..కేంద్రం కమిషన్ ఏర్పాటు చేసింది. ఇప్పటివరకూ అమలులో ఉన్న ఉత్తర్వుల ప్రకారం హిందు, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారిని మాత్రమే ఎస్‌సిలుగా గర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అనే స్వచ్ఛంద సంస్థ..ఇతర మతాల్లోకి మారిన ఎస్‌సిలకు కూడా ఆ హోదా ఇవ్వాలని కోరుతూ 2004లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1994, మృతులు 6

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,06,460

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 1994 కేసులు నమోదయ్యాయి. 6 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,06,460కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,47,344 మంది కోలుకోగా 30,362మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,754కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,23,453కి చేరగా, 79,72,580మంది వరకు కోలుకున్నారు. 1,48,350మంది ప్రాణాలు కోల్పోయారు.



## శివలింగానికి కార్బన్ డేటింగ్ కేసు తీర్పు 11కు వాయిదా

**వారణాసి, అక్టోబరు7:** జ్ఞానవాపి మసీదు కేసులో బయటపడిన శివలింగానికి కార్బన్ డేటింగ్ నిర్వహించాలంటూ హిందూ మహిళలు వేసిన పిటిషన్‌పై తీర్పును వారణాసి కోర్టు ఈ నెల 11కు వాయిదా వేసింది. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు దీనిపై తీర్పు వెల్లడి స్తామని కోర్టు తెలిపింది. కోర్టు ఆదేశాలతో మసీదు ఆవరణలో వీడియో సర్వే జరపగా..అందులో శివలింగం బయటపడిందని హిందూవర్గాలు చెబుతున్నాయి. అయితే, అది శివలింగం కాదని, ఫౌంటెన్ అని ముస్లిం వర్గాలు వాదిస్తున్నాయి. ఈ క్రమంలో శివలింగానికి కార్బన్ డేటింగ్ జరిపించాలని సెప్టెంబర్ 12న ఐదుగురు హిందూ మహిళలు ఒక పిటిషన్ వేశారు. కార్బన్ డేటింగ్ అనేది శాస్త్రీయ ప్రక్రియ. పురావస్తుశాఖ ద్వారా ఈ ప్రక్రియ జరిపిస్తే శివలింగం ఏకాలం నాటిదో తెలుస్తుందని వారు తమ పిటిషన్‌లో సూచించారు. దీనిని జ్ఞానవాపి మసీదు కమిటీ అంజుమన్ ఇంతేజామియా వ్యతిరేకించింది. కాగా, దేవతా విగ్రహాల నిత్య పూజ కు అనుమతించాలన్న దావా విచారణా ర్హ మని ఇప్పటికే కోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# ఒకేరోజు నాలుగు చోట్ల అంతరిక్ష వారోత్సవాలు

### - ఈ సారి పండుగలా జరుగుతున్న కార్యక్రమాలు

### - ఇతర రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు హాజరు



**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 7 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ (షార్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఒక్కరోజే మూడు రాష్ట్రాల్లోని నాలుగు చోట్ల వారోత్సవాలను ప్రారంభించారు. ఏపీలోని గుంటూరులో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం ఉదయం అంతరిక్ష వారోత్సవాలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో షార్‌లోని ఎస్‌ఓఎస్‌ఇ డిప్యూటీ డైరెక్టర్ రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమిళనాడులోని వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) కళాశాలలో మొదలైన అంతరిక్ష వారోత్సవాలకు భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. అక్కడ పలువురు అధికారులతో పాటు షార్‌లో వీఏఎల్ఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ హామీద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెన్నైలోని హిందుస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్) కళాశాలలో అత్యంత కోలాహలంగా మొదలైన అంతరిక్ష వారోత్సవాలను అక్కడి ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు కూడా హాజరై తిలకించారు. ఇక్కడ షార్ అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకటరామన్ పాల్గొని అంతరిక్ష విజయాల గురించి మాట్లాడారు. పుదుచ్చేరిలోని కరైకల్‌లో అక్కడి ఇన్‌ఛార్జ్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించి ప్రసంగించారు. అక్కడి స్పోర్ట్స్ స్టేడియంలో సుందరంగా రూపుదిద్దిన ప్రాంగణాన ఈ ఉత్సవాలు మొదలయ్యాయి. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పుదుచ్చేరి వెళ్లి అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొనడమే కాకుండా షార్ అభివృద్ధిపై, భవిష్యత్ ప్రయోగాలపై ప్రసంగించారు. మొత్తంమీద ఒకేరోజు నాలుగు చోట్ల అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభించడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో ప్రముఖులను ఆహ్వానించి ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్ష విజ్ఞానం గురించి ఎక్కువమందికి చేరవేసే కార్యక్రమంలో విజయం సాధించారు. తిరుపతి జిల్లా తిరుచానూరులోనూ విడిపై స్కూల్‌లో అంతరిక్ష విజ్ఞానాన్ని తెలియజేసే మొబైల్ వాహనాన్ని శాస్త్రవేత్తలు ప్రారంభించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 10 వరకు కొనసాగనున్నాయి.

## మెక్సికోలో దుండగుల కాల్పులు పట్టణ మేయర్ సహా 20మంది మృతి

**మెక్సికో సిటి, అక్టోబరు7:** మెక్సికోలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. అక్కడి శాన్ మిగ్యుల్ టోటోలాపాన్ పట్టణంలోని సిటీహాల్‌లో దుండగులు జరిపిన కాల్పుల్లో 20మంది చనిపోయారు. హత్యకు గురైనవారిలో పట్టణ మేయర్ కాన్రాడో మెండోజా, ఆయన తండ్రి, మాజీ మేయర్ జువాన్ మెండోజా కూడా ఉన్నారు. బుధవారం అధికారులతో మేయర్ సమావేశం నిర్వహిస్తున్న సమయంలో వారిపై కాల్పులు జరిగాయి. చెల్లాచెదురుగా పడిపోయిన మృతదేహాలతో సిటీహాల్ రక్తసిక్తంగా మారింది. తూటాలు తాకి గోడలకు రంధ్రాలు పడ్డాయి.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

**శంషాబాద్ అక్టోబర్ 7,ప్రభాత వార్త :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రెండు వేరు వేరు కేసుల్లో కస్టమ్స్ అధికారులు మూడు కోట్లకు పైగా విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ సంఘటన శుక్రవారం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో చోటు చేసుకుంది.ఈకే-524 విమానంలో దుబాయ్ నుండి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద దొంగచాటుగా తరలిస్తున్న బంగారం ఉన్నట్లు పక్కా సమాచారంతో కస్టమ్స్ అధికారులు వల్ల పన్ని వారిని పట్టుకున్నారు.వారి వద్ద రెండు కిలోల 800గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.24 బంగారు కడ్డీలను వారి వద్ద లభించింది.ఈ బంగారం విలువ కోటి 47 లక్షల 28 వేల రూపాయలు ఉంటుంది.నింది తులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మరో కేసులో ఈ కే-528 విమానంలో దుబాయ్ నుండి వచ్చిన ప్రయాణికుల వద్ద భారీ ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.వీరి వద్ద 4,895 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.దీని విలువ రెండు కోట్ల యాభై ఏడు లక్షల 47 రూపాయలు ఉంటుందని తెలిపారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 8న శనివారం సికింద్రాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07439 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం రాత్రి 10:35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07440 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 9న ఆదివారం రాత్రి 8:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 7:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన, పాలకొల్లు, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 8న శనివారం సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరే నెంబర్ 07469 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి శనివారం రాత్రి 8:05 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 9:00 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి ప్రయాణంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07470 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11న మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 8:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో జనగాం, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్,డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలిబాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 11న మంగళవారం హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్‌కు ఈనెల 12 బుధవారం బయల్దేరే నెంబర్ 07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 5:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లకు సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం(డోన్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 10న సోమవారం సికింద్రాబాద్ నుంచి కటక్ వెళ్లే నెంబర్ 07479 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి రాత్రి 8:25 గంటలకు బయల్దేరి మంగళవారం సాయంత్రం 5:35 సాయంత్రం 6:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాల గూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్ల కోట, తుని, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



## రాహుల్ యాత్రకు సంఘీభావం తెలిపిన జర్నలిస్ట్ గౌరీలంకేశ్ కుటుంబసభ్యులు

**బెంగళూరు,అక్టోబరు7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దివంగత సీనియర్ జర్నలిస్ట్ గౌరీలంకేశ్ కుటుంబసభ్యులు సంఘీభావం తెలిపారు. శుక్రవారం రాహుల్‌తోపాటు గౌరీ తల్లి ఇందిరా లంకేశ్, సోదరి కవితా లంకేశ్ యాత్రలో పాల్గొన్నారు. గౌరీలాంటి ఎందరినో తన యాత్ర ప్రతిబింబిస్తోందని, ప్రజావాణిని అణచడం ఎవరివల్లా కాదని రాహుల్ ఈ సందర్భంగా ట్వీట్ చేశారు. ప్రస్తుతం కర్నాటకలో రాహుల్ యాత్ర కొనసాగుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం మాండ్యా జిల్లాలో యాత్ర సందర్భంగా గౌరీ కుటుంబసభ్యులు రాహుల్‌తో కలిసి నడిచారు. 2017 సెప్టెంబర్ 5న దక్షిణ బెంగళూర్‌లోని తన నివాసంలో గౌరీ హత్యకు గురయ్యారు. మోటార్ సైకిల్‌పై వచ్చిన ఆగంతకులు ఆమెపై కాల్పులు జరిపి హత్యగావించారు. ఆమె హత్యపై దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆ సమయంలో కర్నాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గౌరి హత్యపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేసింది. 'గౌరీ లంకేశ్ సత్యం, ధైర్యం,స్వేచ్ఛ కోసం నిలబడ్డారు.

# ఐక్యరాజ్యసమితిలోలో చైనా వ్యతిరేక ఓటుకు భారత్ దూరం

**చైనా, అక్టోబరు 7:** భారత్-చైనా సరిహద్దుల్లో నెలకొన్న వివాదాల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య దూరం అంతకంతకూ పెరుగుతూ పోయింది. చివరికి తాజాగా జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులోనూ భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పలకరించుకునేందుకు కూడా ఇష్టపడలేదు. కానీ భారత్ మాత్రం ఐక్యరాజ్య సమితిలో చైనాకు ఓ మేలు చేసింది. చైనాలోని జిన్‌జియాంగ్ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘనపై చైనాకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితిలో ఓటు వేసేందుకు భారత దేశంతో పాటు 10 ఇతర దేశాలు నిరాకరించాయి. అలాగని సమర్థించలేదు. దూరంగా ఉండిపోయాయి. 2017 నుంచి జిన్‌జియాంగ్‌లో ఉయ్ ఘర్‌లు, కజఖ్‌లు, ఇతర ముస్లిం మైనారిటీలపై చైనా అణిచివేతపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే చైనా మాత్రం దీన్ని ఉగ్రవాదంపై పోరు పేరుతో కొనసాగిస్తోంది. చైనాలోని ఉయ్ ఘర్ ముస్లింలపై దాడులకు సంబంధించి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం ఓటింగ్ నిర్వహిస్తోంది.

### పశ్చిమ దేశాలకు షాక్

ఇందులో భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ పాల్గొనాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో భారత్ సహా 11 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని సంచలన నిర్ణయం తీసుకున్నాయి. పశ్చిమ దేశాలు చైనాలో ముస్లింలకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగంలో తీర్మానం ప్రవేశపెట్టాయి. కెనడా, డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, నార్వే, స్వీడన్, యుకే, యుఎస్‌లతో కూడిన కోర్ గ్రూప్ దీన్ని సమర్పించింది. ఉయ్ ఘర్ ముస్లింలపై మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై చర్చకు మద్దతునిచ్చేందుకు దేశాలు ప్రయత్నించగా, కేవలం 17 మంది సభ్యులు మాత్రమే అనుకూలంగా ఓటు వేశారు. చైనా, పాకిస్థాన్, నేపాల్ సహా 19 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. భారత్, బ్రెజిల్, మెక్సికో, ఉక్రెయిన్‌తో పాటు 11 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. దీంతో ఈ తీర్మానం వీగిపోయింది.

# పుతిన్ బెదరింపులు జోక్ కాదు! అమెరికాకు మరోసారి అణు ముప్పు: జో బైడెన్

### 1962 క్యూబా మిస్సైల్ సంక్షోభాన్ని గుర్తు చేసిన అమెరికా అధ్యక్షుడు

**వాషింగ్టన్, అక్టోబరు7:** 1962లో క్యూబా మిస్సైల్ సంక్షోభం తర్వాత తమ దేశం ఈస్థాయి అణు అంతిమపోరు (ఆర్మగెడ్డన్) ముప్పు చూడలేదని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన గురువారం మాన్‌హట్టన్‌లో డెమోక్రటిక్ పార్టీ విరాళాల సేకరణ సందర్భంగా ప్రసంగించారు. ఉక్రెయిన్‌ను ఆక్రమించాలనే లక్ష్యంతో పుతిన్ చేస్తున్న అణు బెదిరింపులు ఏమాత్రం హాస్యాస్పదం కాదని బైడెన్ అన్నారు. తమ దేశానికి రష్యా వల్ల ముప్పు ఉన్నదంటూ బైడెన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఈ సందర్భంగా ఆయన వాడిన 'ఆర్మగెడ్డన్' అనే పదానికి విస్తృతార్థం ఉంది. 'ఆర్మగెడ్డన్' అంటే ప్రపంచంలో జరిగే చివరి యుద్ధం అని అర్థం. ఈ సందర్భంగా పుతిన్ మరో విషయాన్ని కూడా గుర్తు చేశారు. అది 1962నాటి క్యూబా మిస్సైల్ సంక్షోభం. ఆ రోజుల్లో రష్యాకు మిత్ర దేశమైన క్యూబా అమెరికాకు అత్యంత సమీపంలో ఉన్న విషయం గమనార్హం. ఆ ప్రాంతంలో ఆ సమయంలో అమెరికాను లక్ష్యంగా చేసుకొని అణు క్షిపణులను రష్యా మోహరించింది. అందుకే ఆ తర్వాత అలాంటి మరో ముప్పును రష్యా నుంచి అమెరికాకు పొంచి ఉన్నదని బైడెన్ అన్నారు. ఉక్రెయిన్‌లో ఆక్రమించిన భూభాగాలను కాపాడుకునేందుకు తనకు ఉన్న దారులన్నీ మూసుకుపోతే అణుదాడికీ సిద్ధమని పుతిన్ ఇప్పటికే హెచ్చరించారు. పుతిన్ వ్యాఖ్యలు కేవలం ఎత్తుగడగా ప్రయోగించే స్వల్ప ప్రమాదం కలిగించే అణ్వాయుధాలై ఉంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ, అలాంటి అణుదాడి కూడా చివరికి పూర్తిస్థాయి అణు యుద్ధానికి(మూడో ప్రపంచ యుద్ధం) దారితీసే ప్రమాదమున్నదని బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. పుతిన్ జోక్ చేయడం లేదు.

# విఆర్ఎల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**అధికారంలోకి రాగానే ఉద్యోగుల సమస్యల పరిష్కారం**

**బీహార్‌లో కెసిఆర్ మూలాలు**

**తెలంగాణ అస్తిత్వానికి సిఎం ఎసరు: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి**

**కొడంగల్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణా పదం కనిపించకుండా తెలంగాణా అస్తిత్వానికి సీఎం కేసీఆర్ ఎసరు పెట్టారని టీపీసీసీ అధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో 75 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు సంఘీభావం తెలిపారు. సమ్మె శిబిరానికి వెళ్లి వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణాకు పట్టిన పీడను వదిలించేందుకు సమయం ఆసన్నమైందని తెలిపారు. తెలంగాణా సెంటిమెంట్ పదం లేకుండా కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. ఉద్యమ సమయంలో ఉద్యోగులు, సకల జనులు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేస్తేనే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. అలాంటి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసి వారి ఉసురు తీసుకున్నారని ధ్వజమెత్తారు. ఉద్యో గులకు భద్రత లేదని, కార్మికులకు గౌరవం లేదన్నారు. నీళ్లు, నిధులు నియా మకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణాలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని పేర్కొన్నారు. రెవెన్యూ, విద్యుత్, సింగరేణీ, ఆర్టీసీ, వీఆర్ఓ, వీఆర్ఏల సంఘాలు ఆందోళన చేస్తున్నా పాలకులకు పట్టింపు లేదన్నారు. ప్రతిపక్షం లేకుండా చేస్తు ఇష్టానుసారంగా రాష్ట్రాన్ని దోచుకుంటు న్నారని దుయ్యబట్టారు. దోపిడి, అక్రమాలు, అవినీతి రాజ్యమేలు తోంద న్నారు. రాజకీయ లబ్ది కోసం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ద పాలన మీద లేదన్నారు. కేసీఆర్ మూలాలు బీహార్‌లో ఉన్నాయన్నారు. తెలంగాణా పరువు తెలంగింది బీహార్ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారని ఎద్దేవా చేస్తున్న కేసీఆర్ కుటుంబానికి కాలం చెల్లిందని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగుల సమస్యలను పరిష్కార స్వామిని హామీ ఇచ్చారు. ఉద్యోగులంతా ఏకమై కేసీఆర్‌ను ఇంటికి పంపాలన్నారు. కేసీఆర్ ఉద్యోగం ఊడితేనే రాష్ట్రానికి మేలు చేకూరుతుందన్నారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ వీఆర్ఏ లకు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ ఉద్యోగులతో పెట్టు కున్న ఏ ప్రభుత్వాలు బతికి బట్టకట్టిన దాఖలాలు లేవన్నారు. వాళ్ళు సాధన కోసం సమ్మె చేపట్టిన వీఆర్ఏలు మనస్తాపంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ఈ ప్రభుత్వానికి కనికరం లేదని, ఆత్మహత్యలకు పాల్పడకుండా మనోధైర్యంతో హక్కుల సాధనం కోసం వీఆర్ఏలు గట్టిగా కొట్లాడాలని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. తక్షణమే వీఆర్ఏల సమస్యలపై మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తు సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఎండీ. యుసుఫ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, కొడంగల్ నయ్యూం, సోమశేఖర్, దాము, ఆనంద్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, దేశ్యానాయక్, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొ న్నారు. అనంతరం మండల పరిధిలోని హస్నాబాద్‌లో విలేక రులతో మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి తన హయంలోనే జరిగిందన్నారు. విద్య, వైద్యం, రవాణా, విద్యుత్, సాగునీరు, తాగునీరుకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. కొడంగల్ నియోజక వర్గంలో కొత్తగా నిర్మించిన అన్ని ప్రభుత్వ భవనాలను తానే మంజూరీ చేయించినట్లు చెప్పుకొచ్చారు.



విఆర్ఎల సమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

## దోస్త్ స్పెషల్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు 11వ తేదీ వరకు పొడిగింపు

**వెబ్ ఆప్షన్లకు అవకాశం.. 13న సీట్ల కేటాయింపు**

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిగ్రీ మొదటి సంవత్స రంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్ట్ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 11 వరకు గడువును పొడిగించారు. ఈ నెల 11 వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటూ.. వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించినట్టు కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిట్టల్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం తో రిజిస్ట్రేషన్ గడువు ముగియనుండటంతో.. దసరా సెలవుల్లో విద్యార్థులు ఇళ్ల దగ్గర ఉండటంతో దరఖాస్తు గడువును పెంచుతున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. 11 వరకు దరఖాస్తు చేసుకొని వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకు సీట్ల కేటాయింపును ఈ నెల 13న చేపట్టనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 13 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని.. అలాగే సెల్ఫ్ రిపోర్ట్ చేసిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు. ఇప్పటికే దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియను మూడు విడతల్లో చేపట్టగా.. స్పెషల్ ఫేజ్‌లో అక్టోబర్ 1 నుంచి 7 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించగా.. దానిని కాస్త ఇప్పుడు 11 వరకు పొడిగించారు. రాష్ట్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో సుమారు 1058 డిగ్రీ కాలేజీల్లో 4.60 లక్షల వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఇప్పటి వరకు దోస్త్ ద్వారా నిర్వహించిన 3 విడతల అడ్మిషన్ల ప్రక్రి యలో 1.63 లక్షల మంది కాలేజీల్లో చేరినట్టు అధికారులు తెలిపారు.



## టిఎస్ఐఐసి చైర్మన్‌గా బాలమల్లు పదవీకాలం మరో మూడేళ్లు పొడిగింపు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్(టిఎస్ఐఐసి) చైర్మన్‌గా కొనసాగుతున్న గ్యాదరి బాలమల్లు పదవి కాలాన్ని మరో మూడు సంవత్సరాలు సిఎం కెసిఆర్ పొడగించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌ను శుక్రవారం ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తనకు టిఎస్ఐఐసి చైర్మన్‌గా తిరిగి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతనంగా అనరోబిక్ కంపోస్ట్ ఎరువు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ, భూమి సారాన్ని కాపాడేందుకుగాను రసాయన ఎరువులకు ప్రత్యమ్నాయంగా పర్యా వరణ హిత సేంద్రీయ ఎరువులను మరింత చేరువ చేసేలా యాక్సిలరేటెడ్ అనరోబిక్ కంపోస్ట్ (ఏఏసీ) ఎరువును అందుబాటులోకి తీసుకొచ్చారు. హైదరాబద్‌లోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండన ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్)-ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి)కి చెందిన శాస్త్రవేత్తలు దీనికి రూపకల్పన చేశారు. ప్రస్తుతం ఎరోబిక్, వర్మీ కంపోస్టింగ్ అనే రెండు విధానాల్లో సేంద్రీయ ఎరువును తయారు చేస్తుండగా, ఈ పద్ధతిలో వాతావరణం కలుషితం అయ్యే వాయు వులు వెలువడటం, దుర్వాసనతో వంటి సమస్యలు ఏర్పడు తున్నాయి. వీటికి చెక్ పెట్టేలా నూతన సేంద్రీయ ఎరువుల విధానాన్నిన అందుబాటులో తెచ్చారు. యాక్సిలరేటెడ్ అనరోబిక్ కంపోస్ట్ విధానంలో గాలి లేకుండానే కంపోస్ట్ ఎరువును తయారు చేస్తారు. దీనివల్ల ఎలాంటి దుర్వాసన కూడా వెలువ డదు. ఈ ఎరువును తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వినియో గిస్తోంది. ఈనామ్ విధానం అమల్లో ఉన్న 46 వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఈ తరహా ప్లాంట్లను నెలకొల్పాలని అధికారులు నిర్ణయించారు.



మహేశ్వర్‌రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

**మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** ప్రశ్నించే గొంతు నొక్కేస్తారా.. అమాయ కులపై అక్రమంగా కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అంటూ మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. దళితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ తరపున పోరాడుతామని బాధితులకు హామీనిచ్చారు. శుక్రవారం దళితబంధు అక్రమాలపై స్థానిక మంత్రి నర్సాపూర్ జి మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో దళితులపై పరుష పదజాలం ఉపయోగించిన నేపథ్యంలో ఆయన తన నివాసంలో దళిత దండోరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. దళితులపై పరుష పదజాలం ఉపయోగించిన స్థానిక మంత్రి వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దళితబంధు అందజేయాలని డిమాండ్ చేశారు.

**ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారు...**

నర్సాపూర్ జిల్లా మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో హాజరైన స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దళితులపై పరుషపదజాలం ఉపయోగించడం ఎంతవరకు సమం జసమని మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. దళితబంధు నాకు ఎందుకు ఇవ్వరని ఒక దళితమహిళ నిలదీస్తే అక్రమంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని మంత్రిపై మండిపడ్డారు. తన సొంత గ్రామంలో దళితులు అందరికి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, దళితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన హెచ్చరించారు.

## నగరంలో 90 కిలోమీటర్ల సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ నగరంలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు జిహెచ్ ఎంసి ప్రణాళిక చేస్తుంది. ప్రధానంగా రవాణా వ్యవస్థ, జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కనీస వసతుల కల్పనకు వినూత్న ఆలోచనలకు సృజనాత్మకత జోడించి విభిన్న కోణాలతో ప్రజలకు సౌకర్యాలు కల్పిం చేందుకు జిహెచ్‌ఎంసి కీలక పాత్ర పోషిస్తుంది. పారిశ్రామిక అభివృద్ధితో ఉపాధి కల్పనకు పెరుగుతున్న దృష్ట్యా వాహనాల ప్రవాహం ఎక్కువగా ఉండే ఆవశ్యకతను ముందుగానే గుర్తించి జంక్షన్ల అభివృద్ధి, మెరుగుదల చేయడం సుందరీకరణ పనులు చేపట్టారు. అంతేకాకుండా సిగ్నల్ ఫ్రీ రవాణా వ్యవస్థ పటిష్టంచేశారు. ప్రజల వాతా వరణ కాలుష్యం లేకుండా పర్యావరణ పరిరక్షణ కోసం అనేక రకాల వైవిద్యమైన పేర్లతో మొక్కలను పెంచడం ద్వారా నగరంలో 147 శాతం అటవీ విస్తీర్ణం పెరిగిన విషయం అందరికి తెలిసిందే. నగరంలో సుమారు 709 కిలోమీటర్ల నాలుగులైన్లు అంతకంటే ఎక్కువగా వెడల్పుగల రోడ్లు ఉన్నాయి. సిఆర్ఎంపి ద్వారా రోడ్లను చేపట్టి మెరుగైన రవాణా వ్యవస్థను పటిష్టం చేయడం జరిగింది. ఈ రోడ్లలో అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ప్రస్తుత బిజి ప్రపంచంలో శారీరక మానసిక ఒత్తిడిని తగ్గింపు, శారీరక దృఢత్వం పెరిగే విధంగా నగర ప్రజలకు మెరుగైన సైక్లింగ్ వ్యవస్థను ఏర్పాటుకు జిహెచ్ఎంసి పరిధిలో పలు ప్రాంతాల్లో రాష్ట్ర మున్సిపల్ శాఖ ఐటి మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు.

**మౌలిక వసతులకు పెద్దపీట: మేయర్ గద్వాల విజయలక్ష్మి**

భవిష్యత్తులో హైదరాబాద్ నగరంను విశ్వనగరంగా ఎదుగుతున్నందున ప్రజలకు అన్ని వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. మౌలిక వసతులతో పాటు ప్రజల శారీరక మానసిక ఒత్తిడిని తగ్గించడం కోసం సైక్లింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. నగర వ్యాప్తంగా ప్రజలకు అనువైన 90కిలోమీటర్ల మేర పర్మినెంట్, తాత్కాలికంగా ప్రతిపానదలు చేసినట్లు తెలిపారు. సైక్లింగ్ ట్రాక్ వలన నగరానికి మంచి జరుగుతుందని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి అన్నారు.

# తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తాం

- దేశంలో అత్యంత ధనవంతుడైన నేత కెసిఆర్
- కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి: వైఎస్ షర్మిల
- విచారణ జరిపించాలంటూ సిబిఐకి వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో తాము ఒంటిరిగా పోటీ చేస్తామని, ఏ పార్టీ పొత్తు పెట్టుకోమని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లా డారు. అంతకుముందు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపించాలని ఢిల్లీలో సిబిఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిఐజి ర్యాంకు అధికారితో విచారణ జరిపిస్తామని సిబిఐ డైరక్టర్ హామి ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. షర్మిల మాట్లాడుతూ బిజెపి రైటిస్ట్ పార్టీ అన్నారు. తెలంగాణలో ఏ పార్టీ పట్ల ప్రజలు సంతృప్తిగా లేరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి రాష్ట్రా నికి మాత్రమే పరిమితం కాదన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర ఫైనాన్స్ సంస్థ నుంచి నిధులు వచ్చాయన్నారు. డిఐజి లెవల్ స్థాయి అధికారితో విచారణ జరిపించాలని సిబిఐ డైరక్టర్‌ను కోరామన్నారు. వైఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వ్యయం రూ.38 వేల కోట్లయితే, కెసిఆర్ సిఎం అయిన తరువాత ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 1.20లక్షల కోట్ల ఖర్చు పెట్టారు. ఓ సంస్థకు టెండర్లు అప్పగించే క్రమంలో అనేక రూల్స్, క్లాజులు అతిక్రమించారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులన్ని ఒకే సంస్థకు అప్పగించారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడినా కాపాడుతున్నారన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీకి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయన్నారు. ఒకప్పుడు స్కూటర్ లేని కెసిఆర్ ప్రస్తుతం విమానం కొంటున్నారన్నారు. దీనికి డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయన్నారు. కెసిఆర్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదు. తక్షణమే ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకో వాలన్నారు.

## కాళేశ్వరం గోదావరిలో ఇద్దరు యువకుల గల్లంతు

**దుర్గమాత విగ్రహ నిమజ్జనంవేళ విషాదం**

**మహదేవపూర్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ పూర్ మండలంలోని కాళేశ్వరంలో గల త్రివేణి సంగమ గోదావరి నదిలో ఇద్దరు యువకులు గల్లంతైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. హైదరాబాద్ రాం నగర్‌కు చెందిన వినోద్, పవన్‌లు దుర్గమాత నిమజ్జనం కోసం అందరితో వచ్చి త్రివేణి సంగమ గోదావరి నదిలో ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. సుదూర ప్రాంతమైన హైదరాబాద్ రాంనగర్‌కు చెందిన జై దుర్గాభవాని కమిటీ వారు దుర్గమాత ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి కాళేశ్వరం తీసుకువచ్చారు. కాగా గోదావరిలో పుణ్యస్నానాలు చేస్తుండగా ప్రమావవాత్తు మునిగిపోయి విగత జీవులైన సంఘటన కాళేశ్వరంలో చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు గోదావరి ప్రాంతానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. కాళేశ్వరం పోలీసులు జాలరుతో గాలింపు చర్యలు చేపట్టగా కొండ్లకోయ వినోద్ కుమార్(19) మృతదేహం లభ్యం కాగా వెలికి తీశారు. బోర్ల పవన్(21) కోసం గాలింపు చర్యలు చేపట్టినా కానీ లభ్యం కాలేదు. చీకటి కావడంతో జాలరులు గాలింపు చర్యలను నిలిపవేశారు. పవన్ ఆచూకి కోసం నేడు ఉదయం మళ్లీ గాలింపు చర్యలు చేపడుతామని పోలీసులు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. వినోద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్‌లోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. దీంతో గోదావరి తీరం ఇద్దరు యువకుల సంఘటనతో శోకసంద్రంలో మునిగిపోయింది. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

# అసైన్డ్ భూములను కబ్జా చేస్తోన్న సిఎం

- తాగుబోతుల దేశంగా మార్చడానికి బిఆర్ఎస్ ఏర్పాటు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**నర్సాపూర్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** అసైన్‌మెంట్ భూములను కబ్జాచేస్తు పేదల భూములను గుంజుకుంటున్నారని అదేవిధంగా దేశాన్ని తాగుబోతుల దేశంగా మార్చడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశాడని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజెందర్ సిఎం కెసిఆర్ పై ఘాటు విమర్శలు చేశారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్‌తోపాటు వందలాది మంది టిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపిలో చేరుతున్న క్రమంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభ స్థలాన్ని సందర్శించి సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం నర్సాపూర్‌లోని ఓ ప్రైవేటు పంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఈటెల రాజెందర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ అసైన్‌మెంట్ ప్రభుత్వ భూములు గుంజుకొని పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని మభ్యపెట్టి బడా పారిశ్రామిక వేత్తలకు కెసిఆర్ అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో60 వేల కోట్ల రూపాయిల ప్రభుత్వ భూములను గుంజుకున్నాడని తెలిపారు. అసైన్ మెంట్ భూములను గుంజుకొని పేద ప్రజల కళ్ళల్లో కారం కొట్టి పెద్దల పాలు చేస్తున్నాడని అన్నారు. అంతేగాక రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని గ్రామగ్రామాన బెల్టు షాప్‌లను ఏర్పాటు చేసి యువకులు మధ్యానికి బానిస కాగా తాగుబోతులుగా తయారు చేస్తున్నాడని పేర్కొంటు దీంతో యువకులు చనిపోయి వారి బార్యల పుస్తెలు తెంపుతున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు డబ్బుల మీద ఉన్న ప్రేమ ప్రజల పై లేదని ఆయన విమర్శించారు. ఇది బంగారు తెలంగాణ కాదు తాగుబోతుల తెలంగాణగా మార్చారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన పై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని ఈమేరకు ప్రజలు బిజెపి పార్టీలో చేరడానికి నర్సాపూర్, సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, గజ్వేల్, మెదక్, పటాన్‌చెరు నియోజనవర్గాల నుండి వందలాది మంది కర్యాకర్తలు ప్రజలు బిజెపి పార్టీలో చేరనున్నారని తెలిపారు. అందులో బాగంగానే నర్సాపూర్‌లో ఈ నెల 9 న బారీ భహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ భహిరంగ సభకు కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతుండగా బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈభహిరంగ సభలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్‌తోపాటు మాజీ ఎంపిపిలు, మాజీ జడ్‌పిటిసి లు, మాజీ ఎమ్మెల్యేలు, సర్పంచ్‌లుతో పాటు ప్రజా ప్రతినిధులు వందలాది మంది కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హజరై విజవంతం చేయాలని ఈటెల రాజెందర్ కోరారు. ఈకార్యక్రమంలోబిజెపి జిల్లా అధ్యక్షుల గడ్డం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ ఇంచార్జీ సింగాయిపల్లి గోపి, జిల్లా నాయకుల రామ్మోహన్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, ఓబిస మెర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేశ్‌గౌడ్, జిల్లా ప్రదాన కార్యదర్శి సంగసాని సురేశ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపాగారి చిన్న రమేశ్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ గోడ రాజెందర్, జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్ బుచ్చేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నాయకులు రమేశ్‌యాదవ్, సంజీవ్, ఆంజనేయులు, దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తదితరులు

## బోగస్ ఓట్లను చేర్పించేందుకు బిజెపి, టిఆర్ఎస్ కుట్ర

**పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్**

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల జాబితాలో బిజెపి, టిఆర్ఎస్ బోగస్ ఓట్లను జొప్పించే కుట్ర జరుగుతుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నిక కమిషనర్ రాజీవ్, రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి వికాస్‌రాజ్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలు తథ్యమని తేలిన తరువాత 1.1.2022లో ప్రకటించిన ఓటర్ల జాబితాలో ఒక పథకం ప్రకారం బోగస్ ఓట్లను జొప్పించే కుట్ర బిజెపి, టిఆర్ఎస్‌ల ద్వారా జరుగుతుందన్నారు. బూత్‌లెవల్ అధికారులు, ఈఆర్ఓలు తూతూమంత్రంగా పరిశీలన జరిపి బోగస్ ఓట్లను చేర్చడానికి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపికి, టిఆర్ఎస్‌లకు సహకరించే కుట్ర జరుగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తరుపున ఒక బృందాన్ని పంపించి ఈ దరఖాస్తులను పరిశీలించాలి. ఆ తరువాతే వాటిపై ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు.

# ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్టు చర్యలను అడ్డుకోవాలి

- ప్రజలు ఏమి తినాలో కాషాయదళం నిర్ణయిస్తోంది!
- సిపిఐ సదస్సులో మేధావులు, కవులు, కళాకారుల ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** దేశంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ శక్తుల ఫాసిస్టు చర్యలను అడ్డుకోకపోతే భవిష్యత్ భావ ప్రకటన స్వేచ్ఛతోపాటు అనేక హక్కులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని పలువురు మేధావులు, కవులు, కళాకారులు హెచ్చరించారు. దేశాన్ని ప్రమాద పరిస్థితుల్లోకి నెడుతున్న శక్తుల ప్రచారానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితంగా చైతన్య వంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీని అడ్డుకునేందుకు ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని, అందుకు కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు కధనరంగంలోకి దిగాలని కోరారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి అధ్వర్యంలో దేశంలో పరిణామాలు- మేధావులు విశ్లేషణ అనే అంశంపై హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో శుక్రవారం సదస్సు ను నిర్వహించారు. సదస్సుకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహించగా.. జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. దేశంలోని ప్రజలు ఏమి తినాలో బీజేపీ నిర్ణయించే ప్రయత్నం చేస్తోందని సురవరం మండిపడ్డారు. ప్రజలు ఏమి ఆలోచించాలని.. ఏమీ ధరించాలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు నిర్ణయించేలా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఫాసిజాన్ని ప్రతిఘటించడంలో కొందరు మేధావులు మౌనంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు లొంగిపోయారని.. కానీ చాలా మంది గొంతు విప్పుతున్నారని అన్నారు. అలాంటి వారిని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సంఘటితం చేయాలన్నారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కలిసే పరిస్థితులు లేవని.. కాంగ్రేసేతర ప్రతిపక్షాలు కలవాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని సురవరం చెప్పారు. ఎన్నికలకు ముందే అవగాహనలు సాధ్యం కాదని, ఎందుకంటే ప్రతిపక్ష పార్టీల్లో ఎవరికి వారే ప్రధాని అభ్యర్థులని చెప్పారు. గతంలో యునైటెడ్ ఫ్రంట్‌లాగా ఎన్నికల తరువాత అవగాహనలు సాధ్యమన్నారు. విశాల ప్రాతిపదికన బీజేపీకి వ్యతిరేక ఫ్రంట్ ఏర్పాటుకు అవసరమైన ప్రాతిపదికన ప్రజాపోరాటాల ద్వారానే సాధ్యమన్నారు. ఇందులో వామపక్షాలు ప్రధాన పాత్ర పోషించాలని సురవరం సుధాకర్‌రెడ్డి సూచించారు. ప్రజలను యంత్రాలుగా మార్చి, వారే ప్రభుత్వాలకు సమ్మతి ఇచ్చే విధంగా జరుగుతున్న పరిణామాలను ఇప్పుడు కాకపోతే ఎప్పటికీ ఆపడం సాధ్యం కాదని ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్ అన్నారు. ఫాసిజంలో సామాన్యులపై జరిగే దుర్మార్గానికి వారే సమ్మతిని ఇస్తారని తెలిపారు. సంస్కృతి పేరుతో ఏమీ చేయని బీజేపీ ప్రజలను దోపిడీ చేసే సంస్కృతిని తీసుకొచ్చిందని ప్రజాగాయకులు గద్దర్ ఆందోళన వ్యక్తం చేశారు. సంస్కృతీ విప్లవం మాత్రమే దోపిడీ సంస్కృతిని, బీజేపీని ఓడిస్తుందన్నారు. ప్రజల భావాల్లో విప్లవాన్ని తీసుకురావాలన్నారు.




## తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

**పిసిసి రాష్ట్ర కార్యదర్శి, శేర్ నర్సారెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. దీనివల్ల నిరుపేద, మద్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు రూ.3200కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బకాయిలు ఉండడంతో ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాలు, నిరుపేద విద్యార్థులను ఫీజులు చెల్లించాలంటూ తీవ్రంగా వేధిస్తున్నాయన్నారు. కోర్సు పూర్తయిన తరువాత విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి వెళ్లడం కోసం తమ సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యాలు చెబుతున్నాయని, ఈ కారణంగా నిరుపేద విద్యార్థులు, ఉన్నత చదువులకు వెళ్లలేక తమ చదువులను మద్యలోనే ఆపివేస్తూ తీవ్ర మానసిక ఆవేదనకు గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో బిటెక్, బిఈ, ఎంబిఏ, తదితర కోర్సులను పూర్తిచేసినప్పటికీ విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లను ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోని ఉమ్మడి రాష్ట్రంలో ఇంజనీరింగ్, మెడిసిన్, డిగ్రీ, తదితర ఫీజులకు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించలేదన్నారు. రాష్ట్రప్రభుత్వ తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేకపోతే విద్యార్థుల మద్దతును కూడగట్టి ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామన్నారు.

# పాక్‌లో ఆరుగురు భారత ఖైదీల మృతి

## వారంతా శిక్ష పూర్తి చేసుకున్నవారే



**న్యూఢిల్లీ, అక్టోబరు 7 :** గత 9 నెలల వ్యవధిలో పాకిస్థాన్‌లో భారత్‌కు చెందిన ఆరుగురు ఖైదీలు చనిపోవడం ఆందోళనకరమని కేంద్ర విదేశాంగశాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి అన్నారు. మృతుల్లో ఐదుగురు మత్స్యకారులని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని పాకిస్థాన్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. చనిపోయినవారంతా ఇప్పటికే పాకిస్థాన్‌లో శిక్ష పూర్తి చేసుకున్నవారని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితి ఆందోళనకరమన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న భారత ఖైదీలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఆ దేశ అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్(పిఓకె)లో ఇటీవల పాకిస్థాన్‌లోని అమెరికా రాయబారి డొనాల్డ్ బ్లోమే పర్యటించడంపై అభ్యంతరం తెలిపామన్నారు. పిఓకెలో ఆయన సమావేశాలు నిర్వహించడం పైనా అమెరికాకు అభ్యంతరాలు తెలిపామన్నారు.

# దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న లంపీ వైరస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** నిర్మల్ జిల్లాలో లంపీ స్కిన్ వైరస్ కలకలం రేపుతోంది. భైంసా మండలంలో 22 పశువులకు లంపీ స్కిన్ వైరస్ సోకినట్లు నిర్ధారించారు. టాక్లి,బాబుల్ గాం, కమోల్‌తో పాటు భైంసా పట్టణంలో కూడా పశువులకు లంపీ స్కిన్ వైరస్ సోకింది. ఇందులో 20 పశువులు కోలుకోగా... మరో రెండు పశువులకు అధికారులు వైద్యం అందిస్తున్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈ వైరస్ వేగంగా విస్తరిస్తోంది. హర్యానా, గుజరాత్, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లో ఈ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. దీంతో రాష్ట్రంలోనూ రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యులు సూచించారు.

# కాణిపాకం ఇఒపై బదలీ వేటు

## ఇన్‌ఛార్జి ఇఒగా రాణాప్రతాప్

**విజయవాడ, అక్టోబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** కాణిపాకం ఈవోపై బదిలీ వేటుపడింది.అభిషేకం టిక్కెట్ల ధరలను నిర్దేశిత రేటు కన్నా దాదాపు కొన్ని రేట్లు అధికంగా రూ.5000లకు పంచాలని కాణిపాకం ఇన్‌చారి . ఈవో హోదాలో సురేష్‌బాబు ఉత్తర్వులు జారీ చేసారు.దీనిపై భక్తులనుంచి అభ్యంతరాలు వెల్లడయ్యాయి.దేవాదాయ శాఖ ఈ విషయంపై తీవ్రంగా స్పందించింది.శాఖాపరమైన అనుమతి లేకుండా సురేష్‌బాబు వ్యక్తిగత నిర్ణయాలతో తప్పుడు నిర్ణయం తీసుకున్నారని అభియోగవదించింది.ఆయన ఇన్‌చార్జ్ ఈవో బాధ్యతల నుంచి తప్పించింది. కాణిపాకం ఇన్‌చారి ఈవోగా కర్నూలు డిసికి రాణా ప్రతాప్‌కి అదనపు బాధ్యతలను అప్పగించింది.ఆ మేరకు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.దేవాదాయ శాఖ కమీషనర్ ఇప్పటికే బదిలీ అయిన ఈవో సురేష్ సంజాయిషీ నోటీసు ఇచ్చారు.కాణిపాకంలో అభిషేకం టిక్కెటు ధరని పెంచడానికి ప్రజాభిప్రాయం పేరుతో జారీ చేసిన ఉత్తర్వులపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు.టిక్కెట్లు దరని పెంచడం లేదంటూ ఇప్పటికే దేవాదాయశాఖ స్పష్టమైన ప్రకటన చేసిందని ఆయన తెలిపారు.సురేష్‌బాబును రాజమండ్రి ఆర్జెసీగా బదిలీ చేస్తున్నట్లు తెలిపారు.రూ.700లు నుంచి ఏకంగా రూ.5000లకు అభిషేకం టిక్కెట్ ధరను ఈవో సురేష్ తనకు తాను నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు.ఆయనపై శాఖపరమైన విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# రజాకర్స్ పేరుతో రానున్న రెండు సినిమాలు

## బండి సంజయ్ చేతుల మీదుగా ఫస్ట్‌లుక్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** నిజాం చరిత్ర నేపథ్యంలో సినిమా తెరపైకి తీసుకురానున్నట్లు తెలిసింది. సినిమా పేరును రజాకర్స్‌గా నిర్ణయించినట్లు సమాచారం. బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే సెట్స్ పైకి మూవీ వెళ్లినట్లు సినీ వర్గాలు అనుకుంటున్నాయి. అమిత్ షా సూచనలతో సినిమా నిర్మాణం పూర్తవుతుందని బిజెపి వర్గాలు వెల్లడించాయని తెలిసింది. బండి సంజయ్ చేతుల మీదుగా ఫస్ట్‌లుక్ విడుదలకు ఏర్పాట్లు చేయనున్నట్లు సమాచారం. సినిమా విషయాలను చిత్ర యూనిట్ గోప్యంగా ఉంచుతున్నట్లు వినికిడి. కాగా, రజాకర్స్ ఫైల్స్ పేరుతో మరో సినిమాకు విజయేంద్ర ప్రసాద్ కథ రెడ్డీ చేస్తున్నట్లు సమాచారం. సాధారణ ఎన్నికల నాటికి రెండు సినిమాల విడుదలకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయాలన్నీ కొద్ది రోజుల్లో తేలనున్నాయి.

# పాలపిట్టను వెంటనే వదిలేశారు

## మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** దసరా పండుగ రోజు పాల పిట్టను చూడటం కోసం ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌కు తెప్పించుకున్నారు. దీనిపై విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర పక్షిని పంజరంలో బంధించి తీసుకొచ్చిన ప్రభుత్వ సిబ్బందితో పాటు సిఎం చేసిన ఈ చర్యపై జంతు ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం పాలపిట్టను బంధించడం నేరం, కేంద్ర,రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా వైల్డ్ లైఫ్ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి వైల్డ్ లైఫ్ బోర్డు చైర్మన్‌గా కెసిఆర్ ఉన్నారు. సిఎం నిబంధనలు ఉల్లంఘించారని విమర్శలు వస్తున్నాయి. దీనిపై టిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మాట్లాడుతూ పాలపిట్టను బందించి పెట్టుకోలేదని, సిఎం కెసిఆర్ చూసిన వెంటనే వదిలేశారని పేర్కొన్నారు.

# లిక్కర్ స్కాం.. ఢిల్లీ, పంజాబ్, హైదరాబాద్‌లో మళ్లీ ఇడి దాడులు

## 35 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు.. పలుచోట్ల నగదు జప్తు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** సంచలనం రేపిన దేశ రాజధాని ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఢిల్లీ, పంజాబ్, హైదరాబాద్‌లలో మరోసారి దాడులు నిర్వహించింది. ఇప్పటికే పలుమార్లు దేశ వ్యాప్తంగా పలు నగరాలలో దాడులు నిర్వహించి పలువురు వ్యాపారుల ఇళ్లు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించిన ఈడీ శుక్రవారం మరోదఫా దాడులు చేబట్టింది. ఈసారి ఢిల్లీలోని పలు ప్రాంతాలతో పాటు పంజాబ్‌లోని అమృత్‌సర్, హైద రాబాద్‌లోని 35 నిర్దేశిత ప్రాంతాలలో సోదాలు జరిగినట్లు ఢిల్లీలో ఈడీ వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది నవంబర్ నెలలో ఢిల్లీ సర్కారు ప్రవేశపెట్టిన నూతన అ బ్కారీ విధానంలో గోల్‌మాల్ జరిగిందని ఆరోపణలు రావడం తెలిసిందే. దీంతో ఈ ఏడాది జూలై నెలలో కేజ్రీవాల్ సర్కారు దీనిని వెనక్కు తీసుకుంది. అయితే అప్ప టికే వందల కోట్ల రూపాయల నిధులు చేతులు మారాయని, దీనిపై సిబిఐ విచారణ చేయాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా సిఫార్సు చేయడం విదితమే. ఈ వ్యవహారంలో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా పాత్రను ఆయన ప్రస్తావించారు. దీని తరువాత సిబిఐ. ఈడీ వరుసగా దాడులు చేయసాగాయి.

ఢిల్లీలో మద్యం దుకాణాలకు మద్యం సరఫరా చేసిన డిస్టిల్లరీస్ కంపెనీల డైరక్టర్లు, వారి అనుచరులే లక్ష్యంగా ఈ సోదాలు జరిగాయి. ఈ క్రమంలోనే ఢిల్లీకి చెందిన 11 మంది అబ్కారీ అధికారులపై వేటు పడింది. ఇక శుక్రవారం నాడు తెల్లవారుజామున ఆరు గంటల సమయంలోనే సోదాలు మొదలు పెట్టిన ఈడీ అధికారులు రాత్రి వ రకు వాటిని కొనసాగించారు. ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఈ స్కాంలో కీలక సూత్ర ధారిగా ఇప్పటికే వెల్లడించిన సిబిఐ ఇందుకోసం ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమవడం తెలిసిందే. దీనికి సంబంధించి ఈడీ ఇప్పటికే విజయ్, హేమేంద్రు అనే ఇద్దరిని అరెస్టు చేయడం విదితమే. వీరిని విచారించగా అందులో వెలుగుచూసిన సమాచారం ఆధారంగా ఈడీ తదుపరి సోదాలను చేబట్టింది. ఢిల్లీ వరకు వస్తే ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా అనుచరుడు దినేష్ అరోర ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. దినేష్ అరోర ఖాతాలోకి మహేంద్రు కోటి రూపాయ లను బదిలీ చేసినట్లు గుర్తించిన ఈడీ అధికారులు ఈ నిధుల బదలా యింపు ఎందుకోసం జరిగిందనే దానిపై విచారణ చేయసాగారు.

లిక్కర్ స్కాంలో భాగంగానే ఈ నిధుల బదలాయింపు జరిగిందని ఈడీ భావిస్తున్నట్లు తెలిసింది. కాగా దినేష్ అరోరాపై సిబిఐ ఇప్పటికే కేసు నమోదు చేసింది. మనీష్ సిసోడియాను దినేష్ అరోరాకు నిధులు సమకూ ర్చినట్లు సిబిఐ ఆరోపిస్తోంది. ఢిల్లీ తరువాత పంజా బ్‌లోని అమృత్‌సర్‌లోనూ ఈడీ సోదాలు చేబట్టి కీలక పత్రాలను జప్తు చేసింది. హైదరాబాద్ వరకు వస్తే ఇక్కడ నాలుగుచోట్ల ఈడీ అధికారులు సోదాలు నిర్వహించా రు. జూబ్లీహిల్స్‌లోని ఒ ప్రముఖ వ్యాపారి, ఉమ్మడి ఎపి మాజీ మంత్రి ఇంటితో పాటు కార్యాలయం లో ఈడీ తనిఖీలు చేబట్టింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో రట్టయిన నిధులను సదరు మాజీ మంత్రి ఏర్పాటు చేసిన ఛానల్‌లో పెట్టుబడిగా పెట్టినట్లు ఈడీ గుర్తించింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పత్రాలను ఈడీ అధికారులు జప్తు చేశారు. దీంతో పాటు కూకట్‌పల్లి, మాదాపూర్‌లలోని మరో ఇద్దరు వ్యాపారుల ఇళ్లు, కార్యాలయాలలో నూ ఈడీ సోదాలు నిర్వహించింది.

### ఇడి దాడులు వృధా ప్రయాస.. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

ఇదిలావుండగా ఇడి దాడులపై శుక్రవారం నాడు తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ ఈ దాడులన్నీ వృధా ప్రయాసగా అభి వర్ణించారు. తమ రాష్ట్ర డిప్యూటటీ సిఎం సిసోడియాకు వ్యతిరేకంగా ఇప్పటి వరకు 500 సార్లకు పైగా తనిఖీలు చేబట్టారని, మూడు నెలలుగా 300 మంది సిబిఐతో పాటు ఈడీ అధికారులు 24 గంటలు ఇదే పనిలో వున్నారని ఆయన తెలిపారు. అయినా వారికి ఇప్పటి వరకు ఏమీ దొరకలేదని, ఇకముందు కూడా ఏమీ దొరకబో దని ఆయన వెల్లడించారు. చెత్త రాజకీయాల కోసం బిజెపి అధికారులను బలి పశువులుగా మారుస్తోందని ఆయన తెలిపారు. ట్విటర్ వేదికగా కూడా ఆయన బిజెపిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు,



శ్రీశైలం జలాశయం 1-5 గేట్ల నుంచి విడుదల అవుతున్న నీరు

# శ్రీశైలం జలాశయానికి భారీ వరద

## ఐదు గేట్లు ఎత్తివేసి నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు 7,ప్రభాతవార్త:** శ్రీశైలం గంగమ్మ చెంత జలధారలతో నాగార్జునుడి చెంతకు కృష్ణమ్మ పరవళ్లు త్రొక్కుతు ముందుకు సాగిపోతుంది. వాగులు,వంకలను సైతం కలుపుకుంటూ పరుగులిడుతుంది.ఈ జలసవ్వడులను అశ్వాదిస్తూ సందర్శకులు మంత్రముగ్దులవు తున్నారు. శ్రీశైలం జలాశయంకు ఎగువ నుండి అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు దిగువకు నీటిని సాగనంపుతు న్నారు. అదే విధంగా శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్దీ పెరుగుతుంది.ఈ నేపథ్యంలోనే శ్రీశైలం 5 రేడియల్ క్రస్టగేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తెరచిఇంజినీర్లు స్పిల్‌వే గుండా 1,39,915 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.కాగా శ్రీశైలంకు ఎగు వన ఉన్నా జూరాల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 45,763 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 42,070 క్యూసె క్కుల నీరు,హంద్రి నుండి 117 క్యూసెక్కుల నీరు మొత్తం 87,950 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తిస్థాయినీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయా నికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.8450 టియంసిలుగా నమోదు అయింది.అదేవిధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణ రాష్ట్రం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తూ అనంతరం దిగువకు 35,315 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదేవిధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తూ 30,664 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. కాగా వచ్చి చేరుతున్న వరద నీటిని అంచనా వేస్తూ జలాశయం రేడియల్ క్రస్టగేట్ల సంఖ్యను పెంచే అవకాశం ఉంది.

# గురి 2024 పైనే

≫ పడుతుందని, రెండు సీట్లు ఉన్న బిజెపి ఆలస్యంగానే కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2022 వరకు అందరికీ ఇండ్లు ఇస్తామని మోడీ చెప్పారని, కానీ ఆ హామీ నెరవేరలేదని తెలిపారు. మోడీ మాత్రం రూ.435 కోట్లతో ఇళ్లు కట్టుకుంటున్నారని కెటిఆర్ వెల్లడించారు. నైజీరియా కంటే దారుణంగా భారత్ తయారవుతోందని నివేదికలు చెబుతున్నాయని తెలిపారు. జన్‌కీ బాత్ వినరని, మన్ కీ బాత్ మాత్రమే చెబుతారని ఎద్దేవా చేశారు. సాగు దండుగ కాదు, పండుగ అని నిరూపించిన వ్యక్తి కెసిఆర్ అని స్పష్టం చేశారు. 24 గంటలు ఉచితంగా విద్యుత్ ఇవ్వొచ్చని నిరూపించారని తెలిపారు. ఫ్లోరైడ్ సమస్యను మిషన్ భగీరథతో పరిష్కరించామని చెప్పారు. గోల్‌మాల్ గుజరాత్ మోడల్ చూసి ఎనిమిదేండ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. గోల్‌మాల్ గుజరాత్ మోడల్‌ను ఎండగట్టడమే తమ వ్యూహం అని వివరించారు. దివాళాకోరు. పనికి రాని ప్రధాని మోడీ అని కెటిఆర్ విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ప్రతి రంగంలో విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. భారత్ రాష్ట్ర సమితి ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికి తాగునీరు. ఉచితంగా విద్యుత్ అందిస్తామన్నారు. ఎస్సీలను వ్యాపారవేత్తలను చేస్తామన్నారు. సెప్టెంబర్ 17న లిబరేషన్ డే అయితే ఆగస్టు 15 ఎందుకు కాదు?అని కెటిఆర్ ప్రశ్నించారు. 2024 పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తామని, మహారాష్ట్ర, కర్ణాటకలో మాకు సానుకూలంగా ఉందని, కర్ణాటకలో కుమారస్వామితో కలిసి పోటీ చేస్తామని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గిన రాష్ట్రం తెలంగాణ, ఈ మాట భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో చెప్పిందని,. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో చెప్పిందని తెలిపారు. రైతులకు ఇంత అద్భుతమైన పథకాలు రైతుబంధు, రైతు బీమా,రైతు వేదికలు,రైతు సమితీలు ఎక్కడా లేవని తెలిపారు. ఈ పథకాలతో మన రైతులు పంజాబ్, హర్యానా రైతులతో తెలంగాణ రైతులు పోటీ పడుతున్నారని తెలిపారు. హరిత విప్లంతో పంజాబ్, హర్యానా రైతులు దేశానికి అండగా ఉన్నారని,అలాంటి వారితో మన రైతులు పోటీ పడుతున్నారని తెలిపారు. తెలంగాణ సాధన పెద్ద విషయం కాదని ఎలా కొంతమందికి అనిపిస్తోందో అట్లనే... 75 ఏళ్లలో ఎవరు చేయని పని తెలంగాణలో కెసిఆర్ చేశారని, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రమని పార్లమెంట్‌లో భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఐదు దశాబ్దాలుగా తెలంగాణలో అపరిష్కృతంగా ఉన్న ఫ్లోరైడ్ సమస్యను తాము పరిష్కరించామని, ఉద్యమ కాలంలో మరిగూడ మండలం ఖుదాభక్ష్‌పల్లి అనే ఊరులో ఫ్లోరైడ్ బాధితులను చూస్తే మనసుకు బాధ అనిపిస్తుందని తెలిపారు. మిషన్ భగీరథతో తెలంగాణ ఫ్లోరోసిస్ ఫ్రీ అని భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించిందని చెప్పారు. 8 ఏళ్ల కింద తెలంగాణలో పవర్ సమస్య ఎలా ఉందో ఒకసారి గుర్తు చేసుకోండని, ఇప్పుడు 24 గంటల విద్యుత్ వస్తుందని తెలిపారు. ఇవన్నీ దేశానికి రోల్‌మోడల్ లాంటివని,

కాలియా రైతుబంధ స్ఫూర్తితో క్రిషి బంధు పశ్చిమ బెంగాల్, పిఎం కిసాన్ లాంటి పథకాలు రైతుబంధు స్ఫూర్తితో వివిధ రాష్ట్రాల్లో వచ్చాయన్నారు. గోల్‌మాల్ గుజరాత్ మోడల్‌ను చూపెట్టి అధికారంలోకి వచ్చి ఈ 8 ఏళ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. మోస్ట్ ఇన్ కాంపిటెంట్,ఇన్ ఎఫిషియంట్ ప్రధాన మంత్రి మోడీ అని,ఆయన ప్రధాన మంత్రి కాదు ప్రచార్ మంత్రి అని ఎద్దేవా చేశారు. దివాళాకోరు,పనికిరాని ప్రధాని మోడీ అని వ్యాఖ్యానించారు. మీడియాకు వెన్నుముక్క లేదని, ఆయనను ప్రశ్నించదని తెలిపారు. ఆయన ప్రెస్ మీట్ పెట్టడని, జన్‌కీ బాత్ వినడని, మన్‌కీ బాత్ మాత్రమే చెప్తాడని, బిల్డప్ తప్ప పనేం లేదనా న్నరు.45 సంవత్సరాలలో అత్యధిక నిరుద్యోగం దేశంలో ఉందని,దేశంలో వికాస్ ఎక్కడ తప్పిపోయిందని, అచ్చే దిన్ అయేంగే పతా నహీ అని, ఒక్క మిషికే అచ్చేదిన్,దునియాలోనే ధనవంతుడు మోడీ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతీ రూపంలో విఫలం అయిందని,భారత్ రాష్ట్ర సమితి రూపంలో ఈ సమస్యలకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఎవరు ఏం తింటున్నారు? ఎవరు ఏం ధరించాలి? అన్నవి మాత్రమే చర్చకు వస్తున్నాయని తెలిపారు.. బిజెపి ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీసిందని, సెప్టెంబర్ 17ను లిబరేషన్ డే అయితే,ఆగస్టు 15ఎందుకు లిబరేషన్ డే కాదు,విమోచనం ఎందుకు కాదని ప్రశ్నించారు. బ్రిటీష్ వాళ్లు చేసిన అరాచకాలను ఎర్రకోట మీది నుంచి మోడీ ఎందుకు ప్రశ్నించరని అడిగారు.

### కిషన్‌రెడ్డి ఫోన్‌ను ప్రధాని ట్యాప్ చేస్తున్నారు...

'పైసల కోసమే రాజగోపాల్‌రెడ్డి పదవిని పణంగా పెట్టి బిజెపిలో చేరారు.రూ.22వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చాకే ఆయన బిజెపిలో చేరారు. మునుగోడు ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డి రూ.500 కోట్లు ఖర్చు పెడతానని కేంద్ర మంత్రి అమిత్‌షాకు చెప్పినట్లు తెలిసింది. ఓటుకు రూ.30 వేలు ఇచ్చి గెలుస్తానని రాజగోపాల్‌రెడ్డి అంటున్నారు. మునుగోడులో 30శాతం ఓట్లు మాకు ఎక్కువగా ఉన్నాయని, మునుగోడులో మేం గెలిచాం. రెండో స్థానం కోసం కాంగ్రెస్,బిజెపి మధ్య పోటీ జరుగుతుందన్నారు. హిందూ,ముస్లిం అంటూ మోహన్ భగవత్ మాటలు పట్టించుకోమని, ఆయన్ను కౌన్సిలర్‌గా గెలవమనండి చూద్దాం' అని మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. 2004లో గుజరాత్ సిఎంగా ఉండి దేశ వ్యాప్తంగా 100 చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, 2024 ఎన్నికల్లో కూడా కెసిఆర్ అలాగే ప్రచారం చేస్తారని చెప్పారు. తెలంగాన మోడల్‌ను కెసిఆర్ దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తారని, ఇదే పాలన దేశ ప్రజలకు ఇస్తామని వాగ్దానం చేస్తామన్నారు. నా ఫోన్ సహా దేశ వ్యాప్తంగా 10వేల మందికి పైగా ఫోన్లలో పెగాసస్ ఉందని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫోన్‌ను ప్రధాని ట్యాప్ చేస్తున్నారని,ఫోన్ ట్యాపింగ్ విషయం కిషన్‌రెడ్డికి తెలియదని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కంపెనీకి రూ.18వేల కోట్ల కాంట్రాక్టు

### అది క్విడ్‌ప్రోకో అంటూ టివి డిబేట్‌లో

### వీడియో ట్వీట్ చేసిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణ చేశారు. కోమటిరెడ్డి క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారంటూ కెటిఆర్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి సోషల్ మీడియా వేదికగా కెటిఆర్‌ను ఓ ట్వీట్‌ను పోస్ట్ చేశారు. ఓ తెలుగు న్యూస్ ఛానల్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాలుపంచుకున్న సందర్భంగా ఆరు నెలల క్రితం తన కంపెనీకి రూ.18వేల కోట్ల విలువైన కాంట్రాక్టు దక్కిందని కోమటిరెడ్డి స్వయంగా వెల్లడించారు.ఓపెన్ బిడ్డింగ్‌లో పాల్గొన్న తన కంపెనీ ఈ కాంట్రాక్టును సాధించిందని ఆయన చెప్పారు. ఈ వీడియోను టిఆర్‌ఎస్ నేతలు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఇదే వీడియోను తన ట్వీట్‌కు జత చేసిన కెటిఆర్... రూ.18వేల కోట్ల విలువైన కాంట్రాక్టు దక్కినందుకే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరారని తెలిపారు. ఇది క్విడ్‌ప్రోకో కాక మరేమిటని కూడా ఆయన ప్రశ్నించారు. ఇక రాజగోపాల్‌రెడిన బాటలోనే ఆయన సోదరుడు,కాంగ్రెస్ ఎంపీ కోమిటిరెడ్డి వెంకట్‌రెడ్డి సాగితే మంచిదంటూ కెటిఆర్ చురక అంటించారు.

# విఐపి బ్రేక్ దర్శన సమయం మార్పు!

## ప్రయోగాత్మక కార్యాచరణకు టిటిడి సిద్ధం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు విజ యవంతం కావడం, ఆ తొమ్మిదిరోజులు సామాన్య భక్తులకు ప్రాధాన్యతనివ్వడం సానుకూలంగా జరగడంతో తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం రానున్న నాలుగైదు రోజుల్లోనే కార్యాచరణ సిద్ధంచేసి అమలుచేయడానికి ఆలోచనచేస్తున్నారు. ఇప్పటికే ఉదయం వేళ వారంలో మూడు,నాలుగురోజులు వేర్వేరు సమయాల్లో ఈ విఐపి బ్రేక్ దర్శనాలు అమలవుతుండటం, బ్రేక్ దర్శనాలు కోసం వస్తున్న భక్తులు ఒకటి,రెండు రోజులు తిరుమలలోనే ఉంటుండటం కారణంగా గదుల కొరత ఇబ్బందిగా మారినట్లు టిటిడికి సమాచారం. అంతేగాక సిఫా ర్సు లేఖలతో వచ్చిన భక్తులు కూడా ముందురోజు విఐపి బ్రేక్ దర్శనాలు చేసుకుని మళ్ళీ మరుసటిరోజు కూడా దేవదేవుడు ఏడుకొండలవాడిని ఏదో ఒకసేవలో పాల్గొని వీక్షిస్తుండటంతో చాలా వరకు వసతి విషయంలో సమస్యగా మారింది. దీంతో విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు చేస్తే ప్రముఖులు, విఐపిల సిఫార్సు లేఖలపై వస్తున్న భక్తులు దర్శన సమయానికి కొండకు చేరు కుని,దర్శనానంతరం తిరుగుప్రయాణం కావడానికి సులభంగా ఉంటుందని టిటిడి పాలకమండలి, అధికార వర్గాల ఆలోచన. వారంలో శని,ఆది, సోమవారాల్లో ఉదయం 5.30గంటలకు, 6.30 గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు సమయం ఉంటుంది. మిగిలిన మంగళ, బుధ,గురు, శుక్రవారాల్లో ఉదయం 7.30,8.30గంటలు ఇలా వేర్వేరు సమయాలు అమలవుతున్నాయి. దీనివల్ల బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు గోవిందుని దర్శనం చేసుకుని ఆలయం బయటకు వచ్చేలోపు ఉదయం 11గంటల సమయం పడుతోంది. దీనివల్ల గదులు ఖాళీ జరగడం ఆలస్యమవుతోంది. సామాన్యభక్తులు అశేషసంఖ్యలో తిరుమలకు వస్తుండటంతో గదుల కొరత ఎదురవుతోంది. తిరుమలకొండపై గదులు 7వేల వరకు ఉండటం, రోజువారీగా సామాన్యభక్తులు 80వేలమంది వరకు కొండకు వస్తుండటంతో వసతి కొరత తలెత్తుతోంది. అంతేగాక విఐపిల పేరుతో గదులు చాలావరకు ముందుగానే బుక్‌చేసుకుంటున్నారు. దీన్ని కొంత వరకు నివారించడానికి విఐపి బ్రేక్ దర్శనాల సమ యాన్ని ఉదయం వేళ 5.30-6.30 గంటలకు బదులు ప్రతిరోజూ విఐపి బ్రేక్ దర్శనాల వేళలను ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్ణయిస్తే మంచిదని పాలకమండలి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇందుకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు కూడా ముగియడంతో ప్రయో గాత్మకంగా అమలుచేయాలని చూస్తున్నారు. ఆదివారం తిరుమలలో డయల్ యువర్ ఇఓ కార్యక్రమం ఉండటంతో ఆ రోజు ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే తిరుమలలో గదుల కొరత కారణంగా భక్తులు తిరుపతిలోనే బసచే యాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇదీ ప్రయోగాత్మక అమలు చేపడితే టిటిడికి ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను అధిగమించి పూర్తిస్థాయిలో ఆచరణలోకి తీసుకువచ్చేందుకు కూడా సిద్ధమయ్యారు. ప్రస్తుతం తిరుమలలో ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాల సమయం కూడా ఈ సమయంలోనే అమలుచేయనున్నారు. ఇదిలా ఉండగా తిరుమలలో వసతికి సంబంధించి గదుల కేటాయింపు,విచారణ కార్యాలయాలు కూడా వసతికల్పన విభాగాన్ని తిరుపతికి తరలించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

## ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపులో

# పోలీసులకు బల్దియా సహకారం

### సర్కిళ్లవారీగా ఆక్రమణల గుర్తింపు, వెంటనే పోలీసులతో కలిసి తొలగింపు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** జంట నగరాలలో రహదారులపై వాహనదారులు సాఫీగా వెళ్లడంతో పాటు పాదచారులు సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు వీలుగా రోడ్ల ఆక్రమణ, ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపుకు సిటీ పోలీసులు చేబట్టిన భారీ యాక్షన్ ప్లాన్‌లో బల్దియా అధికారులను భాగస్వాములను చేశారు . ఇందుకుగానూ బల్దియా అధికారులు సర్కిళ్ల వారిగా మొదట ఆక్రమణలను గుర్తించడం, ఆ తరువాత పోలీసులతో కలిసి వాటిని తొలగించేందుకు వీలుగా యాక్షన్ ప్లా న్ అమలవనుంది. ఫుట్‌పాత్‌ల ఆక్రమణ ఆయా ప్రాంతాలలో ఇప్పటికే మొదలగా చాలాచోట్ల ఇది ఇంకా ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలోనే బల్దియా అధికారుల సహకారాన్ని తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించి, అందుకు వారి ఆమోదాన్ని కూడా పొందారు.

నగర రహదారులపై ఎలాంటి ఆక్రమణలు లేకుండా చేసేందుకు పోలీసుల నూతన యాక్షన్ ప్లాన్ రోప్‌లో బల్దియా పాలుపంచుకోనుంది. గత సోమవారం నుంచి నగ రంలోని రహదారులపై గల ఆక్రమణల తొలగింపు మొదలవడం తెలిసిందే. ఇందులో భాగంగా పలుచోట్ల ట్రాఫిక్ పోలీసులు కొన్ని ఆక్రమణలను తొలగించడం విదితమే

. అయితే మెజారిటీ ప్రాంతాలలో ఇప్పటికీ ఆక్రమణలు అలాగే వుండడం విశేషం. ఈ ఆక్రమణల తొలగింపు ఒక్క పోలీసుల వల్ల అవడం అంత సులభం కాకపోవడం తో ఇందులో బల్దియా అధికారులను కూడా భాగస్వాములను చేశారు. ఇందులో భాగంగా బల్దియా అధికారులతో ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు సమావేశమై ఆక్రమ ణల తొలగింపు గురించి సుదీర్ఘంగా చర్చించి పలు అంశాలపై ఒక అవగాహనకు వచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు సమయంలో పోలీసులకు ఆయా ప్రాంతా ల బల్దియా అధికారులు సహకరించాలి. ఇదే సమయంలో ఆక్రమణల వివరాలను బల్దియా అధికారులు పోలీసులకు సమాచారం అందించాలి. రెండు విభాగాలు కలిసి ఆక్రమణల భరతం పట్టాలి.

### ఫుట్‌పాత్‌ల ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు

ఇదిలావుండగా నగరంలోని దాదాపు 80 శాతానికి పైగా ఫుట్‌పాత్‌లు ఆక్రమణలో వున్నాయని నిపుణులు అంటున్నారు. ఈ విషయం అందరికి తెలిసిందే అయినా ఎవరికి వారు తమకెందుకులే అని ఊరకుండడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వారంటున్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వెలిసిన కూరగాయల బళ్లు, చిరుతిళ్ల బళ్లు, చిన్నపాటి వస్తువులు అమ్ముకునే బళ్లు అనేకం వెలిసిన విషయం ఆయా ప్రాంతాల పోలీసులకు తెలిసిందేనని వారంటున్నారు. వీటి వల్ల దాదాపు కొనుగోలుదారులతో అన్నిచోట్ల వాహనాలు రోడ్లపై నిలిచి వుంటున్నాయని, దీనివల్ల అనేక ప్రాంతాలలో కృత్రిమ ట్రాఫిక్ ఏర్పడుతుందని, ఇదే సమయంలో వీటి వెనుక వచ్చే వాహనాలు ఒక్కోసారి అదుపుతప్పి ముందర వున్న వాహనాలను ఢీకొంటున్నాయని, దీంతో రోడ్లపై గందరగోళ పరిస్థితులు ఏర్పడుతూ కంగాళీగా మారుతోందని నిపుణులంటున్నారు. ఈ పరిస్థితుల వల్ల అనేకచోట్ల ఒక్కోసారి వాహనదారుల మధ్య గొడవలు, కొట్లాటలు, కొట్టుకోవడాల వరకు పరిస్థితులు వెళుతున్నాయని వారంటు న్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణ పోలీసు స్టేషన్‌ల ఎదుటే వున్నా పోలీసులు ఏమీ చేయలేక పోవడంపైనా నిపుణులు ఎద్దేవా చేశారు.

### ప్రమాదకరంగా మారిన సర్వీస్ రోడ్లపై ఆక్రమణలు

కాగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ విషయం ఇలావుంటే నగరంలోని అనేక ప్రాంతాలలో ప్రధాన రహదారుల పక్కనే వున్న సర్వీస్ రోడ్ల ఆక్రమణలు ప్రమాదకరంగా మారా యి. దాదాపు అన్ని సర్వీస్ రోడ్ల పక్కన వ్యాపార సంస్థలు లేదా దుకాణాలు వుండగా వాటి నిర్వాహకులు, వారి స్నేహితులు, సన్నిహితులతో పాటు అక్కడికి వచ్చే వారి వాహనాలతో సర్వీసు రోడ్లు ఇరువైపులా నిండిపోతున్నాయి. దీంతో సర్వీస్ రోడ్లపై ఒక్క వాహనం వెళ్లాలన్నా కనాకతిగా వుంది. ఈ వాహనానికి ఎదురుగా మ రేదైనా వాహనం వస్తే ఏదైనా ఒక వాహనం వెనక్కు మరలాల్సిన పరిస్థితులు అనేకచోట్ల వున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇక సర్వీస్ రోడ్లపైనా క్యాబ్‌లకు సంబంధించిన వాహనాలు నిలిచి వుంటున్నాయి. దీనివల్ల కూడా ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయంలో కూడా పోలీసులు, బల్దియా అధికారులు దృష్టి సారించి సమస్య ను పరిష్కరించాలని నిపుణులు కోరుతున్నారు.



# ఎన్‌బికె 107 టైటిల్ రిలీజ్ ముచ్చట్లు

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ టాలెంటెడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈచిత్రం దాదాపు షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈచిత్రం వచ్చేఏడాది సంక్రాంతికి భారీగా విడుదల కానుంది.. ఈమేరకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు అనూహ్య స్పందన వచ్చింది.. అయితే బాలయ్య 107 చిత్రంగా రూపొందుతున్న ఈ మూవీ టైటిల్‌ను ఇంకా రివీల్ చేయలేదు.. టైటిల్‌ను ఎపుడు ప్రకటిస్తారు అనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఈచిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్‌కు బాలయ్య డేట్ ఫిక్స్‌చేసి ఉన్నారని, టైటిల్‌ను అత్యంత గ్రాండ్‌గా ప్రకటిస్తారని తెలిసింది.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో బాలయ్యకు జోడీగా శ్రుతిహాసన్ లేడీ ఓరియెంటెడ్ పాత్రలో కన్పించనుంది.



# సింపుల్ లుక్‌లో సూపర్‌స్టార్

సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు వివిధ దేశాల నుంచి అభిమానులు ఎంతోమంది ఉన్నారు.. ఆయనసినిమా విడుదలయ్యిందంటే చాలూ థియేటర్లన్నీ ప్రేక్షకులతో కిక్కిరిసిపోతాయి.. అంతటి అభిమానాన్ని ఆయన సొంతం చేసుకున్నారు. ఇటీవల ఆయన నటించిన పెద్దన్న మూవీ మంచి విజయం అందుకుంది.. ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌తో జైలర్ మూవీ చేస్తున్నారు.. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఈ మూవీ నుంచి విడుదలైన అనౌన్స్‌మెంట్ థీమ్, పోస్టర్లు మంచి స్పందన రాబట్టాయి.. దీంతో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అనిరుథ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈమూవీని సన్‌పిక్చర్స్ నిర్మిస్తోంది. కాగా షూటింగ్‌ల నుంచి ఆయనకు ఖాళీ దొరికినపుడు ఎక్కువగా ఫ్యామిలీతో ఆయన గడుపుతారు.. తాజాగా ఎంతో సింపుల్ లుక్‌లోకన్పించారు. తెల్లపంచె, నల్ల లాల్చీ ధరించి ఓ సూపర్ కూల్ లుక్‌లో ఉన్న ఫొటో బయటకు రాగా అది ఇపుడు వైరల్‌అయ్యింది..

# మీ అభిమానం, ఆశీస్సులు మాకు కావాలి

రామాయణ ఇతిహాస నేపథ్యంలో ప్రభాస్ హీరోగా నటించిన చిత్రం ఆదిపురుష్. ఈచిత్రం టీజర్ ఇటీవల విడుదలై రికార్డులు తిరగరాస్తుంగా, తాజాగా మీడియా కోసం ఎంఎంబి థియేటర్‌లో స్పెషల్ షో అకట్టుకుంది.. ఈసందర్భంగా హీరో ప్రభాస్ మాట్లాడారు. మొదటిసారి మా టీజర్‌ను 3డిలో చూస్తూ చిన్నపిల్లాడిలా ఫీల్ అయ్యానని అన్నారు. అభమానుల కోసం60 థియేటర్లలో 3డి టీజర్



వేస్తున్నామన్నారు. ఇది థియేటర్ కోసం తీసిన సినిమా అని, మీ అందరి అభిమానం, ఆశీస్సులు మాకు కావాలి అని అన్నారు. రానున్న 10 రోజుల్లో మరింత మంచి కంటెంట్‌తో మీ ముందుకు వస్తున్నామన్నారు. దర్శకుడు ఓం రౌత్‌మాట్లాడుతూ, 3డిలో టీజర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నట్టు తెలిపారు. దిల్‌రాజుగారు ఇక్కడికి వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, టీజర్ కోసం ఫ్యాన్స్‌లాగా చాలా ఆతృతగా ఎదురుచూశానని అన్నారు. టీజర్ చాలా బాగా నచ్చిందన్నారు. ప్రభాస్ ఒక పెద్ద స్టార్ అని, ఈసినిమా జనవరి 12న పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు. నిర్మాత భూషణ్ మాట్లాడుతూ, అభిమానుల స్పందనకు చాలా ఆనందంగా ఉందన్నారు. చాలా ఇష్టంతో అందరికీ నచ్చేలా చిత్రీకరించినట్టు తెలిపారు. కార్యక్రమం లో నిర్మాత రాజేష్ నాయర్ తదితరులు మాట్లాడారు.. కృతిసనన్ సీతగా నటిస్తున్న ఈచిత్రంలో సైఫ్ ఆలీఖాన్ రావణుడిగా, సన్నీ సింగ్ లక్ష్మణుడిగా కీలకపాత్రల్లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో టీసిరీస్, రెట్రో ఫైల్స్ సంస్థలు ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భాగస్వామ్యంతో వచ్చే ఏడాది జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున విడుదల కానుంది.

# 'సర్దార్' టీజర్‌కు అనూహ్య స్పందన

కార్తి, దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం సర్దార్.. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై లక్ష్మణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. కింగ్ నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. ఈచిత్రంలో రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. రజిషా



విజయన్, చంకీ పాండే కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.. టీజర్‌లో కార్తి, ఆరు విభిన్న గెటప్‌ల్లో కన్పించారు. దీంతో ఈచిత్రం వైవిధ్యభరితంగా ఉంటుందని తెలుస్తోంది.. భారీ నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.దీపావళి కానుకగా ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.

# 'అహింస' అందమైన ప్రేమకథ...



ప్రముఖ దర్శకుడు తేజ దర్శకత్వంలో అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాంబోతోంది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు తేజ ఈచిత్రాన్ని ఒక అంద మైన ప్రేమకథగా తీర్చిదిద్దారు. టీజర్‌ను చూస్తుం టే చిత్రంలో బలమైన సంఘర్షణ ఉందని తెలుస్తోంది. అభిరామ్ పాత్రకు పూర్తిన్యాయం చేయగా, గీతికకు బలమైన పాత్ర లభించింది. ఆర్‌పి పట్నాయక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అదిరిపోయేలా ఉంది. త్వరలో ఈచిత్రం రిలీజ్ కానుంది.

# 'శ్రీసత్యసాయి అవతారం'

శ్రీపుట్టపర్తి సత్యసాయిబాబా గురించి తెలియంది కాదు.. ఆయన్ని భక్తులు కదిలే దైవంగా చూస్తారు. కోట్లాది మంది భక్తులు ఆయనకున్నారు. అలాంటి స్వామి గురించి ఇప్పటి తరానికి , రాబోయే తరానికి కూడ తెలియజేయాలని మంచి సంకల్పంతో శ్రీ సత్యసాయి అవతారం పేరుతో సాయివేదిక్ ఫిలింసన పతాకంపై ఓచిత్రం తెరకెక్కబోతోంది.. తాజాగా హైదరాబాద్ సారథి స్టూడియోస్‌లో ఈసినిమా షూటింగ్ ప్రారంభమైంది. ముఖ్యఅతిథులతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు సాయిప్రకాష్ దర్శకత్వంలో రెండు భాగాలుగా తెరకెక్క బోతోంది..ఆయనకు ఇది 100వ సినిమా కావటం విశేషం.. ఈచిత్రాన్ని స్వామి భక్తులు ప్రముఖ



వైద్యులు డాక్టర్ ఆదమోదర్ నిర్మిస్తున్నారు. తొలి సన్నివేశానికి తనికెళ్ళ భరణి క్లాప్ ఇచ్చారు. కె.అచ్చిరెడ్డి, తమ్మారెడ్డి భరధ్వాజ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఎస్వీకృష్ణారెడ్డి తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సిహెచ్ మధన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. నటుడు సాయికుమార్, సుమన్, బాబూమోహన్‌తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం దర్శకుడు సాయిప్రకాష్ మాట్లాడారు. బాబాగారికి తనతోపాఉట 180 దేశాల్లో భక్తులు ఉన్నారని, ఆయనతో సన్నిహితంగా గడిపే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఈచిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం రావటం అయన దయ అనేది తన అభిప్రాయంగా తెలిపారు. నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. ఇందులో భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన దాదాపు 400 మంది నటించబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పృధ్వీ, నటి అర్చన, కోటా శంకర్రావు, అశోక్‌కుమార్, నటి శివపార్వతి, కోప్రొడ్యూసర్ గోపీనాధ్‌రెడ్డి మాట్లాడారు.




బ్యూటీ రష్మిక మందన్నా..ఇపుడు పాన్‌ఇండియా భామగా ఎదిగింది. టాలీవుడ్‌లో 'పుష్ప'శ్రీవల్లిగా నటించి దేశవ్యాప్తంగా అభిమానుల అభిమాన్ని చూరగొంది.జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా ప్రాజెక్టులుచేసుకుంటూ కెరీర్‌లోదూసుకుపోతోది.. ఈ ఏడాదిలో ఆడవాళ్లు మీకు జోహార్లు, సీతారామంలో నటించింది. ఇపుడు ఈమె చేతిలో చాలా ప్రాజెక్టులు ఉన్నాయి.. అయితే బాలీవుడ్‌లో తొలి సక్సెస్ కోసం ఎదురుచూస్తోంది. బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌తో కలిసి చేసిన చిత్రం గుడ్‌బై రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈచిత్రంపై బాలీవుడ్‌లో తన లక్‌ను పరీక్షించుకోబోతోంది.. ఈచిత్రం బాక్సాఫీసువద్ద సక్సెస్ అందుకుంటే కనుకగా బాలీవుడ్‌లో ఆమెకు అవకాశం మరింత రావటం ఖాయం అంటున్నారు. కాగా పుష్ప2 పార్ట్‌పై కూడా బాలీవుడ్‌లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

# 'తార' చిత్రం షూటింగ్ ప్రారంభం

పదేళ్ల బాలిక సినిమా తార కావాలనే లక్ష్యంతో ఇండస్ట్రీకి వచ్చి ఎన్ని కష్టాలు అనుభవించింది.. చివరకు తన లక్ష్యాన్ని ఎలా నెరవేర్చుకుంది అనే చిత్ర కథాంశంతోరూపొందుతున్న చిత్రం తార. విఆర్‌పి క్రియేషన్స్ పతాకంపై పి.పద్మావతి సమర్పణలో కిశోర్ హీరోగా , సత్యకృష్ణ హీరోయిన్‌గా



నిర్మిస్తున్నారు.. ఎంబి మల్లి బాలును దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.. వెంకట రమణ పసుపు లేటి నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం4 చిత్రమిది.. పూజా కార్యక్రమాలను హైదరాబాద్‌లోని రామానా యుడు స్టూడియోస్‌లో నిర్వహించారు. దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాద్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. నటుడు, నిర్మాత సాయివెంకట్ కెమెరా స్విచ్చాన్ చేశారు. గూడ రామకృష్ణ, ఫస్ట్ డైరెక్షన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, అక్టోబర్ 14 నుంచి ఎపి, తెలంగాణ లోని పలు పట్టణాల్లో షూటింగ్ జరుగుతుందన్నారు. ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత పసుపులేటి వెంకటరమణ, కో ప్రొడ్యూసర్ సాయిమల్లి అరుణ్‌రామ్, జగన్, బాక్స్‌ఆఫీస్ అధినేత, పిఆర్వో చందు రమేష్ మాట్లాడారు.

# మహేంద్ర పిక్చర్స్ కొత్త చిత్రం

మహీంద్ర పిక్చర్స్ పతాకంపై చైతన్య పసుపులేటి , రితిక చక్రవర్తి జంటగా రూపొందుతున్న చిత్రం ఘనంగా ప్రారంభమైంది.. చిన్న వెంకటేష్ దర్శకత్వంలో వి.శ్రీనివాస్ రావు తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజా కార్యక్రమాలను జరుపుకుంది.. హైదరాబాద్‌లోని సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో యువహీరో అకాష్ పూరి ముఖ్యఅతిథిగా




పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి ఆయన క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ రావ్ బోయపాటి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, ఈనెల 17 నుంచి చీరాలలో మొదటి షెడ్యూల్ జరుపుకుని హైదరాబాద్‌లో జరిగేరెండో షెడ్యూల్‌తో సినిమా పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత శ్రీనివాస్‌రావు, హీరో చైతన్య పసుపులేటి,హీరోయిన్ రితిక చక్రవర్తి, సుధాకర్, సంగీత దర్శకుడు స్వరూప్-హర్ష పాల్గొన్నారు.

# మెగాస్టార్‌కు ఫ్యాన్‌బాయ్‌గానే మ్యూజిక్ చేశా:



మెగాస్టార్ చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటించిన ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాడ్ ఫాదర్' మోహన్‌రాజా దర్శకత్వం వహించారు. తమన్ సంగీతం అందించారు.. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెలప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బిచౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మించారు. దసరా కానుకగా ఈనెల 5న విడుదలైన ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా సంగీత దర్శకుడు తమన్ మీడియాతో మాట్లాడారు.

**ఈచిత్రంలో విజయం అందుకున్నారు. అదీ మెగాస్టార్ సినిమాతో ఎలా అన్పిస్తోంది?**

చాలా ఆనందంగా ఉంది.. నాకు ఫస్ట్ హీరో హిట్ సెంటిమెంట్ ఉంది.. నేను తొలిసారి కలిసి పనిచేసిన హీరోలందరి సినిమాలు బ్లాక్‌బస్టర్స్ అయ్యాయి.. ఇపుడు మెగాస్టార్ చిరంజీవిగారితో నేను చేసిన తొలిసినిమా గాడ్ ఫాదర్ కూడ బ్లాక్‌బస్టర్ కావటం సెంటిమెంట్ కొనసాగినట్లయింది.. చిరంజీవిగారికి మ్యూజిక్ చేయటం అంత తేలికైన విషయం కాదు.. ఆయనలో చాలా లేయర్స్ ఉంటాయి. అవన్నీ అందుకోవటం అంత ఈజీ కాదు.. నేను దర్శకుడుమోహన్‌రాజా ఏడాదిపాటు చాలా కష్టపడ్డాం.. మ్యూజిక్‌కి స్కోప్ లేని సినిమాలో మ్యూజికల్‌గా హై తీసుకురావటం ఒక పెద్ద సవాల్.. సినిమా చూసిన ప్రేక్షకులు సంగీతం గురించి గొప్పగా మాట్లాడుతుంటుంటే చాలా ఆనందంగా ఉంది.. గాడ్‌ఫాదర్ లో ఒక యూనివర్సల్ బాస్ ఫీలింగ్ సౌండ్ రావాలి.. లండన్‌లో ప్రతిష్టాత్మక అబేయ్‌రోడ్ స్టూడియోస్‌లో గాడ్ ఫాదర్ స్కోర్ చేశాం...ఆ స్టూడియో అందరికీ ఇవ్వరు. అక్కడ రికార్డు చేసిన తొలిఇండియా సినిమా గాడ్ ఫాదర్..

**అల వైకుంఠపురములో.. సిత్తరాల సిరపడ పాట ఫైట్‌లోమిక్స్ చేశారు ఇందులో నజభజజజరా పాటకు అదే స్ఫూర్తి ఇచ్చిందా?**

టెంప్లెట్ ఒకటే. కానీ ఇందులో కూల్‌గా ఉంటుంది.. గాడ్‌ఫాదర్‌లో చాలా ఫరోషియస్‌గా ఉంటుం ది.. చాలా పవర్‌ఫుల్ ఫైట్ అది. అ ఫైట్‌కు పాట చేద్దామనే నా ఆలోచన దర్శకుడు మోహన్ రాజాకి వచ్చింది.. వంద చెట్లు చిరంజీవిగారితో కలిసి పాడితే ఎలా ఉంటుంది.. ఎంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. అనే ఆలోచన చేసి ట్యూన్ అది.. అనంత శ్రీరామ్ చాలా లోతుగా ఆ పాటను రాశారు..థియేటర్‌లో ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

**చిన్నపుడు మీకు బాగా నచ్చిన చిరంజీవి పాట ఏమైనా ఉందా?**

చిన్నపుడు మా అమ్మగారితోకలిసి కోటి గారి రికార్డింగ్‌కి వెళ్లాను. అందం హిందోళం. పాట జరుగు తోంది. అపుడు నాకు ఐదేళ్లు ఉంటాయి.. అపుడే చిరంజీవి గారికి ఫ్యాన్ అయ్యాను.. అప్పటి నుంచి ఒక్క సినిమా కూడ వదిలేవాడిని కాదు. ఇంట్లో ఎపుడూ చిరంజీవిగారి పాటలే వాయిస్తూ ఉండేవాడిని.

**ఆర్‌ఆర్‌కు ఎంత సమయం పట్టింది?**

నేపథ్య సంగీతం, డాల్బీ మిక్సింగ్ అంతా కలుపుకుని ఈసినిమాను పూర్తిచేయటానికి 40 రోజులు పట్టింది.. ఇది తక్కువ సమయంలో పూర్తిచేసినట్టే లెక్క.. ఈసినిమా కోసం నేను దర్శకుడు మోహన్‌రాజా చాలా హోంవర్క్‌చేశాం.. కాబట్టి త్వరగా పూర్తిచేయగలిగాం.. చిరంజీవి గారు, నయనతార మధ్య వచ్చే బ్రదర్ సెంటిమెంట్‌న పాట లూసిఫర్‌లో లేదు. గాడ్ ఫాదర్‌లో అది మంచి ప్లేస్‌మెంట్‌లో కుదిరింది.. లూసిఫర్‌లో మ్యూజిక్ ఏమీ గుర్తుండదు.. కానీ గాడ్‌ఫాదర్ లో గుర్తుపెట్టుకునే మ్యూజిక్ చేయటం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ది గ్రేట్ మెగాస్టార్ చిరంజీవిగారు అంత గొప్పగా ఫెర్ఫార్మ్ చేయటం వలనే ఇంత మంచి పేరు వచ్చింది. దర్శకుడు నాపై పూర్తి విశ్వాసం ఉంచారు. రామ్‌చరణ్, ఎన్వీ ప్రసాద్, ఆర్‌బి చౌదరిగార్లు చాలా ప్రోత్సహించారు. సల్మాన్‌ఖాన్ గారు రెమ్యూనరేషన్ తీసుకోకుండా కేవలం చిరంజీవిగారిపై ఉన్న ప్రేమతో చేశారు.. మేమంతా మా బాస్ చిరంజీవిగారికోసం పనిచేశాం.

**ఈచిత్రంతో మీరు అందుకున్న కాంప్లిమెంట్?**

చిరంజీవిగారు ఇచ్చిన కాంప్లిమెంట్స్ మర్చిపోలేను.. దర్శకుడు శంకర్‌గారు ఫోన్‌చేసి అభినందిం చారు. మణిశర్మ, కోటిగారు కూడ ఫోన్‌చేశారు. అలాగే చాలా మంది మెగా అభిమానులు ఫోన్‌చేసి చాలా ఎమోషనల్‌గా మాట్లాడారు.. మా మ్యూజిక్ టీం చిరంజీవిగారితో కలిసి ఈసినిమాను చూశాం.. చిరంజీవిగారు నన్ను ఎంతో ప్రేమగా కౌగిలించుకున్నారు. చాలా గ్రేట్‌ఫీలింగ్.. మరో కమర్షియల్ సినిమా చేద్దామని అయన్నిఅడిగాను.. తప్పకుండా చేద్దామని మాటిచ్చారు.. (నవ్వు తూ).. మెగాస్టార్‌గారు.. గ్రేట్ లెజెండ్.. ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ను చాలా ఆనందంగా ఉంది.. గాడ్ ఫాదర్ విజయం నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

# 'స్వాతిముత్యం' విజయోత్సవం

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , పార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి రూపొందించిన చిత్రం స్వాతిముత్యం.. సూర్యదేవర నాగవంశీ ఈచిత్రానికి నిర్మాత.. గణేష్,. వర్షబొల్లమ్మ జంటగా నటించారు. అక్టోబర్ 5న విడుదలైన ఈచిత్రం ఘన విజయం అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ విజయెత్సవ వేడుకను ఘనంగా నిర్వహించింది.. దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ, మా



సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణతో ఆనందంగా ఉందన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరిస్తున్నారని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ, ఇంత మంచి అవకాశం ఇచ్చిన యూనిట్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నా నని అన్నారు. గణేష్, నిర్మాత నాగవంశీ, దివ్య శ్రీపాద, సురేఖావాణి తదితరులు మాట్లాడారు.

# 'జిన్నా' నుంచి సునీల్ క్యారెక్టర్ పోస్టర్



మంచు విష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జిన్నా.. సూర్య దర్శకత్వం వహిస్తుననఆనరు. హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రంలో పాయల్ రాజ్‌పుత్, సన్నీలియోన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎవిఎ ఎంటర్‌టైన్‌మెంట్ , 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈచిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రానికి సంబం ధించి రిలీజ్ డేట్ దగ్గర పడటంతో ప్రమోషన్స్ వేగాన్ని పెంచారు. తాజాగా యూనిట్ సునీల్ క్యారెక్టర్ పోస్టర్ ను విడుదల చేశారు. ఇందులో సునీల్ పెంచల య్యగా కన్పించనున్నారు.. ఈపాత్రలో ఆయన అందరినీ మెప్పించనున్నారు.. నరేష్, వెన్నెల కిశోర్, చమ్మక్ చంద్ర ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో అక్టోబర్ 11న భారీస్థాయిలో ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# సాధనతో గుర్తింపు పొందింది..



ఈమె చేతిలో మ్యాజిక్ ఉంది. నవ వధువులు, మినియేచర్, వస్తువుల నుంచి రాచరికపు భవనాలను కేకుల్లా మార్చేస్తుంది. పదేళ్ల ఈమె కృషి, ప్రయోగాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపులెన్నో వచ్చాయి. పలు పురస్కారాలు వరించాయి. సాధనతో ప్రపంచరికార్డులనూ సొంతం చేసుకొంది. ఫోర్బ్స్ జాబితాలోనూ.. స్థానాన్ని దక్కించుకుని ప్రాచీ ధాబల్ దేవ్ అందరిలో స్ఫూర్తిని నింపుతోంది.

ప్రాచీకి బాల్యం నుంచి కేకు తిన్న ప్రతిసారీ చుట్టూ ఉన్న భవనాలు, వస్తువులను కేకుల్లా తయారుచేస్తే ఎలా ఉంటుందని ఆలోచించేది. పుణెకు చెందిన ఈమెకు సంప్రదాయ భవనాలు, రాచరికపు కట్టడాలంటే ఆసక్తి ఎక్కువ. తన చిన్ననాటి కలకు ఆసక్తిని కలిపి కొత్తగా ప్రయోగం చేయాలనుకుంది. దీనికోసం కేకు తయారీ శిక్షణ, ప్రత్యేక కోర్సులు చేసింది. మొదట వివాహాది శుభకార్యాలకు వధువు ఫొటో వచ్చేలా కేకు తయారుచేసి ప్రశంసలు అందుకుంది. పలు నగలదుకాణదారులకు ఆభరణాల డిజైన్స్‌ను కేకులా తయారుచేసి మార్కెటింగ్‌కు అందించడం మొదలుపెట్టింది. సెలబ్రిటీ వధువులు, చిన్నారుల కథల్లో వచ్చే కార్టూన్ పాత్రలకు కుకీస్ రూపాన్ని అందించి విక్రయిస్తోంది. ఆసక్తి ఉన్నవారికి ఆన్‌లైన్‌లో శిక్షణనూ అందిస్తోంది. పలు పరిశోధనలు, ప్రయోగాలు చేస్తూ 'కేక్ డెకర్ ఇండియా' ప్రారంభించింది. ఆసక్తితో లండన్‌లో రాయల్ ఐసింగ్ ఆర్ట్‌లో శిక్షణ తీసుకుంది.

**గిన్నిస్ గుర్తింపు....** పురాతన, రాచరికపు కట్టడాల డిజైన్లపై ప్రాచీ అధ్యయనం చేపట్టి, వాటిలా కేకు చేయడానికి కావాల్సిన సాధన చేసి నైపుణ్యాలను పెంచుకుంది. ఇటీవల సృజనాత్మకతతో ప్రాచీ తయారుచేసిన రాయల్ కేకు ప్రపంచ గుర్తింపు పొంది, ఈ ఏడాది గిన్నీస్ రికార్డులో స్థానాన్ని దక్కించుకుంది. 'రకరకాల కట్టడాలను పరిశీలిస్తూ, వాటిని పోలినట్లే కేకు తయారుచేయడం మొదలుపెట్టా. కొత్తలో కాస్తంత కష్టమైనా, తిరిగి ప్రయత్నించి సాధించేదాన్ని. ఆ తర్వాత ఇప్పటివరకు ఎవరూ చేయని సాధన నేను చేయాలనుకున్నా. అలా రూపొందించిందే ఈ రాయల్ కేకు. ఈ కట్టడాన్ని కేకు రూపంలో సహజంగా తీసుకురావడానికి చాలా పద్ధతులు కనిపెట్టా. ప్రపంచరికార్డుకెక్కిన ఈ 100 కేజీల వెగాన్ ఎడిబుల్ రాయల్ ఐసింగ్ కేకు పొడవు 6.4 అడుగులు, ఎత్తు 4.6 అడుగులు. వెడల్పు 3.5 అడుగులు. ఇదొక్కటే రికార్డు కాకుండా, ఇప్పటివరకు 1500 వెగాన్ రాయల్ ఐసింగ్ స్ట్రక్చర్స్ కేకులను తయారుచేసిన తొలి వ్యక్తిగానూ గిన్నిస్‌కెక్కా.. చాలా పద్ధతులు కనిపెట్టా. ప్రపంచరికాకర్డు



కెక్కిన ఈ 100 కేజీల వెగాన్ ఎడిబుల్ రాయల్ ఐసింగ్ కేకు పొడవు 6.4 అడుగులు, ఎత్తు 4.6 అడుగులు వెడల్పు 3.5 అడుగులు. ఇదొక్కటే రికార్డు కాకుండా, ఇప్పటివరకు 1500 వెగాన్ రాయల్ ఐసింగ్ స్ట్రక్చర్స్ కేకులను తయారు చేసిన తొలి వ్యక్తిగానూ గిన్నిస్‌కెక్కా. చాలా గర్వంగా ఉంది' అని చెప్పుకొస్తున్న ప్రాచీని 'వుమెన్ అఛీవర్స్ ఆఫ్ పుణె', 'సూపర్ షెఫ్ ఆఫ్ ద ఇయర్', 'కేకు మాస్టర్స్' వంటి పలు అవార్డులు వరించాయి. ఈ తరహా కేకుల తయారీ కోసం అయిదేళ్లపాటు సాధన చేసి విజయం సాధించిన ఈ ఐసింగ్ క్వీన్ ఫోర్బ్స్ జాబితాలోనూ స్థానాన్ని దక్కించు కుంది. ఆన్‌లైన్‌లో ప్రపంచవ్యాప్తంగా కేకు తయారీలో శిక్షణను అందిస్తున్న ప్రాచీ అమరవీరుల భార్యలకు ఉచితంగా నేర్పుతోంది. భవిష్యత్తులో మరిన్ని ప్రయాఎగాలు చేస్తానంటోంది ప్రాచీ. ❑

# ఈ నూనెలతో మంచి నిద్ర

రోజుకి కనీసం ఏడుగంటల నిద్ర ఆరోగ్యాన్నిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అలా కంటినిండా నిద్రపోవాలా.. ఈ ఎసెన్షియల్ ఆయిల్స్ సాయపడతాయి.

**సంపెంగ నూనె :** నిద్రపుచ్చే గుణాలు ఇందులో పుష్కలం. నిద్రపోయే ముందు రెండు చుక్కల నూనె వేసిన గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే చాలు. ఈ సువాసన ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తుంది.

**ఫ్రాంకిన్‌సెన్స్..** ఈ ఎసెన్షియల్ ఆయిల్ మెదడుకు విశ్రాంతినిచ్చి ఒత్తిడి, ఆందోళన దూరమయ్యేలా చేస్తుంది. చిన్న గిన్నెలో నాలుగైదు చుక్కల నూనె వేసి పడకగదిలో ఓ మూల ఉంచితే చాలు లావెండర్ నూనెలో ముంచిన దూది ఉండలను నిద్రపోయే ముందు వాసన చూసినా, మంచం పక్కగా నాలుగైదు చుక్కల ఈ నూనె వేసిన గిన్నెనుంచినా మెదడును ప్రశాంతంగా మారుస్తుంది. నిద్రలేమిని దూరం చేస్తుంది.



**బెంజోన్ ఎస్సెన్షియల్..** సాంబ్రాణి నుంచి తయారయ్యే ఈ నూనె శ్వాసను తేలికగా తీసుకునేలా చేసి నిద్రపట్టడానికి సహాయపడుతుంది. ఇందులో ముంచిన దూది ఉండను పడుకునే ముందరు వాసన చూస్తే సరి. ఒత్తిడి, శ్వాసనాళాల వాపువల్ల కలిగే నిద్రలేమికి దూరంగా ఉండొచ్చు.

**ఇంకా.. గంధం నూనె..** రక్తపోటుతో నిద్రకు దూరమయ్యేవారికి ఔషధంలా పనిచేస్తుంది. రాత్రుళ్లు పదే పదే మెలకువ వచ్చేవారు వలేరియన్ వేరు నూనెను మూడునాలుగు చుక్కలు ఒక గిన్నెలోవేసి పడకగదిలో ఉంచితే చాలు.

**జెంజోన్ ఎస్సెన్షియల్..** సాంబ్రాణి నుంచి తయారయ్యే ఈ నూనె శ్వాసను తేలికగా తీసుకునేలా చేసి నిద్రపట్టడానికి సహాయపడుతుంది. ఇందులో ముంచిన దూది ఉండను పడుకునే ముందు వాసన చూస్తే నిద్ర త్వరగా పడుతుంది. ❑

# అమ్మవారి ఆభరణాలు

జుంకీలు, హారాలు, ఇలా నగలన్నింటిపై అమ్మవారి రూపం.. చూడటానికి బాగున్నాయి కదూ! ఇవన్నీ వస్త్రాలు, తోలు, ఊలు, క్లేతో చేసినవే. అందానికి అందమూ.. వస్త్రానికి కొత్త కళ. నవరాత్రి వేళ ఈ నయా ఫ్యాషన్‌ను మీరూ అనుసరించేయండి. పైగా ఇవన్నీ పర్యావరణ హితం కూడా. కావాలనుకుంటే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. లేదూ సృజనాత్మకతకు పనిచెప్పేయండి.



















## చెలి చిట్కా

కర్పూరం బిళ్లలను పొడిచేసి నీళ్లలో కలిపి సీసాలో పోసి దోమలు ఎక్కువగా ఉన్నచోట చల్లితే.. వాటి బెడద తగ్గుతుంది.



## ఆరోగ్య భాగ్యం

# విరోచనాలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

విరేచనాల్ని **అతిసారవ్యాధి** లేదా డయేరియా లేదా జాబ్ మోషన్స్ అని అంటారు. ఇది జీర్ణ వ్యవస్థ యొక్క రుగ్మత అని చెప్పాలి. 5 సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా కన్పించే వ్యాధుల్లో ఇది రెండవది. ప్రతి సంవత్సరం 1.7 మిలియన్స్ పిల్లలు విరేచనాలతో బాధపడుతుంటారు. దీంతో 300,000 మంది చనిపోవడం జరుగుతుంది. ఇండియాలో ఏటా 10 లక్షల మంది బాధపడుతుంటారు.

**కారణాలు :** కారణాల్ని బట్టి విరేచనాల్ని 1. ఇన్ఫెక్టిన్‌డయేరియా 2. నాన్ ఇన్ఫెక్టివ్ డయేరియా అని అంటారు. 1. ఇన్ఫెక్టివ్ డయేరియా: దీన్నే గ్యాస్ట్రో ఇంటస్టయినల్ ఇన్ఫెక్షన్ అని అంటారు. వైరస్ ఇన్ఫెక్షన్ – ఎడినోవైరస్, కోరో వైరస్, రోటా వెరస్ ఆస్ట్రో వైరస్‌ల వల్ల ఇన్ఫెక్షన్ వస్తుంది. దీన్నే వైరల్ డయేరియా అంటారు.

**బాక్టీరియా:** ఈ కొలై, సాల్మోనెల్లా, కాంపెలో బాక్టీరియా ఇన్ఫెక్షన్స్ వల్ల బాక్టీరియల్ డయారియా వస్తుంది.

**పారసెట్ :** గియార్డియా, సీలియోటెడ్‌పారసైట్స్, అమీరియాసిస్ ముఖ్యమైనవి కొన్ని రకాల ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా వస్తుంది.

**నాన్ ఇన్ఫెక్టివ్ డయేరియా :** ఫుడ్ పాయిజనింగ్, కలుషిత ఆహారం, నీరు, ఫుడ్ ఎలర్జీ, పోషకాహార లోపం, ఎక్కువగా పండ్ల రసాలు, స్వీట్స్ తినడం, ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ క్రోన్స్ డిసీజ్, సీలియాక్ డిసీజ్, అల్సరేటివ్ కొలైటిస్ లాక్టోజ్ ఇంటాలరెన్స్, మలబద్ధకం వంటి ఇంటెస్టయినల్ వ్యాధులు, టైఫాయిడ్, కలరా, క్వినైన్, క్వినిడీన్, ఆంటిబయాటిక్స్, డ్రగ్స్, థైరాయిడ్, డయాబెటిస్, పాక్రియాజ్ వ్యాధులు, కణతులు వంటి మెడికల్ కారణాల వల్ల ప్రేగుల్లో ద్రవాలు బైటికి రావడం జరుగుతుంది. నిల్వబెట్టిన ఆహారం, తొందరగా పాడైపోయిన ఆహారం పుట్టగొడుగుల వల్లకూడా విరేచనాలు అవుతాయి.

**రకాలు : 1. మైల్డ్ డయేరియా :** ఇది కొన్ని రోజుల నుండి కొన్ని వారాల వరకు ఉంటుంది. దీన్నే అక్యూట్ డయేరియా అంటారు. ఇది ఉన్నట్టుండి తీవ్రంగా వస్తుంది. కొన్ని సార్లు వీళ్ల విరేచనాలా అయితే కొన్నిసార్లు విరేచనాల్లో రక్తం, బంక కన్పడుతుంది. 3.4 రోజుల నుంచి రెండు వారాలా దాకా ఉంటుంది. పోతపాలు పిల్లల్లో ఫుడ్ ఎలర్జీ, పాలు అరగించుకోవడానికి అవసరమైన ఎంజైమ్ లోపం వల్ల, జీర్ణకోశంలోని నరాలపై ఒత్తిడి, డిప్రెషన్, కుటుంబ నేపథ్యం, కొన్ని రకాల ఆహార పదార్థాల వల్ల సరైన కారణం తెలియకుండా విరేచనాలు అవుతాయి. ఉదాహరణకు ప్రయాణీకుల్లో వచ్చే విరేచనాల్ని ట్రివెలర్స్ డయేరియా అంటారు. అపరిశుభ్ర అలవాట్లు కలుషిత ఆహారం. నీరు కూడా మరొక కారణం.

**క్రానిక్ డయేరియా:** 2 వారాలకు మించి విరేచనాలు అవుతే దాన్ని క్రానిక్ లేదా పర్‌సిస్టెంట్ లేదా టాడలర్స్ డయేరియా అంటారు. నాన్ ఇన్‌ఫెక్టిన్ డయేరియా కారణాలు దీనికి కారణం.

వ్యాధి తీవ్రత, విరేచనాల సంఖ్యని బట్టి 1. పార్ట్ టర్మ్ డయేరియా 2. లాంగ్ టర్మ్ డయేరియా అని అంటారు. విరేనాలు ఒక వ్యాధి కాదు. వ్యాధి లక్షణం

**లక్షణాలు :** విరేచనాలతో పాటు వాంతులు, నీరసం, గుండె దడ, కాళ్ళు చేతులు లాగడం, ఒళ్ళు చల్లబడడం, నోరెండి పోవడం, చర్మం పొడి బారడం, దాహం విపరీతంగా ఉండడం జ్వరం, కడుపునొప్పి, వికారం, మాటిమాటికి మలవిసర్జన వెళ్ళలనిపించడం, డిజ్జీనెస్, ఆకలి లేకపోవడం, పాలుత్రాగలేక పోవడం, పుణి కె భాగం గుంతలాగా ఏర్పడడం, బరువు తగ్గడం చిరాకు, మూత్ర విసర్జన సరిగా చేయపోవడం, ఏడ్చినా కంటి నుండి నీరు రాకపోవడం, కళ్ళు గుంతలు పడడం, డీహైడ్రేషన్ వంటి ఇతర లక్షణాలుంటాయి. ❑

# మనస్సు అదుపులో ఉండాలి..

మనసు విప్పి

ఆడపిల్లలు చిన్న విషయాలకే కళ్ల నీళ్లు పెట్టుకుంటారనే అపవాదు ఉంది. అలాగని బాధలన్నీ మనసులో పెట్టేసుకోమని కాదు. ఉద్వేగాలను ప్రదర్శించే తీరుపై మనస్సు అదుపు ఉండా లనేది నిపుణుల భావన. అదెలాగంటే..

**వాస్తవాన్ని అంగీకరించండి :** అన్నీ మనం అనుకున్నట్లే జరగకపోవచ్చు. అంతమాత్రాన ప్రపంచమంతా మనకి వ్యతిరేకమని అనుకోవద్దు. చుట్టూ ఉన్న పరిస్థితులను అర్థం చేసుకోవడంలో విఫలం అయినప్పుడే భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. మాటతూలడం, ఏడవడం వంటివి చేస్తారు. వాటి వల్ల లాభమేమీ ఉండదు. దానికి బదులు ఆ ఇబ్బంది నుంచి బయటపడటానికి దారులు వెతకండి. సన్నిహితుల సాయం తీసుకోండి. బలాలు బలహీనతల్ని గమనించుకుని కొత్త ఆలోచనలు చేయగలగితేనే.. భావోద్వేగాలపై పట్టు తెచ్చుకోగలరు.



**మాట్లాడండి :** ఏం మాట్లాడితే ఎవరేం అనుకుంటారో? నేను చేసేది సరైందో కాదో.. అంటూ మీకు మీరే అన్నీ ఊహించుకోవద్దు. మీ ఇబ్బందులు, అనుమానాలు వంటివి సీనియర్లనో, కుటుంబంలో పెద్దవారిలోన అడిగి తెలుసుకోండి. ఒకవేళ పొరబాటు జరుగుతుంటే.. వారి హెచ్చ రింకల ఆధారంగా మీరు మార్చుకోవచ్చు. దీన్నివల్ల ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఆందోలన, వాటి తాలూకు ఉద్వేగాలు అదుపులో ఉంటాయి.

**ఆధారపడొద్దు :** కొందరు ప్రతి చిన్నదానికీ ఎవరో ఒకరి మీద ఆధారపడుతుంటారు. తీరా ఎప్పుడైనా అవతలవారి సహాయ సహకారాలు అందకపోయినా.. ఇతరత్రా ఏ ఇబ్బందులు వచ్చినా కుంగిపోతుంటారు. అలా చేయొద్దు. ప్రతి పనీ స్వతంత్రంగా చేయగల నేర్పుని అలవర్చుకోండి. మీ జీవనశైలిలో మార్పులు చేసుకోండి. పోషకాహారం తీసుకోండి. ధ్యానం, యోగా వంటివాటిని మీ దినచర్యలో భాగం చేసుకోండి. ఇవన్నీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. అప్పుడు ఉద్వేగాల మీద మీకు అదుపూ వస్తుంది. ❑

# అందరికి ఆదర్శం..



**ఒకేమాట, ఒకే బాణం,** ఒకే పత్ని శ్రీరాముని ఆభరణాలు మాట తప్పని గురి తప్పని వారు అందుకే ఆయన అందరికి ఆదర్శం. ఒకే పత్ని విషయంలో సీతారామలక్ష్మణులు దండ కారణ్యంలో ఉన్నప్పుడు రావణుని సోదరి శూర్పణఖ త్రిలోక మోహనుడైన శ్రీరాముని సౌందర్యం చేత ఆకర్షించబడి తన కోరికను వ్యక్తం చేసింది కానీ శ్రీరాముడు ఆమె సౌందర్యానికిలో బడలేదు. అందుకే ఏక పత్ని వ్రతుడు అయ్యాడు. శ్రీ రాముని సత్యవాక్కు ముల్లోకాలలో ప్రఖ్యాతమైంది శ్రీరాములు వారికి పట్టాభిషేకం చేయాలనే తలంపుతో దశరథ మహారాజ సంకల్పించాడు. అయితే అందుకు సవతి తల్లి కైకేయి మోకాలొడ్డి శ్రీరామునికి మారుగా తన పుత్రరత్నం భరతునికి పట్టాభిషేకం చేయాలని, శ్రీరామునికి 14 సంవత్సరాలు వనవాసం పంపవలసినది. మీరు కానకిచ్చిన వరములు నెరవేర్చాలని పట్టు పట్టింది. ఈ విషం తెలిసి దశరథ మహారాజు శోక సంద్రంలో ఉండగా శ్రీరాముడు గ్రహించి చిరునవ్వుతో అరణ్యానికి పోవడానికి సిద్ధమైనాడు సత్యశీలుడైన శ్రీరాముడు నార చీరెలు ధరించి అరణ్యానికి బయలు దేరాడు. ఆయనతో పాటు సహధర్మ దారిణి పతివ్రత సీతాదేవి కూడా బయలు దేరుతుంది శ్రీరామునికి అనురాగ సోదరుడు లక్ష్మణుడు కూడా వారితో బయలు దేరుతాడు. ఈ విధంగా సీతారామలక్ష్మణులు మనవాసం చేయడానికి వెళ్లడంతో దశరథుడు కృంగిపోయి శ్రీరాముణ్ణి తలుస్తూ తనువు దాలిస్తాడు తండ్రి మరణవార్త చెప్పడానికి భరతుడు పరివారంతో చిత్రకూటమి పర్వతం దగ్గర నివాసం చేసుకుని ఉన్న శ్రీరామునికి ప్రణమిల్లి, దుఃఖ వార్త చెప్పి తిరిగి అయోధ్య రావలసినదిగా, అయోధ్యాది పతిగా రాజ్య పరిపాలన చేయాలని ప్రార్థిస్తాడు. కానీ పితృవాక్య పరిపాలకుడైన శ్రీరాముడు చిరునవ్వుతో భరతుని కోరికను తిరస్కరిస్తాడు. కానీ తన సత్యసంధత వదలడు తన యొక్క మాట, తండ్రికిచ్చిన సంబోధిస్తారు.

అటువంటి శ్రీరాముని సత్యసంధత నాటికి నేటికి అజారామరం.

ఆధ్యాత్మికం

# పిల్లలతో కలసి..

చిన్నారుల ఎదుగుదలకు పోషకాహారం మాత్రమే కాదు.. వ్యాయామం కూడా ముఖ్యం మరి ఆ వ్యాయామాలను చేయించాలంటే పెద్దవాళ్లూ.. పిల్లలతో కలిసి అడుగేసి ఉత్సాహాన్ని నింపాల్సిందేనని సూచిస్తున్నారు నిపుణులు. శారీరక సామర్థ్యంపై పిల్లలకు అవగాహన కలిగించడం సులువు కాదు. అందుకే.. డ్యాన్స్‌లా చేయిస్తే ఆసక్తిగా ముందు కొస్తారు. అది వ్యాయామంగా మారి వారి కండరాలు బలోపేతమవుతాయి. ఆన్‌లైన్‌లో డ్యాన్స్ తరహాలో పలు వ్యాయామ తరగతులు నిర్వహిస్తున్నారు. పెద్దలు కూడా వారితో అడుగు కదిపితే, పిల్లల్లోనూ ఉత్సాహం పెరుగుతుంది. దాంతో ఇద్దరికీ శారీరక, మానసికారోగ్యం. ఆరద్శంగా పిల్లలను వ్యాయామం చేయమని.. పెద్దవాళ్లు టివి ఎదుటో, ఫోన్లతోనో కూర్చోకూడదు. ఆరోగ్యకరమైన అలవాట్లను చిన్నారులు పెద్దవాళ్ల నుంచే నేర్చుకుంటారు. కుటుంబసభ్యులంతా కలిస్తే ఆ ఉత్సాహమే వేరు. ప్రతి ఆటా, డ్యాన్స్‌లోనూ పిల్లలనే నాయకత్వం వహించమంటే చాలు. ఇక వెనుకడుగు వేయరు.



**కొత్తగా ..** ఆటపాటలతో మొదలైన వ్యాయామాలు నెమ్మదిగా కొత్త విషయాలవైపు మరలేలా పిల్లలను ఉత్సాహపరచాలి. సైకిల్ తొక్కడం లేదా ఈత, టెన్నిస్, ఫుట్‌బాల్ వంటివి నేర్చుకునేలా ప్రోత్సహించాలి. ఇవి వారిలో శ్రద్ధను పెంచుతాయి. ఆటల్లో చిన్నచిన్న పోటీలు పెట్టి బహుమతులను అందించాలి. వీటిల్లో పెద్దవాళ్లు కూడా పాల్గొంటే అందరికీ ఆరోగ్యం, సంతోషం. బంధాలూ బలపడతాయి. ❑

# సంజూశాంసన్‌ను వెంటాడుతున్న కష్టాలు



**లక్నో, అక్టోబరు 7:** టీమిండియా టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సంజూశాంసన్ ప్రస్తుతం చాలా వరస్ట్ సిచువేషన్‌లలో ఉన్నాడు. ఈ స్టార్ ప్లేయర్ లక్నోలో జరిగిన వన్డే మ్యాచ్‌ను సరిగ్గా ఫినిష్ చేయలేక టీమిండియా ఓటమికి కారణమయ్యాడని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు. ఇండియన్ క్రికెట్ టీమ్‌లో బాగా ఆడగల ఏకైక వికెట్ కీపర్ అయినా కూడా ప్లేయర్ అటు సెలక్టర్ల, ఇటు అభిమానుల ఫేవరెట్లలో ఉండలేకపోవడం అతని దురదృష్టం. ఏ ఆటగాడు కోరుకోని ఈ పరిస్థితిని ఒక్క శాంసన్ మాత్రమే కాదు ఇతరులు కూడా ఎదుర్కొంటున్నారు.

అయితే అతను ఖచ్చితంగా టీమిండియా ఫస్ట్ స్క్వాడ్‌లో రెగ్యులర్‌గా ఉండే అవకాశాన్ని ఎప్పటికీ కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఎందుకంటే అతనికి బదులుగా వేరే ప్లేయర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. రిషబ్ పంత్, దినేష్‌కార్తిక్ టీ 20 వరల్డ్‌కప్‌లో ప్రధాన జట్టులో సుస్థిరమైన ప్లేస్ సాధించారు. కేరళ బ్యాటర్ శాంసన్, ఇషాన్ కిషన్ మాత్రం వన్డే ఇంటర్నేషనల్‌లో తప్ప ప్రతిష్టాత్మకమైన వరల్డ్ కప్ వంటి టోర్నీలలో ప్లేస్ సంపాదించడం ఎప్పుడూ ఒక ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఆస్ట్రేలియాలో నిర్వహించే 2022 ఐసిసి మెన్స్ టి20 ప్రపంచకప్‌లో కూడా శాంసన్, ఇషాన్ కిషన్ వికెట్ కీపర్‌గా సెలెక్ట్ కాలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్, విభిన్న దేశీయ టోర్నమెంట్‌లలో మెరుగైన క్రికెటర్లు బయట పడుతున్నారు కానీ వారిలో ఎంపికయ్యేది చాలా తక్కువ. టీమిండియా తరచుగా రెండు, కొన్నిసార్లు మూడు జట్లను రంగంలోకి దించుతుంది. అయితే ఎప్పుడు చూసినా శాంసన్ రెండవ జట్టులోనే ఉంటున్నాడు. మెయిన్ టీమ్‌లో అతని పొజిషన్ అలా మారిపోయింది. ధోనీ వారసుడు ఎవరు? కార్తిక్ సైడ్‌లైన్‌లో ఉన్న సమయంలో, మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత వృద్ధిమాన్ సాహా వికెట్ కీపర్‌గా ఉన్నాడు. నిజానికి కార్తిక్ వికెట్ కీపర్‌గా ధోనీ లాగా లేదా సాహాలాగా రాణించలేదు.

కానీ ఫిట్‌నెస్ విషయంలో అతనికి మించిన మరో ప్లేయర్ లేడు. అందుకే కాస్త వయసు పైబడినా అతడు వరల్డ్ కప్‌లో సెలెక్ట్ అయ్యాడు. కార్తిక్ టీమిండియా నుంచి బయటకు వెళ్లే వరకు శాంసన్ వేచి చూడక తప్పదు. అయితే ఇతడు అప్పటికి టీమ్‌లో ఉంటాడనే గ్యారెంటీ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్లేయర్ బాగా అసంతృప్తితో ఉండి విరక్తికి గురవుతున్నాడని తెలుస్తోంది. ఇలాంటి నిరాశతోనే దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి ఒడిఐ ముగిసే సమయానికి బౌలరైన అవేష్ ఖాన్‌కు అతను ఎక్కువ బంతులను వదిలేశాడని తెలుస్తోంది. ఆ బంతులను ఈ ప్లేయర్ ఆడినట్లయితే ఇండియా గెలిచి ఉండేది. కానీఅతడు కావాలనే అత్యంత ముఖ్యమైన బాల్స్‌ను స్ట్రైక్ చేయకుండా విడిచిపెట్టాడనే విమర్శలు ఉన్నాయి. సౌతాఫ్రికా మ్యాచ్‌లో సంజూ శాంసన్ చాలా అద్భుతంగా ఆడాడు. ఈ పర్ఫామెన్స్‌ను బట్టిచూస్తే ఖచ్చితంగా బిగ్ లీగ్‌కు ప్లస్ పాయింట్ అవుతాడు కానీ అతనికిఇప్పట్లో ప్లేస్‌దొరికే అవకాశమే కనిపించట్లేదు.

# చెలరేగిన డేవిడ్ వార్నర్

## వెస్టిండీస్‌కు తప్పని పరాజయం



**బ్రిస్బేన్, అక్టోబరు 7:** వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా 2,0తో క్లీన్ స్వీప్ చేసింది. శుక్రవారం ఏకపక్షంగా సాగిన రెండో టీ20లో సమష్టిగా చెలరేగిన ఆసీస్ 31 పరుగుల తేడాతో పర్యాటక వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. కీలక టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియా సాధించిన ఈ విజయం జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెండింతలు చేసింది. ముఖ్యంగా స్టార్ ఓపెనర్, విధ్వంసకర బ్యాటర్ డేవిడ్ వార్నర్ ఫామ్‌లోకి రావడం ఆ జట్టుకు కొండంత బలాన్నిచ్చింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ 41 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 75 పరుగులతో రాణించగా టీమ్ డేవిడ్ 20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌లతో ధాటిగా ఆడాడు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ మూడు వికెట్లు తీయగా ఓబెడ్ మెక్‌కాయ్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఓడియన్ స్మిత్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 147 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. జాన్సన్ చార్లెస్, అకీల్ హోస్సెన్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. కెప్టెన్ నికోలస్ పూరన్ తన పేలవ ఫామ్ కొనసాగించగా ఇతర బ్యాటర్లు కూడా పెద్దగా రాణించలేదు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 4 వికెట్లు తీయగా ప్యాట్ కమిన్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. కామెరూన్ గ్రీన్, ఆడమ్ జంపా తలో వికెట్ తీసారు.

## అండర్-19 అంతరాష్ట్ర క్రికెట్ పోటీల్లో

# కర్ణాటకపై ఆంధ్ర విజయం

## మచ్చా దత్తారెడ్డి మెరుపు బ్యాటింగ్



**అనంతపురం, అక్టోబరు 7 ప్రభాతవార్త బ్యూరో :** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బిసిసిఐ ఆధ్వర్యంలో శుక్రవారం కలకత్తాలో జరుగుతున్న అండర్ 19 విను మంకడ్ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఆంధ్ర జట్టుబోణి చేసింది. కలకత్తాలో ఆంధ్ర-కర్ణాటక మధ్య పోటీ జరిగింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెచ్ మచ్చా దత్త రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రతిభతో ఆంధ్ర జట్టు కర్ణాటక్టపై ఘన విజయం సాధించింది. మచ్చా దత్తరెడ్డి అద్భుతమైన బ్యాటింగ్ 73 బంతుల్లో 76 పరుగులు సాధించారు. అందులో 8 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టారు. మచ్చ దత్తారెడ్డి బ్యాటింగ్ ఆకట్టుకుంది. మొదటి వికెట్ రేవంత్‌రెడ్డి దత్తారెడ్డి 135 పరుగులు సాధించి విజయానికి పునాదులు వేశారు. ప్రముఖ ఉద్యమనాయకుడు మచ్చా రామ లింగా రెడ్డి కుమారుడే మచ్చ దత్తరెడ్డి. కోల్‌కత్తాలో జరుగుతున్న అంతర్ రాష్ట్ర అండర్ 19 క్రికెట్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక 222 పరుగులకు ఆల్‌ఔట్ అయ్యారు. అందులో రోషన్ 43, విశాల్ 39, ప్రభాకర్ 29, మిజయరాజ్ 27, రాజ్వీర్ 27 పరుగుల చొప్పున చేశారు. ఆంధ్ర బౌలర్‌లు హేమంత్‌కుమార్ నాలుగు వికెట్లు, రాహుల్3 వికెట్లు, మల్లికార్జున ఒక వికెట్ తీశారు. అనంతరం 223 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన ఆంధ్రజట్టు కేవలం మూడు వికెట్లు కోల్పోయి విజయానికి కావాల్సిన పరుగులు సాధించింది. తర్వాత బ్యాటింగ్ దిగిన ఆంధ్ర జట్టు 226 పరుగులు సాధించి విజయ ఢంక మ్రోగించింది.



## మహిళల ఆసియాకప్

# పాక్ చేతిలో భారత్ ఓటమి

## హ్యాట్రిక్ విజయాలకు బ్రేక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఆసియా కప్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లను గెలిచిన భారత మహిళల జట్టు తొలి ఓటమిని మూటగట్టుకొంది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా పరాభవం ఎదుర్కొంది. తొలుత టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకొన్న పాక్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో టీమిండియా 19.4 ఓవర్లలో 124 పరుగులకే ఆలౌటయింది. దీంతో పాక్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత లోయర్ ఆర్డర్ బ్యాటర్ రిచా ఘోష్ 26 టాప్ స్కోరర్. మిగతా బ్యాటర్లలో సబ్బినేని మేఘన 15, స్మృతి మంధాన 17, రోడ్రిగ్స్ 2, దయాలన్ హేమలత 20, పూజా వస్త్రాకర్ 5, దీప్తి శర్మ 16, హర్మన్ ప్రీత్‌కౌర్ 12, రాధాయాదవ్ 3, రేణుకాసింగ్ 2 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో నస్రా సంధు 3, సాదియా ఇక్బాల్ 2, నిదా దార్ 2, ఐమన్ అన్వర్, తుబా హసన్ చెరో వికెట్ తీశారు. భారత్ అక్టోబర్ 8న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ విజయంతో పాక్ నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరు పాయింట్లను సొంతం చేసుకొంది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో పరుగులు సాధించేందుకు పాకిస్థాన్ టాప్ ఆర్డర్ ఇబ్బంది పడింది. పవర్ ప్లే ముగిసేసరికి 33 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. అయితే కెప్టెన్ మరూఫ్ 32తో కలిపి నిదాదార్ కీలక భాగస్వామ్యం 76 పరుగులు నిర్మించింది. మరోసారి టీమిండియా బౌలర్లు చెలరేగడంతో స్వల్ప వ్యవధిలో పాక్ వికెట్లను చేజార్చుకొంది. అయితే నిదాదార్ చివరి వరకు క్రీజ్‌లో ఉండి పాక్‌కు పోరాడే స్కోరును అందించింది. మునీబా అలీ 17, అమీన్ 11, అలియా రియాజ్ 7, అయేషా నసీమ్ 9 పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, పూజా వస్త్రాకర్ 2, రేణుకాసింగ్ ఒక వికెట్ పడగొట్టారు.

# గౌతమ్ గంభీర్‌కు ప్రమోషన్

## గ్లోబల్ మెంటార్‌గా నియామకం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** టీమిండియా మాజీ ఆటగాడు గౌతమ్ గంభీర్‌కు కొత్త బాధ్యతలను అప్పగిస్తూ భారత టీ20 లీగ్ ఫ్రాంచైజీ ఆర్‌పిఎస్‌జి గ్రూప్ నిర్ణయం తీసుకుంది. తమ ఫ్రాంచైజీ క్రికెటింగ్ ఆపరేషన్స్‌కు గ్లోబల్ మెంటార్‌గా నియమించింది. ప్రస్తుతం గంభీర్ లక్నో జట్టుకు మెంటార్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు గ్లోబల్ మెంటార్‌గా నియమించడంతో దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోనూ డర్బన్ సూపర్ జెయింట్స్‌కు మార్గనిర్దేశకుడిగా వ్యవహరిస్తాడు. గతసీజన్‌లో కొత్తగాచేరిన లక్నో ప్లేఆఫ్స్‌కు చేరుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో గంభీర్ స్పందిస్తూ నా అభిప్రాయం ప్రకారం హోదాలు జట్టుకు సంబంధించి పెద్దగా పాత్ర పోషించవు. టీమ్ సభ్యులకు మార్గనిర్దేశకం చేస్తూ విజయంవైపు నడిపించడంపైనే దృష్టిపెడతా. గ్లోబల్ మెంటార్‌గా అదనపు బాధ్యతలు తీసుకోవడం గర్వంగా ఫీలవుతున్నా. సూపర్ జెయింట్ కుటుంబం నా పట్ల విశ్వాసం ఉంచడం ఆనందంగా ఉంది అని అధికారిక ప్రకటన విడుదల చేశాడు.

# ఆభరణాల అమ్మకాల్లో వృద్ధి

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దేశవ్యాప్తంగా దసరా పండుగ సందర్భంగా బంగారు ఆభరణాల అమ్మకాలు గతేడాది కంటే 30శాతం పెరిగాయని వ్యాపారులు తెలిపారు. రాబోయే దీపావళి, ధన్‌తేరాస్ సమయంలో మరింత మెరుగైన విక్రయాలకు అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఆర్థికవ్యవస్థ సాధారణ స్థాయికి చేరుకుంటూ ఉండడం, దేశంలో కరోనా ప్రభావం దాదాపుగా లేకపోవడంతో పాటు వినియోగదారుల కొనుగోలు ధోరణి సానుకూలంగా ఉండడం, ఇదే సమయంలో పసిడి ధరలు తగ్గడంతో అమ్మకాలు పెరిగాయని ఆభరణాల వ్యాపారులు చెప్పారు. ప్రస్తుతం ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.50వేల దిగువనే ఉంది. దసరా సమయంలో ఇది రూ.48వేల వద్ద ఉంది. మార్కెట్లో



విపరీతమైన డిమాండ్, వినియోగదారులు కూడా బంగారం కోసం ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకే ఈ దసరా పండుగకు తమ స్టోర్లలో 30శాతం ఎక్కువ అమ్మకాలు జరిగాయి. ఇదే సమయంలో ప్రజలు పెట్టుబడుల కోసం నాణెలను కొనడం కూడా గుర్తించామని జోయాలుక్కాస్ మధ్య పండుగ సెంటిమెంట్ ఈ యేడాది బలంగా ఉంది. మరోవైపు మార్కెటింగ్, కమర్షియల్ ప్రమోషన్‌ల కారణంగా అమ్మకాలు గణనీయంగా నమోదయ్యాయని వ్యాపారులు పేర్కొన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్ శుక్రవారం నష్టాల్లో ముగిసింది. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 370 పాయింట్లు క్షీణించింది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో మళ్లీ పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరోవైపు శుక్రవారం అమెరికాలో సెప్టెంబరు నెల ఉద్యోగ నియామక గణాంకాలు వెలువడనున్నాయి. ఈ డేటా నిరాశరిస్తే ఫెడరల్ రిజర్వ్ రేట్ల పెంపును మరింత వేగవంతం చేసే అవకాశం ఉందన్న అంచనాలు ఇన్వెస్టర్లను అప్రమత్తం చేశాయి. గత రెండు రోజుల లాభాల నేపథ్యంలో



ఇన్వెస్టర్లు కీలక కౌంటర్లలో లాభాల స్వీకరణ కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. సెన్సెక్స్ ఉదయం 58,092.56 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 30.81 పాయింట్ల నష్టంతో 58,191.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,287.20 పాయింట్ల ప్రారంభమై, చివరికి 17.15 పాయింట్లు క్షీణించి 17,314.65 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, టిసిఎస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఐటిసి, విప్రో వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.82.32 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 82.42 వద్ద జీవితకాల కనిష్టాన్ని నమోదు చేసింది. గురువారం ముగింపుతో పోలిస్తే శుక్రవారం దాదాపు 39 పైసలు క్షీణించింది. వారోక్ ఇంజినీరింగ్ షేరు ఇంట్రాడేలో 9శాతం నష్టాన్ని నమోదు చేసింది. ఐరోపా, అమెరికా ఫోర్ వీలర్ లైటింగ్ వ్యాపారం నుంచి పూర్తిగా నిష్క్రమించినట్లు కంపెనీ తెలపడమే ఇందుకు కారణం. చివరకు షేరు ధర 7.85 శాతం తగ్గి రూ.314.65 వద్ద నిలిచింది. రెండో త్రైమాసికంలో మెరుగైన ఆదాయ వృద్ధి, రానున్న రోజుల్లో భారీ డిమాండ్ అంచనాల నేపథ్యంలో ఆభరణాల విక్రయ సంస్థల షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. కల్యాణ్ జ్యుయెల్లర్స్ ఇంట్రాడేలో నాలుగు శాతం పెరిగి రూ.101.65వద్ద, పిసి జ్యుయెల్లర్స్ 4శాతం పెరిగి రూ.97.50వద్ద యేడాది గరిష్టానికి చేరింది.

# ‘ఆ వార్తల్లో వాస్తవం లేదు’ : షావోమీ స్పందన

**చైనా, అక్టోబరు 7:** ప్రముఖ చైనా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం షావోమి ఇండియా విభాగం భారత్‌లో ఇడి విచారణ ఎదుర్కొంటుడడం తెలిసిందే. ఇడి ఇప్పటికే షావోమీ నిధులను రూ.5,551 కోట్ల మేర స్తంభింపచేసింది. దాంతోషావోమీ భారత్ నుంచి తమ వ్యాపారాన్ని పాకిస్థాన్‌కు తరలిస్తోందంటూ వార్తలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై షావోమి స్పందించింది. ఈ కథనాలు పూర్తిగా నిరాధారమని, వాటిలో నిజం లేదని స్పష్టం చేసింది. బహుశా సంచలనం కోసం ఇలాంటి కథనాలు పుట్టించి ఉండొచ్చని షావోమీ అభిప్రాయపడింది. భారత్‌లో 2014 జులైలో ప్రవేశించామని, ఆ మరుసటి యేడాదే కార్యకలాపాలు ప్రారంభించామని షావోమీ వెల్లడించింది.



మేక్ ఇన్ ఇండియా కార్యాచరణలో భాగంగా నేడు 99 శాతం స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లను భారత్‌లోనే తయారుచేస్తున్నామని స్పష్టం చేసింది. ఇప్పుడు జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది. విదేశీ మారదద్రవ్య చెల్లింపుల్లో భాగంగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, షావోమీ ఫెమా ఉల్లంఘనలకు పాల్పడిందని ఇడి భావిస్తోంది. భారత్‌లో వ్యాపారం నిర్వహిస్తూ, విదేశాల్లో ఉన్న సంస్థలకు రాయల్టీ చెల్లిస్తున్నట్లు ఇడి గుర్తించింది.

# స్మాల్ సేవింగ్స్‌పై వడ్డీరేట్ల పెంపు

**ముంబై, అక్టోబరు 7:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రజలకు గుడ్ న్యూస్ అందించింది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడులపై వడ్డీరేట్లను పెంచింది. నిర్ణీత కాల వ్యవధి కలిగిన పెట్టుబడులపై 30 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. కొత్త వడ్డీరేట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబర్‌కు వర్తిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇటీవల విపరీతంగా పెరిగిన ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్‌బిఐ వరుసగా రెపోరేట్లను పెంచిన విషయం విదితమే. దీంతో బ్యాంకులు కూడా వరుసగా వడ్డీరేట్లను పెంచుతున్నాయి. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని చిన్న మొత్తాలపై వడ్డీరేట్లను పెంచారు. పోస్టాఫీసులో మూడేళ్ల కాల వ్యవధి కలిగిన టైమ్ డిపాజిట్ పథకంపై వడ్డీరేటు 30 బేసిస్ పాయింట్లు పెంచారు.



దీంతో ప్రస్తుతం వడ్డీరేటు 5.8 శాతానికి చేరింది. సీనియర్ సిటిజన్ స్కీమ్‌పై వడ్డీరేటు 7.6శాతంగా ఉంది. ఇంతకు ముందు ఇది 7.4 శాతంగా ఉంది. ఇంకా కిసాన్ వికాస్ పత్ర స్కీమ్‌పై కూడా వడ్డీరేటు 6.9శాతం నుంచి 7శాతానికి చేరింది. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ మొదలగు ఇతర పథకాలకు మాత్రం వడ్డీరేటు యథావిధిగా ఉంది.

# సింగపూర్‌లో ‘అంబానీ’ ఫ్యామిలీ ఆఫీస్ !

**ముంబై, అక్టోబరు 7:** ఆసియాలోనే రెండో అత్యంత సంపన్నుడిగా ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ అంతర్జాతీయ విస్తరణపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. తాజాగా సింగపూర్‌లో ఫ్యామిలీ ఆఫీస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఇప్పటికే స్థలాన్ని కూడా ఎంపిక చేశారని, సింగపూర్‌లో ఆఫీస్ నిర్వహణ, సిబ్బంది నియామకానికి మేనేజర్‌ను కూడా నియమించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ యేడాది చివరిలోగా సింగపూర్‌లో కార్యకలాపాలను



మొదలుపెట్టే అవకాశాలున్నాయని సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి అన్ని విషయాలను ముఖేష్ సతీమణి నీతా అంబానీ పర్యవేక్షిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపారు. సాధారణంగా అత్యంత సంపన్నులు తమ కుటుంబ సంపద, పెట్టుబడులను నిర్వహించేందుకు విడిగా ఫ్యామిలీ ఆఫీస్‌లను ఏర్పాటు చేస్తారు. ఇది వరకే పలువురు ఇతర దేశాల బిలియనీర్లు ఇలాంటి ఫ్యామిలీ ఆఫీలను ప్రారంభించారు. తక్కువ పన్నులతో పాటు భద్రతాపరమైన కారణాల వల్ల చాలా మంది సింగపూర్‌ను మొదటి ఎంపికగా చూస్తున్నారు. ఇలా గతేడాది నాటికి సింగపూర్‌లో ఫ్యామిలీ ఆఫీసులను 700 మంది వరకు సంపన్నులు ప్రారంభించారని అక్కడి అధికారిక గణాంకాలు తెలిపాయి. అంతకు ముందు 2020 వరకు ఈ సంఖ్య 400 మాత్రమే ఉండేది. ఈ నేపథ్యంలో భారత సంపన్న కుటుంబానికి చెందిన ముఖేష్ అంబానీ సింగపూర్‌లో ఫ్యామిలీ ఆఫీసు తెరవడం అంతర్జాతీయ విస్తరణ ప్రణాళికలో భాగం అవ్వొచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అందుకే గత కొంతకాలంగా ముఖేష్ అంబానీ భారత్‌కు బయట ఆస్తులను కొనుగోలు చేస్తున్నార న్నారు. గతేడాది ఏప్రిల్‌లో యుకేలో స్టోక్ పార్క్‌ను రూ.650 కోట్ల కంటే ఎక్కువ ధరకు కొన్నారు. ఈ యేడాదిలోనూ మాండరిన్ ఓరియంటల్ న్యూయార్క్‌లో 73.4 శాతం వాటాను, దుబాయ్‌లో విల్లాను కొన్నారు.

# వాణిజ్యం

## మొబైల్ విక్రయాలు భేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దసరా పండుగకు ఇ-కామర్స్ సేల్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో భారీగా అమ్మకాలు జరిగాయి. సెప్టెంబరు 22 నుంచి 30 వరకు దాదాపు రూ.40వేల కోట్ల విలువైన వస్తువులు, బట్టలు విక్రయాలు నమోదు చేశాయని రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టింగ్ నివేదిక అంచనా వేసింది. ఇ-కామర్స్‌సంస్థలు పండుగ సీజర్ సేల్-1 గతేడాది కంటే ఎక్కువని పేర్కొంది. ఈ మొత్తం సుమారు 27శాతం అధికమని వివరించింది. ముఖ్యంగీ ఈ సేల్‌లో ఫోన్ల అమ్మకాలు ఎక్కువగా జరిగిందని తెలిపింది. స్థూల మర్కెండైజ్ విలువలో మొబైల్‌ఫోన్ల విభాగం వాటా 41శాతం ఉందని చెప్పింది. అంటే గంటకు 56వేల మొబైల్స్ అమ్మకాలు జరిగాయని అంచనా



వేసింది. సెల్‌ఫోన్ల అమ్మకాలు 7 రెట్లు పెరిగాయని వివరించింది. ఎలక్ట్రానిక్ గృహోపకరణాల విక్రయాలు 5రెట్లు, ఇతర విభాగాల అమ్మకాలు 2 రెట్లు పెరిగినట్లు తెలిపింది. ఫ్యాషన్ ఉత్పత్తుల విభాగం వాటా మొత్తం జిఎంవిలో 20 శాతంగా ఉందని పేర్కొంది. యేడాది క్రితంతో పోలిస్తే ఈ విభాగం అమ్మకాలు 48శాతం పెరిగినట్లు రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టెంట్స్ అసోసియేట్ పార్ట్‌నర్ సంజయ్ కొఠారి చెప్పారు. విక్రయాలు ఎక్కువగా జరగడా నికి పండుగతో పాటు డిస్కౌంట్లు కారణమని రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టింగ్ నివేదిక పేర్కొంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 122 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 144 |
| విత్ స్కిన్ | (with skin) | 209 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 238 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.